ఆంధ్రజ్యోతి
20
అమరావతి కృష్ణా
గురువారం 17 ఆగస్టు 2017

మన పోలీసు సామర్థ్యం భేష్



- మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- చూడముచ్చటైన రీతిలో నిర్మించారని కితాబు
- యర్రబాలెంలో హెల్త్‌సిటీకి భూమిపూజ
- విజయవాడ నుంచి రిమోట్ కంట్రోల్‌తో సీఏం ప్రారంభోత్సవం

6

మన పోలీసులు తమ శక్తి సామర్థ్యాలను ఊహించలేనంతగా పెంచుకున్నారని సీఎం చంద్రబాబు కితాబిచ్చారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో నిర్మించిన ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నవ్యాంధ్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌ను అద్భుతంగా, చూడముచ్చటైన రీతిలో నిర్మించారని, రాజధాని అమరావతిలో ఏర్పాటుకానున్న మిగతా ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కూడా ఇదే రీతిలో నిర్మించాలని ఆకాంక్షించారు. మరోవైపు రాజధాని ప్రాంతంలోని యర్రబాలెం గ్రామంలో ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీకి భూమి పూజ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నిర్వహించారు.

పల్లెర్లమూడి గ్రామంలో నీరులేక ఒట్టిపోయిన చెరువు



కాలువ ఉన్నా కన్నీరే!

- అడుగంటుతున్న భూగర్భజలాలు
- ఒట్టిపోతున్న చెరువులు
- రాష్ట్రానికి సాగునీరు అందించేందుకు భూములిచ్చిన పల్లెర్లమూడి రైతు ఆవేదన

నవ్యాంధ్రప్రదేశ్‌కు జీవధారగా పేర్కొంటున్న పట్టిసీమ కాలువలకు భూములిచ్చిన రైతు కంట కన్నీరు కారుతోంది. నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో భూగర్భజలాలు అడుగంటి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీనికి ప్రధాన కారణం ప్రతిష్ఠాత్మకంగా చెప్పుకుంటున్న పోలవరం కాలువే కావడం గమనార్హం. పోలవరం కాలువ నిర్మాణం కారణంగా పల్లెర్లమూడి గ్రామంలో సాగుకు ఉపయుక్తంగా ఉండే నాలుగు చెరువులకు సంబంధించిన ఫీడర్ చానల్స్ దిశ మారడంతో గ్రామంలోని చెరువులు ఒట్టిపోతున్నాయి. దీంతో గ్రామస్థులు సాగునీరందక, పంటలు సాగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

19



భలే చాన్స్..

ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ, పోరంబోకు భూములను క్రమబద్ధీకరించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం జీవో జారీ చేయగా, ఆ ప్రక్రియ అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వందగజాల వరకు ప్రభుత్వ భూమిని ఆక్రమణదారులకు ఉచితంగా అందజేయనున్నారు. జిల్లాలో 50 వేల మందికి పట్టాల పంపిణీ చేయాలనే లక్ష్యంతో అధికారులున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకోసం మండలాల వారీగా ఆక్రమణదారుల జాబితాలు సేకరిస్తుండగా, ఆక్రమణదారులు ఇది భలే చాన్స్‌గా భావిస్తున్నారు.

- ఆక్రమణ భూముల క్రమబద్ధీకరణకు చర్యలు
- వందగజాల ప్రభుత్వ భూమి ఉచితం
- జిల్లాలో 50 వేల మంది లక్ష్యం
- సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు
- మండలాల వారీగా జాబితాల సేకరణ

9 లో

పెసరకు ఆసరా కరువు

- పంట బాగా పండినా దిగులులోనే రైతు
- చేతికొచ్చేసరికి పడిపోయిన ధర
- తెగనమ్ముకుంటున్న రైతులు

3 లో



తెంపల్లిలో ఘోరం

- పడగ విప్పన పాత కక్షలు
- కృష్ణాష్టమి గ్రామోత్సవంలో తల్లీ కొడుకుల హత్య
- మరో కుమారుడిపై దాడి
- పరారీలో నిందితులు

12

లైన్‌లాస్‌లు తగ్గించేందుకు ప్రయత్నం

● ఏపీఎస్‌పీడీసీఎల్ విజయవాడ సర్కిల్ ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)



జిల్లాలో లైన్‌లాస్‌లను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయడంపై పూర్తి దృష్టి పెట్టామని ఇటీవల ఏపీఎస్‌పీడీసీఎల్ విజయవాడ సర్కిల్ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వెంకటేశ్వర్లు చెప్పారు. ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు.

● ఇంటర్వ్యూ

? : ప్రభుత్వం లైన్‌లాస్‌లను తగ్గించాలని పిలుపునిచ్చింది కదా? జిల్లాలో చర్యలు తీసుకుంటున్నారా?

! : లైన్‌లాస్‌లను తగ్గించడంపై ప్రత్యేకంగా ఆన్‌లైన్ మానిటరింగ్ అమలులో ఉంది. ఇప్పటికే చాలా వరకు లైన్‌లాస్‌లను అదుపులోకి తీసుకువచ్చాం. ప్రభుత్వ సూచనల మేరకు మరింతగా దృష్టి పెడతాం...

? : కొత్తగా సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారా?

! : కొత్తగా ఎక్కడ కావాలన్నా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. తగిన స్థలం ఉన్నట్లయితే నిధులకు కూడా ఇబ్బంది లేదు. ఈ నెలాఖరుకు కృత్తివెన్ను, పెడన, మాగల్లు తదితర ప్రాంతాలలలోని సబ్‌స్టేషన్లను ఛార్జ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. వెలగలేరు, చంద్రాల, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయి. సబ్‌స్టేషన్లను ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం వల్ల సరఫరా సజావుగా సాగుతుంది. అంతరాయం ఉండదు.

? : ఎల్ఈడీ బల్బుల పంపిణీ ఇంకా ఎక్కడైనా జరగాలా?

! : మొదట కృష్ణాజిల్లాలోనే ప్రారంభించాం. మలి విడత కూడా పూర్తి చేశాం. ఇక ఎక్కడా ఇవ్వక్కర్లేదు..

? : వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల క్రమబద్ధీకరణ ఎంతవరకు వచ్చింది?

! : వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల క్రమబద్ధీకరణ కాదు. హెచ్‌విడిఎస్ అంటే హైఓల్టేజి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్. ఇది రెండు సంవత్సరాల కార్యక్రమం. ఇప్పటికే 80 శాతం పూర్తి చేశాం. ఇంకొక 20 శాతం మాత్రమే పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే ఈ లక్ష్యాన్నిపూర్తి చేస్తాం..

గరుడ కష్టం..!

● సగానికి సగం హీనం..
● కాలం తీరిన బస్సులతో ఆర్టీసీ వ్యాపారం
● పాతవి తుక్కు... కొత్తవాటిలో సాంకేతిక సమస్యలు
● ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం
● ఆదాయం జాస్తి.. సౌకర్యాలు నాస్తి



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
రాజధానికి ప్రధాన రవాణా కేంద్రం అయిన విజయవాడ నుంచి నడిచే ఆర్టీసీ 'గరుడ' శ్రేణి బస్సులు దైన్య స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే కాలం తీరినవి, కాలం తీరటానికి సిద్ధంగా ఉన్నవి డజను బస్సులు ఉన్నాయి. ఈ బస్సుల్లోకి ఎక్కిన ప్రయాణికుడు అత్యధిక రేటు పెట్టి టికెట్ కొనుగోలు చేసిన ఆనందం క్షణం కూడా నిలవదు. దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు బస్సు ఆహ్లాదంగా ఉండాలని కోరుకుంటారు. గరుడ బస్సులు దీనికి భిన్నంగా ఉంటున్నాయి. సీటింగ్ వ్యవస్థ బాగా పాడైపోవటంతో కూర్చోవటానికి సౌకర్యంగా ఉండటం లేదు. ఏసీ సదుపాయం అంతంత మాత్రమే. కొన్ని బస్సుల్లో పైన టాప్‌లో వైర్లు వేలాడుతూ కనిపిస్తాయి. కనీసం చార్జింగ్ పెట్టుకునే వ్యవస్థ కూడా పని చేయదు. లోపల కళావిహీనంగా ఉండటం, పారిశుధ్యం లోపంపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. కాలం తీరినవి, తీరటానికి సిద్ధంగా ఉన్న బస్సులు కావటం చేత ఒకప్పుడు ఉన్నట్టుగా ఇంజిన్ స్థాయి కూడా ఉండదు. కుదుపుల్లేని ప్రయాణం కూడా గగనమే. ఇంటీరియర్ చెడిపోయి, ఎలక్ట్రానిక్ బోర్డులు పనిచేయక, సీటింగ్ వెనుక వాటర్ బాటిల్స్ పెట్టుకునే వెసులుబాట్లు లేక ఎన్నో రకాల ఇబ్బందులను ప్రయాణికులు ఎదుర్కొంటున్నారు. ఓవరాల్‌గా చూస్తే ఖరీదైన టిక్కెట్టుకు తగిన విధంగా గరుడ బస్సులు లేవన్నది ప్రయాణికుల ఫిర్యాదు.

● 'గరుడ'లో సాంకేతిక సమస్యలు

ఆర్టీసీ గరుడ శ్రేణిలో ఓల్వో, సెరిటా, ఇసూజూ, కరోనా కంపెనీలకు చెందిన బస్సులు ఉన్నాయి. ఓల్వో, సెరిటాలకు సంబంధించిన బస్సులు సాంకేతికంగా పెద్దగా ఆర్టీసీకి సమస్యాత్మకంగా లేకపోయినా.. ఆ తర్వాత వచ్చిన ఇసూజూ కంపెనీ బస్సుల్లో మాత్రం సాంకేతిక సమస్యలు వచ్చాయి. వీటిని ఎందుకు కొనుగోలు చేశామా అని ఆ తర్వాత ఆర్టీసీ అధికారులు మదన పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల కొత్తగా ఆర్టీసీ కొనుగోలు చేసిన కరోనా బస్సులు కూడా తరచూ సాంకేతిక సమస్యలను కలిగిస్తున్నాయి. బస్సుల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం వల్ల అవి ఆగిపోవటంతో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉంటోంది. గరుడ శ్రేణిలో హై ఎండ్ బస్సులను నడపాల్సి ఉంటుంది. ద్వితీయ శ్రేణిలో ఉండే కరోనా బస్సులను ఏసీ పేరు చెప్పి అంతే రేటు వసూలు చేయటం కూడా ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తోంది.

● సగానికి సగం డొక్కు బస్సులే !

ఆర్టీసీ అమ్ముల పొదిలోకి 'గరుడ' వచ్చి పది సంవత్సరాలు దాటింది. నాడు విజయవాడ సిటీ డివిజన్ పరిధిలో గరుడ శ్రేణి బస్సులను ప్రవేశపెట్టారు. అప్పట్లో ఓల్వో కంపెనీకి చెందిన బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసింది. గరుడ బస్సులు భారీ మార్జిన్‌ను తెచ్చి పెడుతుండటంతో.. క్రమేణా వీటిని పెంచుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ సిటీ డివిజన్‌లో 32 గరుడ బస్సులు ఉన్నాయి. వీటిని 21 షెడ్యూల్స్‌గా నడుపుతున్నారు. మిగిలినవి స్పేర్‌లో ఉంటాయి. వాటిని రొటేషన్‌గా తిప్పుతుంటారు. మొత్తం మీద అన్ని బస్సులూ రోడ్డు మీదకు వస్తుంటాయి. ప్రస్తుతం ఉన్న మొత్తం 32 బస్సుల్లో 15 బస్సులు ఇటీవల కొత్తగా కొనుగోలు చేసినవి ఉన్నాయి. మిగిలినవన్నీ డొక్కు బస్సులే.

● చాలీచాలని బస్సులతో కాలక్షేపం :

గరుడ శ్రేణి బస్సులు ఆర్టీసీకి కల్పతరువు. విజయవాడ సిటీ డివిజన్ నుంచి గరుడ బస్సులు హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు, తిరుపతి తదితర దూర ప్రాంతాలకు నడుస్తున్నాయి. ఈ బస్సుల్లో సగటు 80 శాతం ఆక్యుపెన్సీ నమోదవుతోంది. అంటే ఆర్టీసీకి భారీగా మార్జిన్ మిగులుతున్నట్టే లెక్క. ఇంతటి ఆదాయం ఉన్న బస్సులను మరిన్ని ప్రవేశపెట్టడం వల్ల సంస్థాగతంగా లాభాలు సాధించటం సాధ్యమవుతుంది. ప్రస్తుత అవసరాలను చూస్తే విజయవాడ నుంచి దూర ప్రాంతాలకు ప్రైవేటు బస్సులు 100 వరకు వెళుతున్నాయి. ఈ లెక్కన ప్రైవేటు పోటీని ఎదుర్కోవాలన్నా.. సంస్థాగతంగా మరింత సమర్థవంతంగా ముందుకు వెళ్ళాలన్నా మరో 70, 80 గరుడ స్థాయి బస్సులనైనా ఆర్టీసీ సమకూర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ శ్రేణిని మినహాయిస్తే.. గరుడ ప్లస్ శ్రేణిలో ఎనిమిది బెంజ్ కంపెనీ బస్సులు తిరుగుతున్నాయి. వీటి విషయంలో వంక పెట్టే పరిస్థితి లేదు. అమరావతి శ్రేణిలో స్కానియా కంపెనీకి చెందిన 15 బస్సులు తిరుగుతున్నాయి. వీటి విషయంలో కూడా అభ్యంతరం పెట్టే అవకాశం లేదు. వెన్నెల స్లీపర్‌కు సంబంధించి ఏడు బస్సులు సౌకర్యవంతంగా ఉన్నాయి. ఎటొచ్చీ గరుడ బస్సులే ప్రయాణికులకు పరీక్ష పెడుతున్నాయి. ఆర్టీసీ యాజమాన్యం ఈ దిశగా ఆలోచించి. అధునాతన కొత్త బస్సులను కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 15వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను గురువారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



● తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
● ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
● 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
● 6.30గం. అమ్మవారికి నివేదన
● ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
● ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
● 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
● మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
● సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
● సాయంత్రం 6- 6.30 పంచహారతులు
● రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

పెసరకు ఆసరా కరవు

● పంట బాగా పండినా దిగులులోనే రైతు

● చేతికొచ్చేసరికి పడిపోయిన ధర ● తెగనమ్ముకుంటున్న రైతులు



యంత్రంతో పెసర చేను నూర్పిడి చేయుస్తున్న రైతులు

(కంచికచర్ల)

పెసర పంట పండింది. ఎకరాకు సగటున నాలుగు క్వింటాళ్లకు తగ్గకుండా దిగుబడి వస్తున్నది. ఎంతో సంతోషంగా ఉండాల్సిన రైతులు, గిట్టుబాటు ధర లేకపోవటంతో దిగాలుగా ఉన్నారు. రబీ సీజన్‌లో క్వింటాకు 55 వందల రూపాయల ధర లభించింది. ప్రస్తుతం క్వింటాకు 3800 నుంచి 4300 రూపాయల లోపు వస్తున్నది. పంట పండినప్పటికీ మార్కెట్ మాయాజాలంతో ప్రతియేటా రైతులు నష్టపోతున్నారు. పంట చేతికి వస్తున్న తరుణంలో ధర పతనం కావటం సర్వసాధారణమైంది.

జిల్లాలో ఈ ఏడాది 11,250 ఎకరాల్లో పెసర పంట సాగు చేశారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో దిగుబడి బాగా వచ్చింది. ప్రస్తుతం పెసర కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ముసురు వర్షాలు లేకపోవటంతో ఎలాంటి అవాంతరాలు లేకుండా చేతికి ఇంటికి వస్తున్నది. వర్షాల భయంతో అక్కడికి రైతులు యంత్రాలతో కోయిస్తున్నారు. ఎకరాకు కోత ఖర్చు 1600 రూపాయలు అవుతున్నాయి. తడవకపోవటం, ఆరుదల ఉండటం వల్ల పెసలు బాగున్నాయి. ఎకరాకు సగటున నాలుగు బస్తాల దిగుబడి వస్తున్నది. ఆశించిన దిగుబడి వస్తుండటంతో ఎంతో సంతోషంగా ఉండాల్సిన రైతులు దిగాలుగా ఉన్నారు. మార్కెట్లో గిట్టుబాటు ధర లభించకపోతుండటంతో రైతుల ఆవేదనకు అంతులేదు. కుటుంబ అవసరాలు, ఇతర పంటలకు పెట్టుబడులు నిమిత్తం ఎక్కువ మంది రైతులు పంట చేతికి రాగానే అమ్ముతుంటారు. ప్రస్తుతం క్వింటాకు 3800 రూపాయల ధర మాత్రమే వస్తున్నది. పెసల (ఫైన్ క్వాలిటీ) నాణ్యత బాగుంటే గరిష్ఠంగా 4300 రూపాయలు ఇస్తున్నారు. ఈ ధర గిట్టుబాటు కానప్పటికీ రైతులు పంటను తెగ నమ్ముతున్నారు. పెసలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 5,575 రూపాయలు. గత ఏడాది మద్దతు ధర 5,225 రూపాయలు కాగా, ఈ ఏడాది జూన్‌లో కేంద్రం క్వింటాకు 350 రూపాయలు పెంచింది. ఈ ఖరీఫ్ సీజన్ నుంచే 5,575 రూపాయల ధర అమలు కావల్సి ఉంది. బయటి మార్కెట్లో మాత్రం ఈ ధర లభించటం లేదు. పైగా మద్దతు ధరకు, మార్కెట్లో లభిస్తున్న వాస్తవ ధరకు పొంతన లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు పెసలు అమ్ముతున్నారు.

గత ఏడాది ప్రైవేట్ వ్యాపారులు పెసలకు ఖరీఫ్ సీజన్‌లో 4500 నుంచి 4600 రూపాయల ధర ఇచ్చారు. రబీ సీజన్‌లో ధర పెరిగింది. క్వింటాకు 5500 రూపాయల ధర పలికింది. అలాంటిది ఈ ఏడాది పంట చేతికి వస్తున్న తరుణంలో ధర ఎందుకు తగ్గిందో అర్థం కావటం లేదు. పెసర చేతికి వస్తున్నందున మార్కెట్ యార్డులలో పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

కొద్ది రోజుల క్రితం కంచికచర్ల ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ఈ విషయమై విన్నవించారు. తక్షణమే నాఫెడ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిందిగా పలువురు రైతులు విజ్ఞప్తి చేశారు.

మద్దతు ధర అమలెప్పుడు?

కేంద్ర ప్రకటించిన మద్దతు ధర ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేయాల్సి ఉంది. మార్క్‌ఫెడ్, నాఫెడ్ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర ఇవ్వాల్సి ఉంది. అయితే పెరిగిన మద్దతు ధర 5,575 రూపాయలు అక్టోబర్ రెండు నుంచి అమల్లోకి వస్తుందని అంటున్నారు. ఇప్పుడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే పాత ధర 5,225 రూపాయలు మాత్రమే అమలవుతుందని ఏఎంసీ వర్గాలు చెపుతున్నాయి.

గిట్టుబాటు ధర రావటం లేదు




పెసర పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది. పంట పండినప్పటికీ గిట్టుబాటు ధర లేనందున ఉపయోగం లేకుండా పోతున్నది. రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వచ్చింది. చేల నుంచి ఇళ్లకు పంట వస్తున్న సమయంలోనే వ్యాపారులు కావాలని ధర తగ్గిస్తున్నారు. మార్కెట్ ధరలపై మార్కెటింగ్ శాఖాధికారులకు నియంత్రణ లేనందున రైతులకు నష్టం జరుగుతున్నది.

సుగ్గన శ్రీనివాసరావు, రైతు

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

గిట్టుబాటు ధర లభించక అల్లాడుతున్న రైతులను ఆదుకునేందుకు మార్కెట్ యార్డులో పెసల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. గత ఏడాది ఆగస్టు 28న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, నవంబర్ నెలాఖరు వరకు 12,703 క్వింటాళ్ల పెసలు కొన్నారు. వీటిలో మార్క్‌ఫెడ్ కొన్నది కేవలం 1500 క్వింటాళ్లు మాత్రమే. 1100 క్వింటాళ్లకు పైగా నాఫెడ్ కొన్నది. మార్కెట్లో ధర భారీగా పడిపోయినందున ఆలస్యం చేయకుండా నాఫెడ్ లేదా మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి.



నన్నపనేని లక్ష్మీనారాయణ, ఏఎంసీ చైర్మన్, కంచికచర్ల

ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా మడకా



ఖోఖో రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా ఎంపికైన మడకాను అభినందిస్తున్న హెచ్‌ఎం జానీషరీఫ్

గుడివాడ (రాజేంద్రనగర్): ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా గుడివాడ ఎస్.పి.ఎస్. మున్సిపల్ ఉన్నత పాఠశాల పీఈటీ మడకా ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కోవడంతో బుధవారం పాఠశాలలో ఆయనను ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా పాఠ శాల హెచ్‌ఎం షేక్ జానీసాహెబ్ మాట్లాడుతూ మడకా ప్రసాద్‌ను రిఫరీ బోర్డు కన్వీనర్‌గా ఎంపికచేయడం గుడివాడకే గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అభినందించారు.

బోద వ్యాధిగ్రస్తులకు భరోసా ఇవ్వాలి



బోదవ్యాధిగ్రస్తులతో యునైటెడ్ కింగ్‌డమ్ సభ్యులు

జగ్గయ్యపేట రూరల్: బోద వ్యాధిగ్రస్తులలో మాన సిక ఆందోళన కలుగకుండా కుటుంబ సభ్యులు ఆదరిం చాలని లెప్రా యునైటెడ్ కింగ్‌డమ్ సభ్యులు ఫియాన్ రోజ్‌గ్రాహం, డైజీమేరిటర్నర్, సంజయ్ జగిత్యా సూచిం చారు. బుధవారం లెప్రా ఇండియా సీఈవో అతించౌప్లో, ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు కోఆర్డి నేటర్ రాధికలతో కలసి ఈ బృందం జగ్గయ్యపేట, షేర్‌మహమ్మద్‌పేట, చిల్లకల్లు గ్రామాల్లోని బోదకాలు, కుష్టు వ్యాధిగ్రస్తుల గృహాలకు వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం చిల్లకల్లులో బోద, లెప్రసీ వ్యాధిగ్రస్తుల సంక్షేమ సంఘంతో పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు తమను ప్రభుత్వం దివ్యాంగులుగా గుర్తించి వారికి అందించే సంక్షేమ పథకాలు అందించేలా చూడాలని కోరారు. ప్రాజెక్టుకోఆర్డినేటర్ రాధిక మాట్లాడుతూ జగ్గయ్యపేట పరిధిలో 302 మంది బోద వ్యాధిగ్రస్తులు, 58మంది లెప్రసీ వ్యాధిగ్రస్తులకు 18 నెలలుగా క్యాంపులు నిర్వహిస్తూ సేవలందిస్తున్నామని తెలిపారు. సంకల్ప ప్రాజెక్టు ద్వారా లెప్రా యుకే కృష్ణాజిల్లాలో 8 మండలాల్లోని లెప్రసీ, బోదవ్యాధి గ్రస్తులకు ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వసతులపై కేంద్ర బృందం ఆరా

తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ పారిశుధ్యంపై వివరాల సేకరణ



శెరీవేల్పూరు గ్రామంలో వసతులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం ప్రతినిధి కె. శివరామకృష్ణ తదితరులు

గుడివాడ రూరల్: మండలంలోని శెరీవేల్పూరు గ్రామంలో అర్చన ఇన్ఫామిక్స్ కేంద్ర బృందం గ్రామాలలో వివిధ అంశాలపై వివరాల సేకరణకు బుధవారం వచ్చింది. ఈ కేంద్ర బృందానికి అధికారి కె. శివరామకృష్ణ నేతృత్వం వహించారు. శెరీవేల్పూరు గ్రామంలో తాగునీటి సరఫరాపై ప్రజలను వివరాలు అడిగారు. గ్రామాలలో మౌలిక వసతులపై ఆరా తీశారు. తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా వ్యవసాయం ఏ విధంగా సాగుతున్నది, సంవత్సరానికి ఎన్ని పంటలు పండుతున్నాయి తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులు స్పందించి కేంద్ర బృందానికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి వరి పంటవేయలేదని చెప్పారు. పంటకాలువలలోకి నీరు రాకపోవడం వల్ల తమగ్రామ పరిధిలో 500 ఎకరాలకు పైగా రెండు సంవత్సరాల నుంచి వరి పంట సాగు చేయలేదని తెలిపారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని పేర్కొన్నారు. తమ పంట కాలువ ద్వారా నీరు రావడానికి ఒక డ్రాప్‌ను ఏర్పాటు చేసి శెరీవేల్పూరు, సిద్దాంతం గ్రామాల లోని పొలాలకు నీరు వచ్చే విధంగా ప్రణాళిక తయారుచేయాలన్నారు. లేదా కోడూరు చౌటపల్లి పంటకాలువ నుంచి తమ రెండు గ్రామాల పొలాలకు నీరు అందించాలని కోరారు. ప్రతి విషయాన్ని దగ్గరుండి పరిశీలించారు.

వారి వెంట ఎంపీడీవో కె. జ్యోతి, ఈవోపీఆర్డీ శైలజ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయరావు, పంచాయతీరాజ్ మండల ఏఈ ఎన్. వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగమల్లేశ్వరమ్మ, కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
అవనిగడ్డ
కృష్ణా ● గురువారం 17 ఆగస్టు, 2017

హెల్త్‌వర్కర్ రోజారమణి మృతి


రోజారమణి (ఫైల్ ఫొటో)

మోపిదేవి : మోపిదేవి శివారు రావివారిపాలెం పీహెచ్‌సీలో హెల్త్‌వర్కర్‌గా పనిచేసిన ఎన్.రోజారమణి (51) బుధవారం మృతి చెందారు. లివర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి బదిలీ అయ్యారు. ఆమెకు భర్త శాస్త్రి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆమె మరణం పట్ల వైద్యాధికారి ఫర్వేజ్ హైదర్, ఎంపీహెచ్ఈవో ఎ.ఎస్.ఎస్.ఎన్.మూర్తిలు సంతాపం తెలిపారు.

110 మందికి వైద్యపరీక్షలు

మోదుమూడి (అవనిగడ్డ రూరల్): అవనిగడ్డ సెయింట్ ఆన్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మోదుమూడి యూపీ పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ మధు 110 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సిస్టర్ మేరీ ఆంటో, సెయింట్స్ ఆన్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లంకమ్మకు మొక్కుబడులు

అవనిగడ్డ: స్థానిక లంకమ్మ అమ్మవారికి పలువురు భక్తులు బుధవారం మొక్కుబడులు తీర్చుకున్నారు. పెళ్ళిళ్ల సీజన్ కావటం.. మొక్కుబడులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఏర్పాట్లను ఆలయ ఈవో కె.వి.గోపాలరావు పర్యవేక్షించారు.


ఆలయానికి వస్తున్న భక్తులు

'వనం-మనం'కు ప్రాధాన్యతనివ్వాలి

పాత ఎడ్లంక (అవనిగడ్డ రూరల్): వనం - మనం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని ఎంపీటీసీ సభ్యుడు దోవా పిచ్చియ్య అన్నారు. పాత ఎడ్లంకలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామాన్ని ఉద్యానవనంలా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో వనం- మనం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంబడి మామిడి, ఉసిరి, చింత చెట్లను నాటారు. పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎంపీటీసీ సభ్యుడు పిచ్చియ్య



పాత ఎడ్లంకలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆసియానాయక్. అన్నవరంలో అర్జీలు అందజేస్తున్న రైతులు

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

పాత ఎడ్లంక (అవనిగడ్డ): రైతుల సేవలో రెవెన్యూ శాఖ అగ్రగామిగా ఉందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమి రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని తహసీల్దార్ ఆసియానాయక్ అన్నారు. పాత ఎడ్లంక పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం సర్పంచ్ సైకం బాబురావు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

భూ సమస్యల పరిష్కారం, వెబ్‌ల్యాండ్ లో భూ వివరాల నమోదులో ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారం, భూ వివరాలు ఆధార్‌తో అనుసంధానం చేయటంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ 17 మంది అర్జీలను అందజేశారు. ఎంపీడీవో సునీతాశర్మ, ఎంపీటీసీ సభ్యుడు దోవా పిచ్చియ్య, ఆలయ ఈవో కె.వి.గోపాలరావు, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

భూ సమస్యల సత్వర పరిష్కారానికే..

అన్నవరం (మోపిదేవి): భూ సమస్యల సత్వర పరిష్కారానికే మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ జె.విమలకుమారి పేర్కొన్నారు. బుధవారం వెంకటాపురం శివారు అన్నవరంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఆయా గ్రామాలకు చెందిన రైతులు 52 అర్జీలను తహసీల్దార్‌కు అందజేశారు. ఎమ్మార్వై పి.శ్రీనివాసరావు, వీఆర్వో మల్లిక్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జయపురంలో 22 అర్జీలు..

జయపురం (కోడూరు): భూ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తహసీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం జయపురం పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీభూమి గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, అడంగళ్, ఆర్ఎస్ నెంబర్‌లోని తప్పులను వెంటనే పరిష్కరించుకోవటానికి గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 22 అర్జీలను రైతులు అందించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆర్ఐ నాగవల్లి, హౌసింగ్ ఏఈ రామనాయక్, వీఆర్వో దాసు పాల్గొన్నారు.

చోడవరంలో 39 అర్జీలు..

చోడవరం (నాగాయలంక): భూ సమస్యలను మీ ఇంటికి మీభూమి గ్రామసభల ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఎస్.నరసింహారావు తెలిపారు. బుధవారం చోడవరం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభలో తహసీల్దార్ భూ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. డీసీ చైర్మన్ అంబటి లక్ష్మణప్రసాద్, సర్పంచ్ దాసరి కృష్ణకుమారి, ఎమ్మార్వై పి.మంజూష, కార్యదర్శి ఏసు, దేవాదాయ, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం రైతుల నుంచి 39 అర్జీలు స్వీకరించినట్లు వీఆర్వో పి.చంద్రమోహన్ తెలిపారు.

భీమనది చానల్ చివరి భూములకు నీరందిస్తాం

ఘంటసాల: భీమనది చానల్ చివరి భూములకు సాగునీరందిస్తామని ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. ఎలికలకుదురు వద్ద గుండేరు డ్రెయిన్‌లోని నీటిని భీమనది చానల్‌లోకి లిఫ్ట్ చేసేందుకు ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌదరిబాబు మాట్లాడుతూ, చానల్ చివరి ప్రాంతాలైన దాలిపర్రు, యండకుదురు, లంకపల్లి, పూషడం, మాజేరు గ్రామాల్లో ఉన్న 4 వేల ఎకరాలకు సాగునీరు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునేలా కలెక్టర్ ద్వారా అనుమతి ఇప్పించారన్నారు. ఖరీఫ్‌కు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

లంకపల్లి సాగునీటి సంఘ అధ్యక్షుడు గువ్వాబత్తిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, మరోవారం రోజుల్లో దాలిపర్రు సమీపంలో కూడా మరో లిఫ్ట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీ చైర్మన్ వీరమాచినేని భవానిప్రసాద్, గడ్డేటి ఏడుకొండలు, మిక్కిలినేని మధు తదితరులు పాల్గొన్నారు.


ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ చౌదరిబాబు

శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలి

- **యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు**
- **సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటమణి**

లింగారెడ్డిపాలెం (కోడూరు): శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని క్షేత్ర పరిశీలన సహాయ వ్యవసాయ సంచాలకులు వి.వెంకటమణి తెలిపారు. బుధవారం లింగారెడ్డిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరిసాగులో కలుపు నివారణ, ఎరువులు, నీటియాజమాన్యం, భూసార పరీక్షల ఆధారం ఎరువుల వాడకాలపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. యాజమాన్య పద్ధతుల్లో సాగు చేపడితే ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చునని వెంకటమణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో టి.శుభహారిక, ఏఈవో సురేష్, ఎంపీఈవో ఉదయ్, రైతులు పాల్గొన్నారు.

వరి కొనలు తుంచివేయాలి

చల్లపల్లి: నాట్లు వేసే ముందు వరి కొనలు తుంచివేయాలని ఏఈవో మురారి కల్పన రైతులకు సూచించారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని కొత్తమాజేరు, మంగళాపురం గ్రామాల్లో నిర్వహించారు. వరినాట్లు వేసిన చేలను పరిశీలించారు. రైతులకు తగు సూచనలు అందించారు. నాటే ముందు వరి కొన తుంచితే, దాని అంచున ఉండే గుడ్ల సంతతి నిర్మూలన జరుగుతుందని తెలిపారు. ఎంపీఈవో సరిత, అనూష, రైతులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైసీపీ నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయండి

అవనిగడ్డ: దళితులను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ దక్షిణ కృష్ణా ఎస్సీసెల్ అధ్యక్షుడు నలుకుర్తి రమేష్ మాట్లాడుతూ, కడప జిల్లా జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సందర్భంలో మంత్రి దళితులపై అనాలోచిత వ్యాఖ్యలు చేశారని, ఎన్ని వసతులు కల్పించినప్పటికీ దళితులు మారలేదని, పూర్తిస్థాయిలో విద్య లేనప్పటికీ వారికి రిజర్వేషన్లు ఇంకా కల్పిస్తున్నామని పేర్కొనటం దళితులను అవమానించేనట్టేనన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, రాజనాల మాణిక్యారావు, చింతలపూడి లచ్చి, సింహాద్రి పవన్, చింతలపూడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కార్యదర్శికి ఘనసన్మానం

చల్లపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారుల చేతులమీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ప్రశంసాపత్రం పొందిన చల్లపల్లి కార్యదర్శి బొల్లినేని ప్రసాద్‌ను బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం ఘనంగా సన్మానించింది. సర్పంచ్ కట్టా పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, సిబ్బంది.. చల్లపల్లి గ్రామాభివృద్ధికి కార్యదర్శి చేస్తున్న కృషిని అభినందించారు. పూలమాలలు, దుశ్శాలువాలతో కార్యదర్శిని సన్మానించారు. వార్డుసభ్యులు కేశనకుర్తి శరత్‌బాబు, గోవాడ రాము, వేముల హరికృష్ణ, పిన్నిగంటి రవి, బళ్లా వాసు, బెల్లంకొండ పోతురాజు, కొడాలి సునీత, పసుపులేటి ధనలక్ష్మి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శి ప్రసాద్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ పద్మావతి, వార్డుసభ్యులు

గౌతు లచ్చన్నకు ఘననివాళి

చల్లపల్లి : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ గౌతు లచ్చన్న 109వ జయంతి కార్యక్రమం చల్లపల్లిలో బుధవారం ఘనంగా జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక ఏటీఎం సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, డీసీ చైర్మన్ దిలీప్‌కుమార్, ఉపసర్పంచ్ నాని, యార్లగడ్డ శ్రీనివాసరావులు గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మోర్ల ప్రసాద్, కోనేరు బలరాం, గోవాడ చంటి, బెల్లంకొండ అర్జునరావు, పరిశె మౌళి, షేక్ నబీఘోరి, వేముల అంకంబొట్లు, బుల్లా కిషోర్, నర్రా సురేంద్ర, బెల్లంకొండ పోతురాజు, శ్రావణం కృష్ణ, గొరిపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.


గౌతు లచ్చన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

ఘనంగా సబ్బినేని ఎల్లారమ్మ విగ్రహ ప్రతిష్ఠ



నాగాయలంక: స్థానిక సబ్బినేని బజార్‌లో కొలువై ఉన్న సబ్బినేని ఎల్లారమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం భక్తుల జయజయద్వానాల మధ్య ఘనంగా జరిగింది. గుంటూరు జిల్లా కొల్లూరుకు చెందిన వేదపండితుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఎల్లారమ్మ విగ్రహ ప్రతిష్ఠను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.





బురదకయ్యలుగా ప్రధాన రహదారులు



వర్షపు నీటితో నిండిన అంతర్గత రహదారి

రహదారులా.. బురదకయ్యలా..!

ఘంటసాల పంచాయతీ పరిధిలోని పిడుగువాని దళితవాడ అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. సుమారు వంద కుటుంబాలు నివశిస్తున్న ఈ దళితవాడలో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా మారి నడవటానికే వీల్లేకుండా ఉన్నాయి. బురదమయంగా మారిన ఈ రహదారులపై ప్రయాణించడానికి ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు. పాలకులు తమ పట్ల వివక్ష చూపుతున్నారని దళితవాడ ప్రజలు వాపోతున్నారు. తక్షణమే రహదారులు అభివృద్ధి పర్చాలని వేడుకొంటున్నారు.

- **అభివృద్ధికి ఆమడదూరంలో పిడుగువాని దళితవాడ**
- **పట్టించుకోని పాలకులు, అధికారులు**
- **వివక్ష చూపుతున్నారంటూ ప్రజల ఆవేదన**
- **మౌలిక వసతులు కల్పించాలని వినతి**

(ఘంటసాల)

మండలంలోని పిడుగువాని దళితవాడలో మౌలిక వసతులు మచ్చుకైనా కనిపించడం లేదు. రహదారులు అధ్వానంగా మారడంతో వర్షం వస్తే అడుగు బయటకు పెట్టేందుకే ప్రజలు భయపడుతున్నారు. పెద్దపెద్ద గోతులు ఏర్పడి వర్షపు నీరు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికితోడు డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో దళితవాడలో జీవించేందుకే ఆసక్తి చూపడం లేదు. సుమారు 100 కుటుంబాలు నివశిస్తున్న దళితవాడలో ఒక్క సీసీ ఓడ్డు మినహా మిగిలిన అన్ని రహదారులు ధ్వంసమయ్యాయి. గత మూడు సంవత్సరాల క్రితం ప్రధాన రహదారిని తూతూ మంత్రంగా అభివృద్ధిపర్చి మమ అనిపించారని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని దళితవాడపై పాలకులు వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి దళితవాడలో మౌలికవసతులు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతిపాదనలు పంపాం

కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

దళితవాడలోని ప్రధాన రహదారిని 14వ ఆర్థిక సంఘం, ఉపాధి నిధులతో సీసీ రోడ్డుగా అభివృద్ధి పర్చేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే అభివృద్ధిపరుస్తాం. అంతర్గత రహదారుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.

నడిచేందుకే అవస్థలు పడుతున్నాం

పిడిగే రామకృష్ణ



రహదారులను అభివృద్ధిపర్చాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. నడవటానికే నానా అవస్థలు పడుతున్నాం. పిల్లలు, వృద్ధులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

అధికారులు కరుణ చూపాలి

గూడపాటి రంగారావు



దళితవాడ పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారు. అధ్వాన్నంగా ఉన్న రహదారులపై ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. వర్షం వస్తే బురదమయంగా మారుతున్నాయి. అధికారులు మాపై కరుణ చూపాలి.

అవనిగడ్డలో 'అబంటి' విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

అవనిగడ్డ రూరల్: నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన అవనిగడ్డలో దివంగత ఎమ్మెల్యే అంబటి బ్రాహ్మణయ్య కాంస్య విగ్రహానికి టీడీపీ అధినాయకులు కృషి చేయాలని బచ్చు హనుమాన్, దుడ్డు మురళీకృష్ణ అన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ, పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు ఎదిగిన బ్రాహ్మణయ్య సుమారు 12 ఏళ్లపాటు జిల్లా అధ్యక్షునిగా పనిచేసినట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, బ్రాహ్మణయ్య తనయుడు శ్రీహరిప్రసాద్‌కు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తామని నాడు చంద్రబాబు ప్రకటన చేశారని, మూడు సంవత్సరాలు గడిచిన ఆయనకు ఎలాంటి పదవి కట్టబెట్టకపోవటంతో అభిమానులు నైరాశ్యంలో ఉన్నారన్నారు. ఆయనకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ప్లేట్లు, గ్లాసుల వితరణ

చల్లపల్లి: స్థానిక నారాయణరావు నగర్ (వినాయకుని గుడి వెనుక) కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అవసరమైన యూనిఫాం, భోజనం ప్లేట్లు, గ్లాసులను దాతలు వితరణగా అందజేశారు. పాఠశాలల విద్యార్థుల మాదిరిగా



ప్లేట్లు, గ్లాసులు, యూనిఫాం అందజేస్తున్న దాతలు

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం ఉండాలనే భావనతో చల్లపల్లి సర్పంచ్ కట్టా పద్మావతి రూ.4వేల విలువైన యూనిఫాం క్లాత్‌ను కొనుగోలు చేసి అంగన్‌వాడీ టీచర్ లావణ్యకు అందజేశారు. చిన్నారులు, గర్భిణీలకు భోజనం చేసేందుకు అవసరమైన 30 ప్లేట్లు, గ్లాసులను నడకుదురు లీలాబ్రహ్మేంద్ర..శ్రీవాణి దంపతులు వారి కుమార్తె హరిప్రియ పుట్టినరోజు సందర్భంగా వితరణచేశారు. ఘంటసాల ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, బత్తుల ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఎస్సీలకు మంత్రి క్షమాపణ చెప్పాలి: జీవరత్నం

నాగాయలంక: మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ సామాజిక వర్గాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని గణపేశ్వరం సర్పంచ్ దాసి జీవరత్నం, గ్రామస్థులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీలను ఉద్దేశించి మంత్రి ఓ సభలో వివక్షతతో కూడిన వ్యాఖ్యలు చేయటం సబబు కాదన్నారు. ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ఎస్సీ సామాజికవర్గానికి క్షమాపణ చెప్పాలని వారు కోరారు.

సస్యరక్షణ మందులపై అవగాహన

కొత్తమాజేరు (చల్లపల్లి): ఫెస్టిసైడ్ కంపెనీ యూపీఎల్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తమాజేరులో సస్య రక్షణ మందుల వాడ కంపై రైతులకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వ హించారు. హైస్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో యూపీఎల్ కంపెనీ సేల్స్‌ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి వివిధ దశల్లో వినియోగించాల్సిన మందులను, వాటిని ఏ స్థాయిలో పిచికారి చేయాలో రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ మాచవరపు సునీత, ఎంపీటీసీ సభ్యుడు బెల్లపు రూపా శిరీష, హెచ్‌ఎం జయశ్రీ, వార్డుసభ్యులు తిరుమలశెట్టి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

నోటు పుస్తకాల పంపిణీ

మోపిదేవి: చల్లపల్లి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మోపిదేవి, బోడగుంటలో పాఠశాలల విద్యార్థులకు నోటుపుస్తకాలు, టైల్‌లు, బెల్టులు బుధవారం పంపిణీ చేశారు. మోపిదేవిలో 92 మంది విద్యార్థులకు రావివారిపాలెంకు చెందిన ఎన్.శివబాబు టైలు, బెల్టులు వితరణగా సమకూర్చగా, కేసీపీ డీజీఎం ఎం.రామ్మోహన రావు విద్యార్థులకు పంపిణీ చేశారు. బోడగుంటలో 22 మందికి నోటుపుస్తకాలు, పలకలను రోటరీక్లబ్ తరపున పంపిణీ చేశారు.

బైక్ ఢీకొని మహిళకు గాయాలు

కానూరు (పెనమలూరు): కామయ్య తోపు వద్ద బందరురోడ్డుపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ గాయపడింది. పోలీసుల కథనం ప్రకారం చల్లపల్లికి చెందిన మద్దేటి ఈశ్వరమ్మ కానూరులో ఉన్న తన కుమార్తెను చూసేందుకు నాలుగు రోజుల క్రితం వచ్చింది. తిరిగి చల్లపల్లి వెళ్లేందుకు కామయ్యతోపు బస్టాఫ్ వద్దకు నడుచుకొంటూ వస్తుండగా బైక్ ఢీకొనడంతో ఆమె గాయపడింది. స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

దుర్గమ్మకు పూజలు 18న

నాగాయలంక: గణపేశ్వరం దుర్గాగణపేశ్వరస్వామి ఆలయంలోని దుర్గమ్మకు ఈ నెల 18న లక్ష గాజులు, కుంకుమరాశులతో ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు ఆలయ ఈవో టి.వి.వి.మోహనరావు తెలిపారు. బర్రంకులకు చెందిన గోపాళం వెంకటేశ్వరరావు ఆర్థిక చేయూతనందిస్తున్నట్టు ఈవో తెలిపారు.

7వ వేతన సంఘం సిఫార్సులు అమలు చేయండి



కోడూరు తపాల కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

అవనిగడ్డ: జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్- పోస్టల్ శాఖ) ఉద్యోగులకు జనవరి, 2016 నుంచి వేతన సవరణ చేయాల్సి ఉండగా, ఏడవ వేతన సంఘం సిఫార్సులను ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవటాన్ని నిరసిస్తూ కేంద్ర యూనియన్ నాయకత్వంలో బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ మేరకు స్థానిక ప్రధాన పోస్టాఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. జీడీఎస్ ఉద్యోగుల వేతన సవరణపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఏడాది దాటినా నేటివరకు వేతనపెంపులో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని

జీడీఎస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

స్థానిక యూనియన్ నేత వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. కళ్లబొల్లి మాటలు నమ్మకుండా జీడీఎస్‌లందరూ సమైక్యంగా, సంఘటితంగా పోరాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. టి.వెంకటేశ్వరరావు, ఈ.ఆర్.ప్రభాకరరావు, జి.ప్రసాద్, ఎ.నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, జి.విజయలక్ష్మి, మరియమ్మ రిలేదీక్షలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కోడూరు: తపాల ఉద్యోగుల సమస్యలను కేంద్రం వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక పోస్టాఫీసు వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ, 7వ వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని కోరారు. కనీస వేతనంతోపాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మార్కిస్టు పార్టీ నాయకుడు కోలాబత్తిన మోహనరావు సంఘీభావం తెలిపారు. ఈ ధర్నాలో మద్దాల శ్యామల రాజు, గుడివాక కృష్ణ, మీనం రామకృష్ణ, మద్దాల విల్సన్, టి.టి.వి.ఆచార్యులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు





కార్యాలయాన్ని పరిశీలిస్తూ..




పోలీస్ హెడ్‌క్వార్టర్స్ c/o మంగళగిరి

మంగళగిరి: మంగళగిరి ప్రసిద్ధి పరంపరలో మరో ప్రత్యేకత వచ్చిచేరింది. ఇకనుంచి మంగళగిరి కేంద్రంగా పోలీస్ బాస్ కార్యాలయం పనిచేయనుంది. రాజధాని అమరావతి నగరానికి స్పష్టమైన రూపురేఖలు వచ్చేంతవరకు మంగళగిరే పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌గా రాజిల్లనుంది. ఇక్కడి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ప్రాంగణంలో రూ.40 కోట్ల వ్యయంతో ఏర్పాటైన ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రాష్ట్ర విభజన ప్రకటనతోనే మంగళగిరి ఆరో బెటాలియన్ రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌గా ఆవిర్భవించగలదని భావించారు. అందుకు తగినట్టుగనే మూడేళ్ల ఆలస్యంగా ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు స్థానం కల్పించింది. ఈనాటి ఈ పరిణామానికి 1971లోనే పునాది పడినట్టుగా భావించాలి. అప్పట్లో రిజర్వుడ్ అటవీ ప్రాంతంగా వున్న ఈ కొండ తీరప్రాంతంలో సుమారు 147 ఎకరాల విస్తీర్ణంలో డీ ఫారెస్టు చేసి అందులో ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌ను ఏర్పాటుచేశారు. అప్పట్లో ముందుచూపును కనబరుస్తూ ఇంత పెద్ద విస్తీర్ణంలో పోలీసు బెటాలియన్‌ను ఏర్పాటు చేయబట్టే నేడు ఇక్కడ పోలీసుహెడ్ క్వార్టర్స్‌తో పాటు టెక్ టవర్, పోలీసు ఆయుధాగారం వంటి ప్రధాన విభాగాల ఏర్పాటుకు వీలు కుదిరింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఏపీ పోలీస్ యంత్రాంగం మొత్తం ఇక్కడే కొలువుదీరింది. దేశంలో ఏ రాష్ట్రంలో, ఎక్కడాలేని విధంగా ప్రధాన పోలీసు విభాగాలన్నీ ఒకేచోట కొలువుదీరి వుండడం బహుశా ఇక్కడే కావొచ్చునేమో!

రాష్ట్ర విభజనానంతరం విజయవాడలోని ఓ భవనంలో డీజీపీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకుని సర్దుకుపోతున్న తరుణంలో, డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన నండూరి సాంబశివరావు మాత్రం ఏపీకి ప్రత్యేకంగా పోలీసు హెడ్‌క్వార్టర్స్ వుండి తీరాలని పట్టుబట్టారు. డీజీపీ నండూరి పట్టుదలకు కాలం కలిసొచ్చిందనే చెప్పాలి. రాష్ట్రవిభజనతో ఏపీ పోలీసు విభాగానికి కొన్ని నిధులు రావడం... అందరికీ అనుకూలమైన ప్రాంతంగా మంగళగిరి పోలీసు బెటాలియన్‌లోని సువిశాలమైన ఖాళీస్థలం అందుబాటులో కనిపించడంతో ఆయన ఆలోచనలు వెంటనే కార్యరూపంలోకి వచ్చేశాయి.

కేవలం పది మాసాల వ్యవధిలో ఇంచుమించు రూ.40 కోట్ల ఖర్చుతో ప్రకృతి సోయగాల నడుమ కార్పొరేట్ కార్యాలయాన్ని తలదన్నే రీతిలో ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ఆవిర్భవించింది. జీ+4 భవన సముదాయంగా రూపుదిద్దుకున్న ఈ అధునాతన సాంకేతిక భవనంలో గ్రౌండ్‌ఫ్లోర్, ఒకటవ అంతస్తును సీఐడీకి, రెండో అంతస్తును పీ అండ్ ఎల్‌కు, మూడో అంతస్తును పోలీసు నియామక విభాగానికి, నాలుగో అంతస్తును శాంతిభద్రతల ఏడీజీ కార్యాలయానికి, అయిదవ అంతస్తును డీజీపీ కార్యాలయం నిమిత్తం కేటాయించారు.

పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని రికార్డు సమయంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించడం వెనుక డీజీపీ నండూరి సాంబశివరావు పట్టుదల ప్రధానంగా వుంది. ఇంచుమించు ప్రతి రోజూ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆయన ఒత్తిడి మేరకు ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు కూడా రోజులో ఎక్కువ సమయాన్ని ఇక్కడే కేటాయించి నిర్మాణ పనులను అతివేగంగా జరిపించారు. నిర్మాణ పనుల్లో ఎంతయితే వేగాన్ని చూపించారో దాని నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్ల విషయంలో రాజీపడకుండా అంతేస్థాయిలో జాగ్రత్తలు తీసుకున్నారు. నిజానికి భవన ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ భవనాన్ని తిలకించి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ప్రకృతి ఒడిలో పొదిగిన అద్దాల మహల్‌గా కనిపిస్తున్న ఈ భవనంలో అడుగడునా వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని గమనించి సీఎం ఫిదా అయిపోయారు. అమరావతిలో నిర్మించబోయే ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి ఈ భవనం ఆదర్శంగా వుండాలని సీఎం ఈ సందర్భంగా చెప్పడం విశేషం!. మొత్తంగా మంగళగిరి ప్రసిద్ధి పరంపర వరుసలో పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కూడా వచ్చి చేరింది. మంగళగిరి ఓ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం...పెద్ద చేనేత కేంద్రం...అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వబోతున్న క్రీడానగరం...ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ఆసుపత్రికి స్థానమిచ్చిన పట్టణం.... మరికొద్ది రోజుల్లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసుకోనున్న ప్రసిద్ధ పట్టణంగా ప్రపంచ మ్యాపులో ప్రత్యేకతను చాటుకోనుంది.





సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబునాయుడు, పాల్గొన్న పోలీసులు



కార్యాలయాన్ని పరిశీలిస్తూ..



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



అధికారులకు జ్ఞాపికను అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

విజ్ఞాన ఖని

● యర్రబాలెంలో హెల్త్‌సిటీకి భూమిపూజ

● విజయవాడ నుంచి రిమోట్ కంట్రోల్‌తో సీఎం ప్రారంభోత్సవం



భూమిపూజ చేస్తున్న డాక్టర్ అజయ్‌రాజన్ గుప్తా తదితరులు

మంగళగిరి రూరల్: రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం కానున్న కింగ్స్ కాలేజీ, హాస్పటల్, ఇండోయూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీకి నవులూరు రెవెన్యూ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఆ సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్‌రాజన్ గుప్తా, పలువురు ప్రతినిధులు భూమిపూజ నిర్వహించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు విజయవాడలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు చేతులమీదుగా రిమోట్ కంట్రోల్ ద్వారా ఆవిష్కరించనున్న శిలాఫలక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. భూమిపూజ స్థలం వద్ద ఏర్పాటు చేసిన సభకు సీఆర్‌డీఏ ల్యాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు అధ్యక్షోపన్యాసం చేశారు. రాజధాని అమరావతి విజ్ఞానఖనిలా మారనుందని చెప్పారు. ఈ ప్రాంతానికి పలు విద్యాసంస్థలు తరలిరావడంతో మేధోసంపత్తి అభివృద్ధితోపాటు, ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయన్నారు. కింగ్స్ కాలేజి హాస్పటల్ వారికి మొదటి దశలో 50ఎకరాలు ఇచ్చామని, రూ. 5 కోట్లు విలువైన భవన నిర్మాణాలను పూర్తిచేయాల్సి వుందని తెలిపారు. 2018నాటికి మొదటి దశ పనులు పూర్తి చేస్తారని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి: జయసత్య

మంగళగిరి జడ్పీటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలూ కష్టపడుతున్నారని, నూతన రాజధానిని సర్వాంగ సుందరంగా ప్రపంచస్థాయికి తగ్గట్టుగా రూపొందించేందకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న చంద్రబాబుకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్థానిక నాయకుడు వెలిమిచెర్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పలు సంస్థలు రాకతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు జ్యోతిప్రజ్వలన చేసి రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించగా యర్రబాలెంలో భూమిపూజ వేదిక వద్ద జడ్పీటీసీ జయసత్య శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యర్రబాలెం సీఆర్‌డీఏ డీసీ లలిత, టీడీపీ నాయకుడు ఆకుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు రాకపోవడంతో వెలవెల

యర్రబాలెంలో ఏర్పాటు చేసిన భూమిపూజ కార్యక్రమానికి ఈప్రాంత ప్రజాప్రతినిధులు, రైతులు రాక పోవడంతో కార్యక్రమం వెలవెలబోయిందని ఆ ప్రాంతవాసులు, గ్రామస్థులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున వర్షం కురవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు బురదమయమైంది. దీంతో వాహనాలను ట్రంక్ రోడ్డుపై పార్కు చేసుకొని 1.5కి.మీ బురదరోడ్డుపైనే నడుచుకుంటూ కొందరు వేదిక వద్దకు చేరుకున్నారు. ప్రోటోకాల్ పాటించలేదని, ప్రజాప్రతినిధుల పేర్లు ఎక్కడా కానవరావడం లేదని సీఆర్‌డీఏ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా, ఇది ప్రైవేటు కార్యక్రమమని చెప్పినట్లు జడ్పీటీసీ సభ్యురాలు జయసత్య తెలిపారు.



సభా వేదికపై ప్రసంగిస్తున్న చెన్నకేశ్వరరావు, పక్కన జడ్పీటీసీ సభ్యురాలు జయసత్య

ఇండిగో.. వస్తోంది..!

● మూడు ఏటీఆర్ విమానాల కొనుగోలు

● సెప్టెంబర్ నాటికి ఇండిగో చేతికి ఎయిర్‌క్రాఫ్ట్స్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): దేశీయ దిగ్గజ ప్రైవేటు విమానయాన సంస్థ ఇండిగో .. నవ్యాంధ్రప్రదేశ్ అమరావతి రాజధానికి తలమానికమైన విజయవాడ ఎయిర్‌పోర్టులో అడుగిడడటానికి సన్నాహాలు చేసుకుంటోంది. అంతర్గతంగా ఇండిగో విమానయాన సంస్థ సన్నాహక కార్యక్రమాలు చేపడుతోంది. ఇండిగో విమానయాన సంస్థ విజయవాడ విమానాశ్రయానికి వచ్చి పరిశీలించి వెళ్లిన తర్వాత తన ఆపరేషన్స్‌కు సంబంధించి సమాచారాన్ని తెలుపుతుందని విజయవాడ విమానాశ్రయ అధికారులు భావించారు. ఇండిగో నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల కాకున్నా ఆ సంస్థ తెరవెనుక సమాయత్తమవుతున్న తీరుచూస్తే భారీ స్థాయిలో ఇక్కడి నుంచి ఆపరేషన్స్ నడపటానికి శ్రీకారం చుడుతున్నట్టు తెలుస్తోంది. విజయవాడ విమానాశ్రయానికి వచ్చి పరిశీలించిన తర్వాత ఇండిగో సంస్థ ప్రత్యేకంగా ఏటీఆర్ విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇవ్వటం గమనార్హం! విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి దేశంలోని ప్రధాన ప్రాంతాలన్నింటికీ ఈ ఏటీఆర్ విమానాలు నడపాలని ఇండిగో సంస్థ భావిస్తున్నట్టు తెలుస్తోంది. నూతన ఏటీఆర్ విమానాలు సెప్టెంబర్‌లో అందుబాటులోకి వస్తాయని సమాచారం. ఈ ఏటీఆర్ విమానాలు వచ్చాక షెడ్యూల్స్‌ను ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇండిగో సంస్థ ఇటీవల నగరంలో భారీగా రిక్రూట్‌మెంట్ చేపట్టింది. దేశ వ్యాప్తంగా విమానాలు నడపటానికి పైలట్లు, ఎయిర్‌హోస్టెస్, సాంకేతిక సిబ్బందిని భర్తీ చేసుకుంది. అయితే విజయవాడను దృష్టిలో ఉంచుకుని కూడా నియామకాలు చేపట్టినట్టు సమాచారం. ఇటీవల ఇండిగో సంస్థ జరిపిన రిక్రూట్‌మెంట్‌లో ఓ సంస్థ సిబ్బందిని కూడా తీసుకున్నారు. వీరికి ప్రస్తుతం హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇచ్చారు. వీరందరికీ త్వరలో విజయవాడ నుంచి ఆపరేషన్స్ ప్రారంభిస్తామని, అక్కడ ప్రారంభించిన తర్వాత విజయవాడకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం. దీంతో ఇండిగో రాక ఖాయమని తెలుస్తోంది. ఇండిగో అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ తన రాకకు సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవటంతో అధికారులు మధన పడుతున్నారు. వాస్తవానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసుకున్న తర్వాతనే సమాచారం ఇవ్వాలని ఆ సంస్థ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇండిగో విమానయాన సంస్థ ప్రతినిధులకు విజయవాడ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ గిరి మధుసూదనరావు పలు దఫాలు ఫోన్లు చేసినా వారు స్పందించటం లేదని తెలిసింది.



జెట్ ఎయిర్‌వేస్ కోసం ఎదురుచూపులు :

జెట్ ఎయిర్‌వేస్ సంస్థ విజయవాడ నుంచి కార్యకలాపాలు ప్రారంభించటానికి మరికొద్ది రోజుల సమయం తప్పటం లేదు. జెట్ ఎయిర్‌వేస్ సంస్థ ఇటీవలే నూతన ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఇంకా ఆ సంస్థకు నూతన ఎయిర్‌క్రాఫ్ట్ సమకూరకపోవటంతో ఆపరేషన్స్ జాప్యమౌతున్నాయి.

ముంబయికి ఎయిర్ ఇండియా :

ఎయిర్ ఇండియా సంస్థ ముంబయికి విమాన సర్వీసును నడపాలని భావిస్తోంది. అయితే దీనికి సంబంధించి డీజీసీఏ నుంచి ఆ సంస్థ అనుమతులు కూడా తీసుకున్నట్టు సమాచారం. ఈ నూతన సర్వీసుకు సంబంధించి ఇంకా ఇక్కడి అధికారులకు సమాచారం అందించలేదు.

రేపటి నుంచి
జనరల్ సర్జన్ల రాష్ట్ర సదస్సు

● జింకానా ఆడిటోరియంలో నిర్వహణ

గుంటూరు(మెడికల్): అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ ఛాప్టర్ సదస్సు ఈ నెల 18,19,20 తేదీల్లో జింకానా ఆడిటోరియంలో జరుగుతుందని సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్, ప్రభుత్వాస్పత్రి సర్జరీ విభాగాధిపతి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం సదస్సు ప్రారంభోత్సవానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ హాజరౌతారని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి 800 మంది 1000 మంది వైద్యులు హాజరౌతారన్నారు. జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన పలువురు సర్జన్లు నూతన శస్త్ర చికిత్స పద్ధతులను వివరిస్తారని తెలిపారు. 20న లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ జరుగుతుందన్నారు. ఎపాసికాన్ -2017 పేరిట నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఏపీ మెడికల్ కౌన్సిల్ 6 సీఎంఈ క్రెడిట్ అవర్స్ కేటాయించినట్లు తెలిపారు. కౌన్సిల్ తరపున పరిశీలకులుగా డాక్టర్ పట్టాభిరామ్ హాజరౌతారని తెలిపారు. సదస్సు సైంటిఫిక్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ ధూళిపాళ్ల మురళీ మాట్లాడుతూ పొదిల ప్రసాద్ బ్లాక్‌లోని మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్లలో నిర్వహించే శస్త్రచికిత్సలను జింకానా ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు. 15 నుంచి 20 రకాల ఆపరేషన్లు ఈ లైవ్ వర్క్‌షాప్‌లో చేస్తామని చెప్పారు. జాతీయ స్థాయిలో ప్రసిద్ధులైన 55 మంది వైద్యనిపుణులు సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. 40 సైంటిఫిక్ పేపర్లతో పాటు 85 పోస్టర్ ప్రజెంటేషన్లు ఉంటాయన్నారు. ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జనరల్ సర్జన్ల రాష్ట్ర సదస్సుకు గుంటూరు ఆతిథ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డాక్టర్ టీ వాసుకిషోర్, డాక్టర్ అత్తోట సతీష్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ వివేక్, డాక్టర్ నరేష్‌కుమార్, డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.



సదస్సు వివరాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, ఇతర వైద్యనిపుణులు

29, 30 తేదీల్లో సీఆర్డీఏ ప్రజా వేదికలు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా అందులోని ప్రాధాన్య మౌలిక వసతుల కల్పనకు రుణం అందజేయనున్న ప్రపంచబ్యాంకు నిబంధనల మేరకు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన నివేదికలను సీఆర్డీయే వెబ్‌సైట్‌లో ప్రజా పరిశీలనార్ధం ఉంచినట్లు సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. అమరావతిలోని 10 ప్రాధాన్య రహదారులు, వరద నియంత్రణ పనులకు చెందిన పర్యావరణ, సామాజిక నిర్వహణ, పునరావాస విధాన నియమాలతో కూడిన ఈ నివేదికలను తమ అధికారిక వెబ్‌సైట్‌లో 'అమరావతి క్యాపిటల్ సిటీ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్' సెక్షన్ కింద ప్రజలు చూసేందుకు వీలుగా ఉంచినట్లు వివరించారు. పునరావాస కార్యాచరణ ప్రణాళిక, పర్యావరణ మదింపు, పర్యావరణ నిర్వహణ వంటి సబ్ ప్రాజెక్టుల నిబంధనలతో కూడిన నివేదికలను సైతం అదే వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రజలతో చర్చించేందుకు ఈ నెల 29న తుళ్లూరు, నీరుకొండల్లో, 30న అనంతవరం, వెంకటపాలెంలలో ప్రజావేదికలను నిర్వహించనున్నట్లు శ్రీధర్ తెలిపారు. పెద్దసంఖ్యలో రైతులు, ఇతర వర్గాల ప్రజలు పాల్గొని తమ సలహాలు, సూచనలను అందించాలని సీఆర్‌డీఏ కమిషనర్ కోరారు.

జీఎస్టీ సందేహాలను నివృత్తి చేయాలి



సమావేశంలో అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

బెంజిసర్కిల్: వస్తు సేవల పన్ను(జీఎస్టీ)పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వాణిజ్య పన్నుల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జీఎస్టీపై గ్రామ సభలు నిర్వహించాలన్నారు. జీఎస్టీతో చిన్న వ్యాపారస్తులకు నష్టపోతారంటూ అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. 20 లక్షల కరపత్రాలు ముద్రించి గ్రామస్థాయి నుంచి పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్లు వై.కిరణ్‌కుమార్, వి.రఘునాథ్, టెక్స్‌టైల్స్, ఫార్మాసుటికల్స్, ఎలక్ట్రికల్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆక్వాలో నిషేధిత మందుల వాడకాన్ని నియంత్రించాలి

ఆక్వాలో నిషేధిత మందుల వాడకాన్ని నియంత్రించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆక్వా జోన్స్, నిషేధిత మందుల వాడకం, పెండింగ్ అనుమతులపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఆక్వా రంగం రాష్ట్రంలో గణనీయమైన ప్రగతి సాధిస్తోందన్నారు. రెండేళ్లుగా జిల్లా నుంచి 11 వేల కోట్ల ఉత్పత్తులను ఎగుమతి చేసి స్థూల జాతీయోత్పత్తిలో 18 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు. జిల్లాలో నీటి లభ్యత, భూసారం ఆధారంగా వ్యవసాయానికి పనికిరాని భూములను గుర్తించి నివేదిక రూపొందించాలన్నారు. జిల్లాను నాలుగు జోన్లుగా విభజిస్తూ ఉప్పు, మంచినీటి చెరువుల్లో చేపల పెంపకానికి అనుకూలమైన భూముల వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్‌డీవో ఎం.వేణుగోపాలరెడ్డి, మత్స్యశాఖ జేడీ యాకూల్ భాషా, డిప్యూటీ డైరెక్టరు శ్రీహరి, అసిస్టెంట్ డైరెక్టరు పి. సురేష్, స్టేట్ ఫిషరీస్ ఎడ్వజరీ ఎం. సీతారామరాజు, ఆక్వా రైతు సత్యనారాయణ, పర్యావరణ వేత్త జి. నరసింహారావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు జిల్లా జట్లు ఎంపిక

లబ్బీపేట స్పోర్ట్స్: వైఎస్సార్ కడప జిల్లాలో ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌కు జిల్లా బాలబాలికల జట్లను జిల్లా కార్యదర్శి ఎ.రాఘవేంద్రరావు బుధవారం ప్రకటించారు. జట్లను ఆంధ్రా లయోలా కళాశాలలో ఎంపిక చేశామన్నారు. జట్లకు కోచ్‌గా డి.వి.వి. వినాయక్‌ప్రసాద్, మేనేజర్‌గా పీడీ జి.గురునాథం వ్యవహరిస్తారన్నారు.

అండర్-14 బాలుర జట్టు: ఆయుష్‌రాజ్, ఎ.వెంకటేష్, వై.జశ్వంత్‌సాయి, ఎం.రవితేజ, ఆర్.ఎస్.శ్రీనివాస్, **బాలికల జట్టు:** ఇ.రితిక, ఎం.జ్యోతిక, ఎం.హారిక, త్రివేని, ఎస్.నాగధాత్రి, ఆర్.భాగ్యలక్ష్మి **అండర్-16 బాలుర జట్టు:** బి.భరత్, బి.దుర్గారావు, వి.కె.విశాల్, వి.ఆదిత్యసాయి, కె.గోపాలకృష్ణ, కె.వెంకట్రావు, ఆర్.వెంకటేష్, ఆర్‌వైబిఎస్ అంకారావు, సిహెచ్.దయావర్ధన్, టి.ఎల్.గురునాథం, పి.గోపి, ఎం.సాయి **బాలికల జట్టు**: మౌనిక, విజయలక్ష్మి, ఎం.బిందులత, ఎం.తేజశ్రీ, కె.సంగీత, ఎం.సాయి హర్షితా, బి.గాయత్రి, టి.లిఖితా, బి.సృజనా, ఎం.నాగమణి, యు.సుష్మా, ఎన్.థెరిస్సా, ఎం.అనూషా, పి.లోకేశ్వరమ్మ, జి.త్రివేణి, మేఘన **అండర్-10 బాలుర జట్టు:** ఎస్ఎస్‌వి రోహిత్, సిహెచ్.అశోక్‌కుమార్, నవీన్‌బాబు, జి.రవిచంద్, డి.వి.సుబ్బారెడ్డి, ఎ.మునీంద్రకుమార్, బి.గోపి, ఎం.పవన్‌కళ్యాణ్, డి.సాయికుషల్, డి.వికాస్, రహీమ్ భాజీ, జి.శివాజీ, పి.మురళీకృష్ణ, ఎం.నాగభూషణ్, కె.కిషోర్, ఎ.ఏడుకొండలు, డి.శ్రీకాంత్, అర్జున్, బి.రాహుల్‌కుమార్ ఎంపికయ్యారు.

బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడిగా వెంకటనారాయణ

ఆంధ్రజ్యోతి, విజయవాడ: బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడిగా స్వర్ణ వెంకటనారాయణ ఎన్నికయ్యారు. గవర్నరుపేటలోని సొసైటీ హాల్లో బుధవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2017-2018 వార్షిక కాలానికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా టి.మనోహరనాయుడు (విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్), కార్యదర్శిగా కె.లక్ష్మయ్య (ప్రజాశక్తి బుక్‌హౌస్), సహాయ కార్యదర్శిగా ఐఎన్‌వి సంతోష్‌చక్రవర్తి(అక్షయ బుక్‌కార్నర్), కోశాధికారిగా కె.రవి (నవసాహితి బుక్‌హౌస్) ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బెల్లపు బాబ్జీ, ఎ.భాస్కరరావు, కెవి. చౌదరి, బి.రవికుమార్, ఎన్.రామ్‌ప్రసాద్, డి.తిరుమలేష్‌కుమార్, ఎం.విశ్వేశ్వరరావు, ఎన్.ఎస నాగిరెడ్డి, ఎ.రాము, ఎబిఎస్ సాయిరామ్, జి.రమేష్, కొల్లూరి జంపాకృష్ణ, కిషోర్‌లను ఎన్నుకున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంవీ నారాయణ, కె.శ్రీనివాస్, సలహాదారులుగా విక్రం రామస్వామి, ఎం.రామారావులను నియమించారు. నవ్యాంధ్రపుస్తక సంబరాల నిర్వహణకు వేరొక ఉపకమిటీకి గౌరవాధ్యక్షుడిగా డి.అశోక్‌కుమార్, సమన్వయకర్తగా ఎమెస్కో అధినేత డి.విజయకుమార్ వ్యవహరించనున్నారు.

గ్రూప్-1 పరీక్షలకు సర్వం సిద్ధం

● నేటి నుంచి ఆరు రోజుల పాటు..

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. జిల్లాలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఆరు రోజుల పాటు నిర్వహించనున్న పరీక్షల్లో 1359 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే పరీక్షలకు జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లు చేసింది. పరీక్షల నిర్వహణ నిమిత్తం ఇద్దరు లైజన్ అధికారులు, నలుగురు అసిస్టెంట్ లైజన్ అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా అధికారులు, అభ్యర్థులు పాటించాల్సిన అంశాలపై జిల్లా యంత్రాంగం కొన్ని సూచనలు చేసింది.

- అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి 9.45 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. తదుపరి వచ్చేవారికి అనుమతి ఉండదు.
- హాల్ టికెట్‌పై అభ్యర్థులు పాటించాల్సిన అన్ని విషయాలు పొందుపరిచారు. కాబట్టి అభ్యర్థులు ఆ సూచనలను తప్పనిసరిగా పాటించాల్సిందిగా సూచించారు.
- అభ్యర్థులు పరీక్ష పూర్తయ్యేదాకా తప్పనిసరిగా పరీక్ష కేంద్రంలోనే ఉండాలి. బయటకు వెళ్లకూడదు.
- అభ్యర్థులు ఎలాంటి సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తీసుకువెళ్లకూడదు.
- చీఫ్ సూపరిండెంట్స్ అందరూ పరీక్ష కేంద్రాల్లో కేంద్రం కోడ్, పరీక్ష సమయం, తదితర వివరాలతో కూడిన బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలి. పరీక్ష సమయంలో అభ్యర్థులకు కేటాయించిన రూంలు, హాల్ టికెట్ నెంబర్ల వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి.
- అభ్యర్థుల కోసం తాగునీటి సదుపాయం, టాయిలెట్స్, లైటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలి.
- లైజన్ అధికారులు పరీక్ష కేంద్రాలను ముందుగా తనిఖీ చేసి, సిటింగ్ ఏర్పాట్లు మొదలైనవి పరిశీలించాలి.
- జిల్లా వైద్య శాఖాధికారి అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రాథమిక చికిత్స కోసం సిబ్బందిని నియమించడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు.
- అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి పంపే ముందు హాల్ టికెట్స్, గుర్తింపు కార్డులు పరిశీలించాలి.

పరీక్ష తేదీ	పేపర్	సమయం
17.8.17(గురువారం)	జనరల్ ఇంగ్లీషు	10 గంటల నుంచి 1 వరకు
19.8.17(శనివారం)	పేపర్-1	10 గంటల నుంచి 1 వరకు
21.8.17(సోమవారం)	పేపర్-2	10 గంటల నుంచి 1 వరకు
23.8.17(బుధవారం)	పేపర్-3	10 గంటల నుంచి 1 వరకు
26.8.17(శనివారం)	పేపర్-4	10 గంటల నుంచి 1 వరకు
28.8.17(సోమవారం)	పేపర్-5	10 గంటల నుంచి 1 వరకు

ఆదినారాయణరెడ్డిని అరెస్ట్ చేయాలి

● మంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న దళిత సంఘాలు

విజయవాడ సెంట్రల్: దళితులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం అరెస్ట్ చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్ రాజు ఆధ్వర్యంలో బుధవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు నటరాజ్, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంఘం కార్యదర్శి బందెల కిరణ్‌రాజు, సాధన ఎడిటర్ దిలీప్‌కుమార్, ఏఐఏయుఎస్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు విఠల్ పాల్గొన్నారు.

మంత్రి పదవి నుంచి తొలగించాలి.. దళిత హక్కుల పోరాట సమితి

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి మండలి నుంచి తొలగించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేశారు దళితులను కించపరిచిన మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి వ్యాఖల్ని ఖండించిన ఏపీసీసీ

దళితులపై వివాదస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఏపీ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి వినయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మంత్రి మాటలు సరికావని, మంత్రి హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు.

దళితులకు క్షమాపణ చెప్పాలి: సీపీఎం

మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై సిఎం స్పందించలేదన్నారు. మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దళిత సంఘాలు

కేసు నమోదు చేయాలి: బీఎస్పీ

విజయవాడ: మంత్రి పదవి నుంచి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరిచే విధంగా మాట్లాడారన్నారు. వారికి చదువు రాదు, శుభ్రంగా ఉండరు వంటి వ్యాఖ్యలు చేశారన్నారు. గతంలో సీఎం చంద్రబాబు కూడా దళితులుగా పుట్టాలని ఎవరు అనుకోరంటూ చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు మంత్రివర్గంలోని కొందరు మాట్లాడుతున్నారన్నారు.

అర్చకులకు బయోమెట్రిక్ తొలగించాలి

● దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ అనురాధకు వినతిపత్రం అందజేసిన రాష్ట్ర అర్చక సమాఖ్య

గొల్లపూడి: దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులకు బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలంటూ ఏపీ అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనురాధను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ దేవస్థానాల్లో పని చేస్తున్న అర్చకులకు బయోమెట్రిక్ విధానం అమలు చేయాలంటూ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. అర్చకులు విధులు నిర్వహించడానికి నిర్ణీత సమయమంటూ ఉండదని, భక్తుల రద్దీని బట్టీ సేవలందిస్తామని తెలిపారు. పర్వదినాలు అనగా కార్తీకమాసం, శరన్నవరాత్రులు, బ్రహ్మోత్సవాల సమయంలో కనీసం 18 గంటలకు పైగా పని చేయవల్సివస్తుందన్నారు. బయోమెట్రిక్ విధానం వల్ల అర్చకులు ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఆమె సమస్యను అర్థం చేసుకున్నారని సానుకూలంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కొందరు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు....

రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పూర్వ వైభవం తీసుకొస్తుంటే కొందరు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఏపీ అర్చక సమైక్య సభ్యులు తెలిపారు. అర్చకులకు నెలకు రూ.పది వేలు ఇవ్వడానికి కమిషనర్ అనురాధ నిర్ణయం తీసుకొన్నారని, ఇప్పటికే కొంత మందికి రూ.10 వేలు అందిస్తున్నారని తెలిపారు. అయితే కొంత మంది అర్చకులకు జీతాలు ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారని, జీతాలు రాని అర్చకులకు జీతాలు ఇవ్వనున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకంఠం నందీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరి కె.వి.ఎస్.ఆర్.ఆచార్యులు, ఉపాధ్యక్షుడు కళ్లెపల్లి ఫణికుమార్, ఎం.శేషాచార్యులు, ప్రధాన కార్యదర్శి అగ్నిహోత్రం ఆత్రేయబాబు, ఫణి గోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల లక్ష్మినరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

భలే ఛాన్స్..

- ఆక్రమణ భూముల క్రమబద్ధీకరణకు చర్యలు
- వందగజాల ప్రభుత్వ భూమి ఉచితం
- జిల్లాలో 50 వేల మంది లక్ష్యం
- సీఎం చేతుల మీదుగా పట్టాలు పంపిణీకి ఏర్పాట్లు
- మండలాల వారీగా జాబితాల సేకరణ

ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం : ప్రభుత్వ, పోరంబోకు భూముల్లో నివాసాలుంటూ ఇబ్బందులు పడుతున్న వారికి ఇకపై మంచి రోజులు రానున్నాయి. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ, పోరంబోకు భూములను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం జీవోలు జారీ చేయగా, ఆ ప్రక్రియ అమలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లాలో 50 వేల మందికి పట్టాలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో అధికారులున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండలాల వారీ ఆక్రమణదారుల జాబితాలు సేకరిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈ ఏడాది మార్చిలో 135 జీవోను విడుదల చేయగా, దానికి అనుబంధంగా గత నెల 17న మరో జీవో 299 విడుదల చేసిన విషయం తెలిసిందే. 135 జీవో ప్రకారం మండలాల్లో ఆక్రమణల గుర్తింపు జరుగుతుంది. 299 జీవో ద్వారా మునిసిపాలిటీల్లో క్రమబద్ధీకరణ చేస్తారు.

50 వేల మంది లక్ష్యం...

క్రమబద్ధీకరణలో భాగంగా జిల్లాలో 50 వేల మందికి పట్టాలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో అధికారులు ఉన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు 547 దరఖాస్తులు వచ్చాయి. క్రమబద్ధీకరణకు అర్హులైన వారు తమ వివరాలతో మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించాలి. ఈ ప్రక్రియ ఇప్పటికే మండలాల్లో ప్రారంభం కాగా, మునిసిపాలిటీల్లో కసరత్తు జరుగుతోంది.

2014కు ముందున్న ఆక్రమణలే...

క్రమబద్ధీకరణకు సిద్ధమైన ప్రభుత్వం దాన్ని అమలుజేసేందుకు నియమనిబంధనలు జీవోలో సూచించింది. దానిపై స్పష్టమైన సూచనలు విడుదల కావాల్సి ఉంది. మార్చిలో జారీ చేసిన జీవో ప్రకారం ఆక్రమణదారులు 2014 జనవరి ఒకటో తేదీకి ముందు నుంచి ఆయా భూములు తమ ఆధీనంలో ఉన్నట్టు ధృవీకరించాలి. ఆ భూముల్లో నివాసం ఉండే వారంతా దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) జీవిస్తున్న వారై ఉండాలి. అలాంటి వారికి భూములను క్రమబద్ధీకరిస్తూ పట్టాలు పంపిణీ చేస్తారు. ఈ నిబంధనలతోపాటు భూములకు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకుండా ఉండాలి. ఇందుకు సంబంధించిన అనుమతులను మండల స్థాయిలో తహసీల్దార్లు, మునిసిపాలిటీల్లో కమిషనర్లు ధ్రువీకరించాలి. ఎలాంటి అభ్యంతరాలున్నా ఆ భూములను క్రమబద్ధీకరించే అవకాశం లేదు.

ఇందుకోసం కొన్ని నిర్ణీత అంశాలు పరిగణలోకి తీసుకున్నారు. పార్కు భూములు, రోడ్డు పోరంబోకులు, కాల్వగట్లు, అధికవిస్తీర్ణంలోని ఖాళీ భూములను క్రమబద్ధీకరణ నుంచి మినహాయించారు.

రైతు సేవలో సహకార సంఘాలదే అగ్రస్థానం

● రూ.900 కోట్లు రుణ పరపతి లక్ష్యం ● ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని

నున్న (విజయవాడ రూరల్) : రైతులకు అందుబాటులో ఉండేది సహకార బ్యాంకులేనని ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. సహకార బ్యాంకులు సేవలందించడంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో, జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలవడమే నిదర్శనమన్నారు. విజయవాడ రూరల్ మండలంలో ప్రధాన గ్రామమైన నున్నలో రూ.1.05 కోట్లతో నిర్మించనున్న గోదాము, రైతు శిక్షణా కేంద్ర భవనాలకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నున్న సొసైటీ అధ్యక్షుడు పోలారెడ్డి సాంబిరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో ఆప్కాబ్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో రూ.900 కోట్ల రుణ పరపతి రైతులకు అందించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. రైతు మిత్ర ఎస్‌హెచ్‌జి గ్రూపులకు ఇప్పటికే రూ.350 కోట్లు రుణాలు అందించామన్నారు. కార్యక్రమంలోరూరల్ జడ్పీటీసీ సభ్యురాలు కందిమళ్ల అంజనీ కుమారి, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, కేడీసీసీ వైస్ చైర్మన్ వి.రాంబాబు, సీఈవో సుబ్రహ్మణ్యం, బ్యాంకు డైరెక్టర్లు పుండరీక వరదవర్మ, కరుణాకర్, మాజీ ఎంపీపీ వై.నాగిరెడ్డి, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి పి.సాంబిరెడ్డి పాల్గొన్నారు.


నున్నలో సహకార గోదాము నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఆప్కాబ్ చైర్మన్ వెంకటేశ్వరరావు

ఆప్కాబ్ టర్నోవర్ రూ.10 కోట్లు

వీరులపాడు : ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలు కలిసి ఉన్నప్పుడు అప్కాబ్ టర్నోవర్ రూ.14వేల కోట్లు ఉంటే విడిపోయిన తరువాత రాష్ట్రంలో 10,700 కోటక్లు తీసుకెళ్లినట్లు చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వీరులపాడు మండలం చౌటపల్లిలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 2015 ఏప్రిల్‌లో తెలంగాణ నుంచి ఆప్కాబ్ విడిపోయిందని పేర్కొన్నారు. అప్పట్లో రెండు బ్రాంచ్‌లు మాత్రమే ఉండగా 15 బ్రాంచ్‌ల కోసం ఆర్‌బీఐకు దరఖాస్తు చేశామనీ, ఆ మేరకు అన్ని శాఖలకు అనుమతి ఇచ్చిందన్నారు. ప్రస్థుతం దేశంలో అప్కాబ్ మొదటి స్థానంలో ఉందని, నికర లాభం 108 కోట్లకు చేరుకుందన్నారు.

వ్యాపారాన్ని విస్తృత పరిచేందుకు కో ఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీలతోపాటు గృహ నిర్మాణాలకు 9శాతం, వాహన రుణాలకు 9.5 శాతం వడ్డీతో రుణాలందిస్తున్నామన్నారు. గతంలో అప్కాబ్ అంటే డీసీబీలకు రుణాలు ఇవ్వడానికి ఉండేదని, ప్రస్తుతం ఆలాకాక వ్యాపార రంగాన్ని విస్తృత పరిచామన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ గంధం చంద్రుడు

కొల్లేరు అనధికార చేపల వేటపై కఠిన చర్యలు

● కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : కొల్లేరు అభయారణ్యంలో అనధికార చేపల వేట కొనసాగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. కొల్లేరులో అనధికార చెరువుల నిర్వాహణపై అందిన పిర్యాదులపై క్యాంపు కార్యాలయంలో బుధవారం అటవీశాఖ వైల్డ్ లైఫ్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదో కాంటూర్ లోపల అక్రమ చెరువుల నిర్మాణాలు, చేపల సాగు, పక్షుల వేట జరగకుండా అటవీశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలన్నారు. కొల్లేరు సరస్సుకు సంబంధించిన ఫిర్యాదులపై సమగ్ర పరిశీలన చేసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. అటవీ, మత్స్యశాఖ, పోలీసు అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేసి రెండు రోజుల్లో నివేదికలు అందజేయాలన్నారు. కొల్లేరు అభయారణ్యంపై అక్రమ చేపల వేట సాగించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో ఎం.వేణుగోపాల్‌రెడ్డి, మత్స్యశాఖ జేడీ యాకూబ్, అటవీ శాఖ డీఎఫ్‌వో వి.సాయిబాబా, పర్యావరణ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్, పోలీస్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.


ఉల్లిపాలెం-భవానిపురం బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్

ఉల్లిపాలెం-భవానీపురం బ్రిడ్జి ప్రారంభం అక్టోబర్‌లో

● సీఎం చంద్రబాబు రాక

కోడూరు : ఉల్లిపాలెం-భవానీపురం బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబర్‌లో దివిసీమకు రానున్నట్లు ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. జాతీయ విపత్తు నివారణ సంస్థ రూ.77.50 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఉల్లిపాలెం - భవానీపురం బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ దివిసీమ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా పనిచేస్తానని, నాగాయలంక మండలం ఎదురుమొండి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జిలు పూర్తయితే దివిసీమ వాసుల చిరకాల కోరిక నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఆయన వెంట దివి రోటరీక్లబ్ అధ్యక్షుడు ప్రభుదాసు, ఎంపీపీ మాచర్ల భీమయ్య, మాజీ ఎంపీపీ భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు బడే వీరబాబు, జి.మురళీకృష్ణ, వెంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పద్మావతి వరప్రసాద్, డీఎస్పీ ఖాదర్‌బాషా ఉన్నారు.

మెట్రో రైల్ కన్సల్టెంట్‌గా యూఎంటీసీఎల్

● కేంద్రం పాత ఆదేశాలకు రాష్ట్రం జీవో

ఆంధ్రజ్యోతి, వియవాడ : మెట్రో రైల్ ప్రాజెక్టుకు అనుబంధంగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (ఐపీటీ), నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ (ఎన్ఎంటీ) డీపీఆర్ రూపకల్పనకు కన్సల్టెంట్‌గా నియమించిన అర్బన్ మాస్ ట్రాన్సిస్ట్ కంపెనీ లిమిటెడ్ (యూఎంటీసీఎల్)కు అధీకృత ఆదేశాలు ఇవ్వడంలో జరిగిన జాప్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సరిచేసింది. ప్రత్యేకంగా జీవోఆర్‌టీ 572ను జారీ చేసి ఆ సంస్థకు చెల్లింపులు జరిపే విషయంలో ఉన్న అడ్డంకులు తొలగించింది.

నగరంలో మెట్రో రైల్ ప్రాజెక్టులో భాగంగా ఏలూరు, ఎంజీ రోడ్డు కారిడార్లను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్లలో మెట్రోస్టేషన్లకు వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులను చేరవేయడానికి ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (ఐపీటీ) ప్లాన్‌ను రూపొందించడానికి, 500 మీటర్ల పరిధిలో నడక, సైక్లింగ్ విధానాల్లో మెట్రోస్టేషన్లకు చేరుకోవడానికి తగిన నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ (ఎన్ఎంటీ) ప్లాన్ రూపకల్పనకు కన్సల్టెంట్‌గా యూఎంటీసీఎల్‌ను కేంద్రం నియమించింది. యూఎంటీసీఎల్ వాటికి సంబంధించిన డీపీఆర్‌లు పూర్తి చేసింది. కన్సల్టెంట్‌గా నియమించిన కేంద్రం చర్యలను రాష్ట్రం ఆమోదించాల్సి ఉంది. అందుకు ప్రత్యేకంగా జీవో ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈ క్రమంలో మెట్రో రైల్ ప్రాజెక్టు అంశం మీమాంసలో పడింది. రాష్ట్రం ప్రత్యామ్నాయ రవాణా వ్యవస్థలపై దృష్టి సారించింది. మెట్రోస్థానంలో లైట్ రైల్ వైపు ఆసక్తి చూపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నియామకాన్ని ఆమోదిస్తూ రాష్ట్రం తరపున బుధవారం జీవో జారీ చేసి చెల్లింపులకు మార్గం సుగమం చేసింది. లైట్ రైల్ ప్రాజెక్టుకు ఇదే విధమైన సర్వే నిర్వహించాలి. సర్వేకు కేంద్రం ఆమోద ముద్ర వేయాలి.

దసరా ఉత్సవాల్లో భక్తులు వేచి ఉండేందుకు మహామండపంలో ఏర్పాట్లు

● దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక వాహనం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం రానున్న దసరా ఉత్సవాల నిర్వాహణ ఏర్పాట్లలో నిమగ్నమయింది. మరో 35 రోజుల్లో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వాటికి తెలుగు రాష్ట్రాల నుంచే కాక, ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు కూడా అధిక సంఖ్యలో వస్తారు. అందుకోసం దేవస్థానం మహామండపంలోని 3, 4 అంతస్థుల్లో ఏర్పాట్లు చేస్తోంది. చంటి బిడ్డల తల్లులు, వృద్ధులు వేచి ఉండేందుకు అవకాశం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవంగా అమ్మవారి దర్శనం అనంతరం కొండమీద వేచి ఉండే అవకాశం లేదు. వృద్ధులు, దివ్యాంగులకు ఈసారి ప్రత్యేకంగా వాహనాన్ని కేటాయించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల్లో నిర్వహించే నగరోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త టెక్నాలజీ వినియోగించుకునేందుకు దేవస్థానం ఆలోచన చేస్తోంది.

దేవస్థానంలో పాతభవనాలను పడగొట్టిన ప్రాంతంలో హోమశాల, ఇతరత్రా అవసరమైన నిర్మాణాలు చేపట్టాలని చూస్తున్నారు. దీంతోపాటు షాపుల నిర్మాణం చేయాలని కూడా ఆలోచన చేస్తున్నారు. దేవస్థానం వ్యవసాయ భూముల్లో ఆదాయం వచ్చే పంటలు వేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పిల్లల ఆటల ప్రపంచం

పిల్లలది ఓ ప్రత్యేక ప్రపంచం. ఆ ప్రపంచంలోకి పెద్దవాళ్ల ప్రవేశాన్ని అంతగా ఇష్టపడరు. తోడుగా అక్కచెల్లెళ్లనో, అన్నదమ్ముల్నో, స్నేహితుల్నో, చుట్టుపక్కల పిల్లల్నో పోగేసుకుని ఆడటానికి ఇష్టపడతారు. వెనకటి రోజుల్లో ఇళ్లు రకరకాల గదులు, వరండాలతో సువిశాలంగా ఉండేవి. పిల్లలు ఏదో మూలకు చేరి ఆడుకునేవారు. లేకుంటే పెరట్లోని చెట్లో, వంట పాకలో, పశువుల పాకలనో ఆటస్థలాలుగా మలచుకునేవారు. నేటి తరం పిల్లలకు అలాంటి అవకాశమే ఉండటం లేదు. ఇంటిలోనే ఆడుకోవాలి. పల్లెల్లో సైతం అలాంటి వాతావరణమే ఉంటోంది. ఈ క్రమంలోనే నగరంలోని కొంత మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అలనాటి ఆటలు అనుభవంలోకి వచ్చేలా ఇంటిలోనే ఏర్పాట్లు చేస్తున్నారు. వారి అభిరుచిని దృష్టిలో ఉంచుకుని నగరంలోని కొన్ని దుకాణాల్లో ప్లేటెంట్స్‌ను వైవిధ్యభరితంగా అందుబాటులోకి తెస్తున్నారు. కొత్త బొమ్మలు, పజిల్స్, కథల పుస్తకాలు, కామిక్ స్టోరీలు.. ఇలా ఎన్ని కొనిచ్చినా ఇంకా ఏదో కావాలని మారాం చేసే పిల్లలకు సరికొత్త ప్లేటెంట్స్ తెగనచ్చేశాయి. హద్దుల్లేని వారి సంతోషం చూసి పేరెంట్స్ తెగ మురిసిపోతున్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

● ఆటల పందిళ్లు వచ్చేశాయి. ● దాగుడుమూతలు, దొంగా పోలీస్ వాటిలోనే... ● బుడతల ప్రైవసీకి వేదికలుగా ప్లేటెంట్స్ ● ఆటాడుకుందాం రా. ● స్నేహితులకు సాదరంగా ఆహ్వానం ● చిన్నారులకు కావాల్సినంత వినోదం, వికాసం

● ఆటల పందిళ్లతో ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు దూరం

ఇంటా బయటా కూడా ప్లేటెంట్లలో హాయిగా ఆడుకోగలగడం సౌకర్యంగా ఉంటుంది. ఆటల పందిళ్లు వారి ఆటలకు హద్దులే కానీ, ఆనందానికి కాదు. వాటిని కొనివ్వడం వలన చిన్నారులు స్నేహితులను తమ చిన్న సామ్రాజ్యంలోకి సాదరంగా ఆహ్వానిస్తూ ఆడుకుంటున్నారు. ప్లేటెంట్లు అందుబాటులోకి వచ్చిన చోట పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు దూరంగా ఉంటున్నట్లు కొందరి అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రైవసీ కోరుకునే గడుగ్గాయిలు మాత్రం ఆటలకే కాకుండా పడుకోవడానికి, చదువులకు, పెయింటింగ్, ఇతర హాబీలకు కూడా వాటినే వాడుతున్నారు. అలిగితే ఇవే వారి అలకపాన్పులవుతున్నాయి.







● ఆడుకుని మడత పెట్టేసుకునే సౌలభ్యం

ఆకర్షణీయమైన రంగుల్లో వైవిధ్యభరితమైన డిజైన్లలో ప్లేటెంట్‌లు రెడీమేడ్ మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వీటిని ఎలా మడవాలి? ఎలా తెరవాలి? అనే విషయాలన్నీ వాటితో పాటు వచ్చే యూజర్స్ మాన్యువల్‌లో ఉంటాయి. కాటన్ కాన్వాస్, పాలియెస్టర్ టఫీటా... వంటి రకరకాల మెటీరియల్స్‌లో అవి లభిస్తున్నాయి. పిల్లలే స్వయంగా టెంట్ వేసుకునే సౌలభ్యమూ ఉంటుంది. మరీ చిన్న పిల్లలైతే పెద్దల సాయంతో వేసుకోవచ్చు. రాడ్‌లు, కట్టెలు, తాళ్లూ, క్లాత్‌లు అన్నీ ఒకే ప్యాకెట్‌లో వస్తాయి. ఎలా వేయాలో క్యాటలాగ్‌లో పొందుపరుస్తారు. అవసరమైనప్పుడు వేసుకుని తరువాత మళ్లీ మడతపెట్టేయవచ్చు.

● బెడ్‌రూమ్‌లకు అందం

ప్లేటెంట్లలో బోలెడు రకాలున్నాయి. పెంకుటింటినో, ఓ పెద్ద భవంతినో, రాజభవనాన్నో, రాణిగారి అంతఃపురాన్నో, పొదరింటినో తలపించేవి కొన్నయితే, కెఫేలు, హోటళ్లలా ఉండేవి మరికొన్ని. రైలు, కారు, బస్సు.. వంటి వాహనాలు, జంతువుల ఆకారాల్లో ఉండేవి ఇంకొన్ని మొత్తమ్మీద పిల్లలు మెచ్చేవిగానే ఉంటున్నాయి. దాగుడుమూతలు ఆడుకునేందుకు వీలుగా పొడవాటి పైప్‌లైన్ల మాదిరిగానూ కొన్ని టెంట్‌లు ఉంటున్నాయి. వీటిని ఇంటిలోనే కాదు ఆరుబయట స్థలం ఉన్నవాళ్లు లాన్‌ల్లోనూ వేసుకోవచ్చు. లేదంటే ఏ పార్క్‌కో వెళ్లినప్పుడు అక్కడ వాళ్లు హాయిగా ఆడుకునేందుకు వెంట తీసుకెళ్లవచ్చు. కాస్త పెద్ద పిల్లల కోసం వాళ్ల బెడ్‌రూమ్‌లోనే శాశ్వతంగా ఉండేలా మందపాటి క్లాత్ టెంట్‌ను కూడా ఏర్పాటు చేయవచ్చు. దీనివల్ల గదికో వినూత్నమైన లుక్ కూడా వస్తుంది. ఎంత పెద్దవాళ్లయినా ఒక్కో సందర్భంలో టెంట్‌ల్లో గడపడమంటే భలే సరదాగా ఉంటుంది. పిల్లల సంగతి ఇక చెప్పక్కర్లేదు. పిల్లల పుట్టిన రోజులకు ఇచ్చేందుకు ప్లేటెంట్‌లు చక్కని బహుమతులుగా మారుతున్నాయి. పైగా వాటిలో ఆడే చిన్ననాటి ఆటలన్నీ చిరు మనస్సుల్లో ఎప్పటికీ మధురస్మృతులుగానే మిగిలిపోతాయి మరి..!

ప్రతి మొక్క ప్రత్యేకం

● రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో ఆకట్టుకుంటున్న ఉద్యాన ఉత్పత్తులు



ఒక్క చిన్న మొక్క రూ.35 వేలు, ల్యాండ్ స్కేపింగ్‌కు ఉపకరించే రెడీమేడ్ వృక్షం రూ.40వేలు, ఆకర్షణ మొక్కలైతే రూ.20వేల పైమాటే, లక్కీ ప్లాంట్‌లు రూ.15 వేలకు పైగానే ఉన్నాయి. చిట్టి మహావృక్షాలుగా పిలువబడే బోన్సాయి మొక్క రూ.10వేలకు పైగానే ఉంది. ఇవి నమూనా మాత్రమే. ఇంకా ఆకర్షణీమైన మొక్కలు, పూల వనాలు చాలానే ఎక్స్‌పోలో కొలువుదీరాయి. నేలతల్లిని నమ్ముకుని సిరులు పండించిన ఆదర్శరైతుల అనుభవాలు ఎక్స్‌పోలో ప్రదర్శితమై అందరిలోనూ స్ఫూర్తిని నింపాయి. పుడమితల్లి పరవశించేలా పుష్పాలు, ఇతర అలంకరణ మొక్కల స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఎక్స్‌పోను వీక్షించడానికి సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆయా స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన మొక్కలు, పూల కుండీల వద్ద సందర్శకులు సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. కడియపు లంక నర్సరీ పూల మొక్కలు అదరహో అనిపించాయి. అమృతకుమారి ప్రదర్శించిన బోన్సాయ్ మొక్కల అందాలు కట్టిపడేశాయి. గోఆధారిత సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్, ఏపీ రైతు సాధికారిత సంస్థ ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయ ప్రదర్శన పచ్చదనపు సిరులను కళ్లకు కట్టాయి. మైక్రో ఇరిగేషన్‌లో భాగంగా డ్రిప్, స్ప్రింక్లర్‌లతో వివిధ రకాల పంటలకు తడులు ఇచ్చే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ యాంత్రీకరణకు అవసరమైన సకల ఉత్పత్తులు ప్రదర్శనలో కొలువుదీరాయి. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు విచ్చేసిన రైతులు, శాస్త్రవేత్తలు, నిపుణులు ఆంధ్రజ్యోతితో తమ అనుభవాలు పంచుకున్నారు. వారేమన్నారంటే...

ఏటా కొత్త రకాలు సృష్టిస్తుంటాం.



పల్ల వెంకటేష్, ఎస్.ఎస్.ఎన్ గ్రీన్స్, కడియపులంక

మా తాత వెంకన్న వికలాంగుడు. ఆయనే ఈ నర్సరీ స్థాపించారు. నర్సరీ పర్యవేక్షణకు నేనే బయోటెక్నాలజీలో బీటెక్ చేశాను. అలంకరణ మొక్కలకు యూరోప్‌లో మంచి మార్కెట్ ఉంది. ఢిల్లీ, ముంబయి, చెన్నైలలో సంపన్నులు మా వద్దకు వచ్చి మొక్కలు తీసుకువెళ్తుంటారు.

పసిపిల్లల మాదిరి చూసుకోవాలి



పి.విజయలక్ష్మి, ఆదర్శ ఉద్యానరైతు, అనంతపురం

40 ఏళ్లుగా పండ్ల తోటలు వేస్తున్నాను. జాతీయ స్థాయిలో ఉత్తమ ఉద్యాన రైతుగా పురస్కారాలు పొందాను. పండ్ల తోటలను పసిపిల్లల కన్నా మిన్నగా చూసుకుంటే అవి ఆర్థికంగా ఆదుకుంటాయి. పీజీ చేశాను. ఎన్నో ఉద్యోగావకాశాలు వచ్చాయి. పండ్ల తోటలపై మమకారంతో ఆ వైపు చూడలేదు.

ప్రపంచ వ్యవసాయంలో సేంద్రీయం వాటా ఒక్క శాతమే



డాక్టర్ పి.వి.ఎస్.ఎం.గౌరి, అపెడా పూర్వ సలహాదారు

ప్రపంచ వ్యవసాయ భూమిలో కేవలం ఒక్క శాతం మాత్రమే సేంద్రీయ భూమి ఉంది. సేంద్రీయ వ్యవసాయంలో సహజ పురుగుమందులు, సేంద్రియ ఎరువులు వాడి మంచి దిగుబడులు సాధించవచ్చు.

గుర్తింపు పొందడం ఇలా..



నారాయణ్ ఉపాధ్యాయ్, సేంద్రీయ వ్యవసాయం ధ్రువీకరణ నిపుణుడు

దేశంలో 26 అక్రెడిటెడ్ ఏజెన్సీలు మాత్రమే సేంద్రీయ వ్యవసాయానికి గుర్తింపు ఇస్తాయి. మినిస్ట్రీ ఆఫ్ ఫార్మర్స్ అండ్ ఇండస్ట్రీ రూపొందించిన ఫార్మ్‌సెంట్ సాఫ్ట్‌వేర్ ద్వారా సర్టిఫికేషన్ పొందవచ్చు. సేంద్రీయ వ్యవసాయంలో అనుసరించే వ్యవసాయ ప్రణాళిక, వాడే పదార్థాలు, దరఖాస్తులో పొందుపర్చాల్సి ఉంటుంది.

వచ్చే ఏడాది విదేశాలకు ఎగుమతి చేస్తాం



ఎ.పద్మ, కొత్తూరు తాడేపల్లి, ఉద్యాన రైతు.

ఇంటి పక్కనే మాకు మూడు ఎకరాల తోట ఉంది. అన్ని రకాల కూరగాయలు, పండ్లు, పూలను సేంద్రీయ పద్ధతుల్లోనే పండిస్తాము. మా తోటలో పండే మామిడి కాయలు స్థానికంగానే అమ్ముడవుతాయి. విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం రావాలంటే సేంద్రీయ సాగుకు ధ్రువీకరణ తీసుకోవాలని ఎక్స్‌పోకు వచ్చా.

రైతులకు మార్కెట్‌కు అనుసంధానం



ఎస్.బిందు, సేంద్రీయ వ్యవసాయ రంగ నిపుణురాలు

ఒక రైతు తన ఉత్పత్తులను విదేశీ మార్కెట్‌లకు ఎగుమతి చేయాలనుకుంటే సేంద్రీయ సర్టిఫికెట్ తప్పనిసరి. నేల సారవంతతకు, పోషక నిర్వహణకు జీవ పదార్థాలనే వాడాలి. ఎక్స్‌పోతో రైతులకు మార్కెట్‌కు అనుసంధానం ఏర్పడింది.

లక్కీ ప్లాంట్‌లకు మంచి డిమాండ్ ఉంది.



జరీనా అఫ్జల్, హార్టీకల్చరిస్ట్, మైరోగార్డెన్స్, సహ వ్యవస్థాపకురాలు

జేడ్, లక్కీ ప్లాంట్‌లు మా ఫార్మ్‌లో పెంచుతాము. డాలర్‌ప్లాంట్, ఫికస్ బోన్సాయి, మూన్ లాక్టస్ మా ఉత్పత్తుల్లో ప్రధానమైనవి. పాశ్చాత్య దేశాల్లో ఈ తరహా మొక్కలకు డిమాండ్ ఉంది. ఇంటికి అందంతో పాటు వాతావరణాన్ని మెరుగుపర్చడంలో ఇవి తోడ్పడతాయి.

శిల్పారామం, హైటెక్ సిటీ తొలి అందాలు మావే



డి.రాజ్‌కుమార్, రాజ్‌కమార్ నర్సరీ, కడియపులంక

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ ల్యాండ్ స్కేపింగ్‌లో నా మొక్కలు వినియోగించారు. పర్యావరణానికి మేలు చేసే మొక్కల పెంపకంపై ఆసక్తితో ఈ రంగంలోకి వచ్చాను. హైదరాబాద్ శిల్పారామం, హైటెక్ సిటీలకు ల్యాండ్ స్కేపింగ్ మేమే చేశాం.



నేలకు జీవకళ తీసుకువద్దాం

● రాష్ట్రస్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో వక్తల ఉద్ఘాటన

చేవ తగ్గిన నేలకు జీవకళ తీసుకువద్దామంటూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖాధికారులు, రైతులు ప్రతిన పూనారు. రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో భాగంగా బుధవారం సేంద్రీయ వ్యవసాయం, నర్సరీల పెంపకంపై పలు సదస్సులు నిర్వహించరు. రాష్ట్ర ఉద్యానవన శాఖ, సీఐఐ, ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ ఆఫ్ ఆర్గానిక్ అగ్రికల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ వ్యవసాయం, నర్సరీ ఎక్స్‌పో రైతులు, వినియోగదారులను అమితంగా ఆకట్టుకుంటోంది. సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతులు, నర్సరీల నిర్వాహకులతో బయ్యర్స్, సెల్లర్స్ మీట్ నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత టెర్రాగ్రీన్స్, ఫాలో, యూనికార్న్, ఆర్గానిక్ స్టాట్‌సి, బిగ్ బాస్కెట్, సుసాఅగ్రి సంస్థల ప్రతినిధులు రైతులతో చర్చలు జరిపారు. గ్రీన్ హౌస్ షేడ్ నెట్ టెక్నాలజీపై ఉద్యాన వన శాస్త్రవేత్త ఎం.రవీంద్ర బాబు అవగాహన కల్పించారు. నర్సరీలపై నిర్వహించిన సదస్సులో అపెడా డీజీఎం టి.సుదాకర్, వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.ఎస్.కె.రెడ్డి, ఎన్.ఐ.పి.హెచ్.ఎం (పెస్ట్ సర్వైలెన్స్) అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎల్లాగౌడ్, అంబాజీపేట పి.ఐ.పథ్ శాస్త్రవేత్త డాక్టర్ స్నేహలతారాణి, ఎన్.హెచ్.బి. డిప్యూటీ డైరెక్టర్ ఎస్.హెచ్. లక్ష్మణ్‌సింగ్, నెటాఫర్మ్ అగ్రానమిస్ట్ సుబ్బారావు, వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ జె.దిలీప్‌బాబు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సును ఉద్యాన వన శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.ఎస్.ధర్మజ సమన్వయం చేశారు. మరో సదస్సులో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు ముందుగానే ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ఐఐఓఏఏ) ప్రతినిధులు ప్రసంగించారు. అపెడా పూర్వ సలహాదారు డాక్టర్ పి.వి.ఎస్.ఎం.గౌరి, నిపుణుడు పురుషోత్తం, ఉద్యాన వన శాఖ రాష్ట్ర కమిషనర్ చిరంజీవిచౌదరి, సీఐఐ ఏపీ హెడ్, డైరెక్టర్ ఎస్.జ్యోతికుమార్, ఐసిసిఓఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనన్ పలు సూచనలు చేశారు. ఎక్స్‌పో కన్వీనర్ సీఐఐ విజయవాడ రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, ఎక్స్‌పో కో కన్వీనర్ ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పావులూరి విజయలక్ష్మి, హార్టీకల్చర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.హనుమంతరావు, విజయవాడ ఏడీహెచ్ వి.సుజాత, ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ కృష్ణాజిల్లా పి.డి రవికుమార్ తదితరులు ఎక్స్‌పోను పర్యవేక్షించారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్/మొగల్రాజపురం

బాలిక అదృశ్యంపై కేసు

గుడివాడటౌన్: బాలిక అదృశ్యంపై ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, తిరుపతికి చెందిన మద్దె రమణప్ప కుమార్తె మద్దె రమణరీచ్ విజయవాడలోని ఎయిమ్స్ సూపర్ సిస్టు క్యాంపస్‌లో బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతూ ఆ కళాశాల హాస్టల్‌లోనే ఉంటోంది. ఈ క్రమంలో ఈ నెల 13 నుంచి 15 వరకు సెలవులు కావడంతో ఔటింగ్‌కు గుడివాడలో ఉంటున్న సహ విద్యార్థిని సౌమ్య ఇంటికి వచ్చింది. 14వ తేదీన స్నేహితురాళ్ళిద్దరూ ఎన్టీఆర్ స్టేడియంకు వెళ్లగా మంచినీళ్లు తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లిన రమణరీచ్ తిరిగి రాకపోవడంతో సౌమ్య తన తండ్రితో పాటు గాలించినా కనిపించలేదు. దీంతో ఫోన్ ద్వారా తిరుపతిలో ఉంటున్న రమణరీచ్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈనేపథ్యంలో గుడివాడ వచ్చిన బాలిక తల్లిదండ్రులు బంధువుల ఇళ్లకు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చినప్పటికీ ఆచూకి తెలియకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై చంటిబాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలింత మృతిపై జేసీ విచారణ

మచిలీపట్నం: జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో ఈనెల 3న జరిగిన బాలింత మృతిపై జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు బుధవారం విచారణ నిర్వహించారు. కంకిపాడు మండలం కొణతనపాడు గ్రామానికి చెందిన కొడాలి సుధ డెలివరీ నిమిత్తం ఆసుపత్రిలో చేరి మగబిడ్డను ప్రసవించింది. కాగా, అదే రాత్రి ఆమె చనిపోయింది. ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమని మృతురాలి బంధువులు ఆరోపించారు. బాలింత మృతిపై బంధువులు మీకోసంలో ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ లక్ష్మీకాంతం మెజిస్టీరియల్ విచారణకు ఆదేశాలిచ్చారు. దానిలో భాగంగానే జేసీ చంద్రుడు విచారణ నిర్వహించారు. మృతురాలి తల్లిదండ్రులతో పాటు ఆ రోజు డ్యూటీలో ఉన్న వైద్యులు, సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ జయకుమార్, ఆర్ఎంవో అల్లాడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రభుత్వాసుపత్రిలో మృతురాలి బంధువుల నుంచి వివరాలు సేకరిస్తున్న జేసీ గంధం చంద్రుడు

మహా వృక్షాలను నరికేస్తున్నారు

- రహదారి విస్తరణలో భాగంగానే..
- వృక్ష ప్రేమికుల ఆవేదన



60 సంవత్సరాల నాటి రావి వృక్షం





మహా వృక్షాలను నరికివేస్తున్న రహదారి విస్తరణ పనుల సిబ్బంది

గుడ్లవల్లేరు: ఎంఎన్‌కె రహదారి విస్తరణ సందర్భంగా అర్ధ శతాబ్దం పైబడి ఉన్న వృక్షాలను నరికివేస్తున్నారు. ఇప్పటి వరకు ఎంతో మందికి నీడనిచ్చి వాతావరణ కాలుష్యాన్ని నివారించిన ఈ వృక్షాలు తప్పనిసరై నరికివేస్తుండడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 60 సంవత్సరాలు పైబడిన రావి వృక్షం 100 అడుగుల కైవారాన్ని విస్తరించుకొని ఉంది. అలానే జమ్మి వృక్షం కూడా దాదాపు అదే వైశాలంలో ఉంది. విజయదశమి రోజున ఆ జమ్మి వృక్షం వద్ద పూజలు కూడా నిర్వహిస్తారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన రోజున గ్రామానికి చెందిన చాపరాల రామకేశవ నారాయణరావు పార్టీ వ్యవస్థాపక దినోత్సవంను పురస్కరించుకొని మర్రి మొక్కను నాటగా అది నేడు పెద్ద వృక్షమైంది. ఈ గుర్తులు కూడా ఈ విస్తరణ పనుల్లో మాసిపోనున్నాయి. బుధవారం విస్తరణ పని వారు వృక్షాలను కూల్చే కార్యక్రమం మొదలు పెట్టారు. 60 ఏళ్ల నాటి రావి వృక్షం అధునాత యంత్రాలతో కట్‌చేస్తున్నప్పటికీ ఒకరోజు మొత్తంలో సగం కూడా నరకడం పూర్తికాలేదటే అతి ఎంతటి వృక్షమో అర్థం చేసుకోవచ్చు. ఏదిఏమైనా అభివృద్ధిలో కొంతమేరకు నష్టం ఈ రూపేణా వాటిల్లుతోంది. ఇంత పెద్ద వృక్షాలను నరికివేయడంతో వృక్ష ప్రేమికులు ఆవేదనకు గురవుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

నూజివీడు-రూరల్: నూజివీడు మండలం మీర్జాపురం, రావిచర్ల గ్రామాల వద్ద, పట్టణంలోని విజయవాడ రోడ్డు, ఎన్టీఆర్ కాలనీ సమీపంలో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలయ్యాయి. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విజయవాడ నుంచి బైక్ వస్తున్న ఒక వ్యక్తిని సత్తుపల్లి నుంచి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సు రావిచర్ల అడ్డరోడ్డు సమీపంలో ఢీకొనగా అతడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని బస్సు డ్రైవరు, కండక్టర్ చికిత్స నిమిత్తం విజయవాడ తరలించినట్టు స్థానికులు తెలిపారు. డ్రైవర్ మితిమీరిన వేగం, నిర్లక్ష్యంతో బస్సును నడపడం వల్లే ప్రమాదం జరిగిందని తెలిపారు.

మీర్జాపురం ఎంపీయూపీ స్కూల్ వద్ద కారు బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న అన్నాచెల్లెలు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు నుంచి తన చెల్లెల్ని నూజివీడు ట్రిపుల్ ఐటీకి తీసుకెళుతున్న క్రమంలో హనుమాన్‌జంక్షన్ వైపు వెళుతున్న కారు బైక్‌ను ఢీకొంది. స్థానికుల సహకారంతో వీరిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విజయవాడ రోడ్డు ఎన్టీఆర్ కాలనీ వద్ద జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో కాలనీకి చెందిన జయమ్మ అనే వృద్ధురాలు గాయపడింది. తమ బంధువులకు పాలు పోసి రోడ్డు దాటుతున్న క్రమంలో విజయవాడ పాయకాపురానికి చెందిన టి. సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి వట్టికూడుపాడులోని తన మామిడితోట నుంచి తిరిగి విజయవాడ వెళుతున్న క్రమంలో వృద్ధురాలిని బైక్‌తో ఢీకొన్నాడు. వృద్ధురాలిని చికిత్స నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ సీఐ రామ్‌కుమార్ ప్రమాద స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

120 మందికి వైద్యపరీక్షలు

శ్రీకాకుళం (ఘంటసాల): స్థానిక ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో బుధవారం ఉచిత హోమియో వైద్యశిబిరం జరిగింది. గుడివాడకు చెందిన గురురాజు హోమియో వైద్యశాల డాక్టర్ రాణి 120 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

తెంపల్లిలో ఘోరం

- పడగవిప్పిన పాత కక్షలు
- కృష్ణాష్టమి గ్రామోత్సవంలో తల్లీకొడుకుల హత్య
- మరో కుమారుడిపై దాడి
- పరారీలో నిందితులు

ఆంధ్రజ్యోతి,విజయవాడ/గన్నవరం: ఆస్తి రేపిన ఆశలు తగదాలను పెంచాయి. ప్రతీకారానికి బీజం వేశాయి. కృష్ణాష్టమి ముగింపు ఉత్సవాల్లో తల్లీకొడుకుల హత్యలకు దారితీశాయి. కృష్ణా జిల్లా గన్న వరం మండలం తెంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది ఈ ఘటన. జొన్నలగడ్డ శ్రీనివాసరావు రైతు. ఇతనికి చిన్నాన్న కోటేశ్వరరావుకు మధ్య కొంతకాలంగా ఆస్తి





ఘటనా స్థలంలో మృతిచెందిన నాగలక్ష్మి, కుమారుడు ఆకాష్

తగాదాలు ఉన్నాయి. కృష్ణాష్టమిని పురస్కరించుకుని గ్రామంలో బుధవారం రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఆ సమయంలో శ్రీనివాస్ ఇంట్లో నిద్రపోతుండగా, భార్య నాగలక్ష్మి, పెద్దకుమారుడు అవినాష్, రెండో కుమారుడు ఆకాష్ ఊరేగింపును చూడడానికి ఇంటి నుంచి వీధి చివరకు వచ్చారు. ఆ సమయంలో విద్యుత్‌ను కట్ చేసిన శత్రువులు కత్తులతో నాగలక్ష్మి(30), ఆకాష్(6)ల గొంతు కోసేశారు. అవినాష్‌నూ తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనలో నాగలక్ష్మి, ఆకాష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అవినాష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనా స్థలం నుంచి నిందితులు పారిపోయిన వెంటనే కరెంట్ వచ్చింది. కోటేశ్వరరావు వర్గానికి చెందిన వడ్డీకాసులు, నాగబాబు, శివశంకర్ ఈ ఘాతానికి ఒడిగట్టారని జొన్నలగడ్డ శ్రీనివాసరావు చెబుతున్నాడు. ఈ ముగ్గురూ పొలం వద్ద శ్రీనివాసరావును హత్య చేయడానికి ప్రయత్నించారు. అతడు ఆ స్కెచ్‌లను తప్పించుకోవడంతో గ్రామోత్సవంలో ఎలాగైనా చంపేయాలని నిర్ణయించుకున్నారు. కోటేశ్వరరావు ఏడాది క్రితం చెరువులో పడి చనిపోయాడు. దీనిపై ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదైంది. ఆ హత్య శ్రీనివాసరావు వర్గీయులు చేశారన్న అనుమానంతో అతడి భార్యా, కొడుకులను చంపేశారని భావిస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ విజయ్‌భాస్కర్ పరిశీలించారు. కేసును గన్నవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వెయ్యండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు


కొంటె ప్రశ్న : [illegible]
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
జంతర్‌మంతర్ : 1. వలయం 2. ప్రయాణం 3. నయనం

ఆక్టోపస్ అదరహో

•'స్పాట్' పెడతారు



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్పాట్ నిఘా పరికరాలు.

•గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నైపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

•పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.



•తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యిమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

•ఎటైనా ధూమ్‌ధూమ్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షాట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.

ఆధునిక ఆయుధాలతో ఆక్టోపస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.

కట్టుబాటులపై పోలీస్ బాస్ సీరియస్

● దిగువస్థాయి అధికారులకు క్లాస్ ● రంగంలోకి దిగిన పోలీసులు

● కొవ్వాడలంకలో ఐదుగురిపై క్రిమినల్, ఏడుగురిపై బైండోవర్

మండవల్లి(కొవ్వాడలంక): కొల్లేటిలంక గ్రామాల కట్టుబాటుల పేరుతో మండవల్లి మండలం కొవ్వాడలంక గ్రామంలో కులపెద్దలు చేస్తున్న పెత్తనంపై ఆంధ్రజ్యోతి ఈనెల 15వ తేదీన వెలువడిన వార్త, 16న 'కలెక్టర్ సీరియస్' అనే శీర్షికపై జిల్లా పోలీసు బాస్ ఎట్టకేలకు బుధవారం స్పందించారు. పోలీసు దిగువస్థాయి అధికారులకు క్లాస్ ఇచ్చారు. మండవల్లి ఎస్సై మణికుమార్‌తో కొవ్వాడలంక సంఘటనపై మాట్లాడారు. కట్టుబాట్ల పేరుతో పెత్తనం చేసే గ్రామపెద్దలపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాలతో రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు పోలీసులకు బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. దీంతో కొవ్వాడలంకకు చెందిన

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

ఐదుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మరో ఏడుగురిపై బైండవర్‌ను బుధవారం నమోదు చేశారు. కట్టుబాటు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండవల్లి ఎస్సై మణికుమార్ హెచ్చరికలు చేశారు.

ప్రాణ భయం ఉంది : ఘంటసాల వెంకటేశ్వరరావు, బాధితుడు



కొవ్వాడలంక గ్రామంలో కుల కట్టుబాట్ల ముసుగులో తనను మానసికంగా వేధింపులకు గురిచేశారని, జరిమానాలు వేశారని కొల్లేటి సంక్షేమ నాయకుడు, మండవల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, కొవ్వాడలంక ఎంపీటీసీ సభ్యురాలు భర్త ఘంటసాల వెంకటేశ్వరరావు అవేదనతో పోలీసులను ఆశ్రయించారు. ఆంధ్రజ్యోతిలో కొవ్వాడలంక గ్రామంలో పెద్దల పెత్తనంపై వార్తలు వెలువడ్డాయి. గ్రామంలో తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. గ్రామంలో ప్రాణభయం ఉందని బుధవారం పోలీసులను ఆశ్రయించారు.

మద్యం అక్రమ నిల్వలు స్వాధీనం

మచిలీపట్నం-టౌన్ : బందరు పాతరామన్నపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన 208 మద్యం సీసాలను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బందరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వేములపల్లి వైకుంఠరావు బుధవారం మీడియాతో మాట్లాడారు. అబ్కారీ కమిషనర్ నరసింహం, కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు మద్యం షాపులను ఆగస్టు 15న మూసివేయాలని ఉత్తర్వులను జారీ చేశామన్నారు. అయితే పాతరామన్నపేటలో మంగళవారం రాత్రి ఒక ఇంటిని తనిఖీ చేయగా, ఆ ఇంట్లో 208 మద్యం సీసాలు దొరికాయన్నారు. ఆ ఇంటికి చెందిన కాటూరు సత్యనారాయణను అరెస్టు చేశామన్నారు. ఎక్సైజ్ డీసీ డి.వి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిపామన్నారు.



నిందితుడు సత్యనారాయణను విలేకరులకు చూపుతున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠరావు

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

● మరొకరికి గాయాలు



మృతుడు సోమయ్య

కొడాలి (ఘంటసాల): కరెంట్ షాక్‌తో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన కొడాలిలో బుధవారం రాత్రి జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం కొడాలి గ్రామానికి చెందిన ఓ కుటుంబ వివాహ వేడుక జడ్పీహైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి లైటింగ్ పనులను ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించటంతో గత మూడురోజులుగా ఆ పనులను నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి హైస్కూల్ ముందుభాగంలో ఉన్న ప్రధాన రహదారిపై డెకరేషన్ పనులు నిర్వహిస్తూ, చిట్టూర్పు గ్రామపంచాయతీ పరిధిలోని చాట్రగడ్డవాని దళితవాడకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ చాట్రగడ్డ సోమయ్య (24), కొడాలికి చెందిన కనగాల కిరణ్‌కుమార్‌లు డెకరేషన్ పనులు, విద్యుత్ పునరుద్ధరీకరణ చేస్తున్న క్రమంలో కరెంట్ వైరును ఒకవైపు నుంచి వేరే వైపునకు విసురుతున్న తరుణంలో వైరు 11కెవికి తగలటంతో సోమయ్య షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో కిరణ్‌కుమార్‌కు కుడి అరికాలు, కుడి అర చేతికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలపాలైన కిరణ్‌కుమార్‌ను చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఘంటసాల ఎస్సై సత్యనారాయణ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ముదినేపల్లి : ముదినేపల్లి మండలం వణుదుర్రు శివారు కొత్తపల్లి గ్రామంలో గత ఆదివారం రాత్రి జరిగిన సంఘటనలో తండ్రిని విచక్షణా రహితంగా కొట్టడంతో చనిపోయిన కేసులో నిందితుడైన గండం మల్లేశ్వర రావును బుధవారం గుడివాడ సిఐ దుర్గారావు అరెస్టు చేశారు. మల్లేశ్వర రావు భార్య వల్లమ్మ తన మామ నారేసు ఇంటిలో తరచూ బియ్యం దొంగతనానికి పాల్పడేది. ఆదివారం రాత్రి పట్టుబడగా ఆమెను నారేసు పట్టుకొని కొట్టాడు. దీంతో మల్లేశ్వరరావు తన తండ్రిని కర్రతో చితక బాదగా సోమవారం ఉదయం అతడు చనిపోయాడు. కేసు నమోదు చేసిన సిఐ నిందితుడైన మల్లేశ్వరరావును అరెస్టు చేసి కైకలూరు కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ అతనికి సబ్ జైల్ రిమాండ్ విధించారని ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు.

యువకుడి అదృశ్యం



ధనసాయిరామ్

కైకలూరు: తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుంచి యువకుడు అదృశ్యమైన సంఘటనపై టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై షబ్బీర్‌అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం కైకలూరు కారంమిల్లు వీధిలో నివసిస్తున్న శ్రీకాకుళపు నాగప్రసాద్ తన కుమారుడు ధనసాయిరామ్ ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. ఈనెల 4న సెల్‌ఫోన్ కొనిమ్మని తల్లిదండ్రులను కోరగా వారు నిరాకరించడంతో అదేరోజు రాత్రి ఇంటి నుంచి పారిపోయాడు. అప్పటినుంచి ధనసాయిరామ్ కోసం గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఈ నెల 15న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే
3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఉహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి
4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్
7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9
8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ
9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెవై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన
10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్
11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్
12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్
13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్
14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ
15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)
16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్
17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్
18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా
20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి
21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా
22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా
23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)
24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్
25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర
26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్
27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్
28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌ఫౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్
29. కజకిస్థాన్ రాజధాని ఆస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్
30. ‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం
31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్
32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్
33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్
34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం
35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా
36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)
37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్
38. 17 దేశాలు పాల్గొన్న ‘హార్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)
39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989
40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)
41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)
42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్
43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్
44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India
Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బొర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

			19) సి	27) డి	35) సి
			20) బి	28) బి	36) బి
1) సి	7) బి	13) డి	21) ఎ	29) ఎ	37) బి
2) డి	8) సి	14) బి	22) బి	30) సి	38) సి
3) సి	9) సి	15) డి	23) డి	31) డి	39) డి
4) డి	10) డి	16) బి	24) డి	32) ఎ	40) ఎ
5) డి	11) సి	17) ఎ	25) సి	33) డి	
6) సి	12) డి	18) సి	26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

నిరీక్షణ

- 80 ఏళ్ళుగా సర్కారుతోటలో రజకుల నివాసం
- పట్టాలు కోసం ఎదురుచూపులు

మచిలీపట్నం-టౌన్ : బ్రిటీష్ పరిపాలన నుంచి సర్కారుతోటలో రజకుల చెరువు వద్ద నివసిస్తున్న ప్రజలకు ఇప్పటివరకు పట్టాలు లేవు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. పట్టాల కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతూనే ఉన్నారు. అయినా ప్రయోజనం శూన్యం. అయితే ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వుల మేరకు తమకు పట్టాలు వస్తాయని సర్కారుతోట ప్రజలు ఆశిస్తున్నారు. బ్రిటీషు వారి కాలంలో రజకుల చెరువు ఉండే ప్రాంతంలో సర్కారు వారి గుర్రాలు ఉండేవి. గుర్రపు శాలల్లోని గుర్రాలకు ఇక్కటి ప్రజలు సేవలు చేసేవారు. బ్రిటీషువారి దుస్తులకు ఈ ప్రాంతం వారు చలువ చేసి అందించేవారు. ఈ సేవలకు మెచ్చి బ్రిటీషు వారు ఇక్కడి రజకులకు చెరువు, చుట్టుపక్కల ప్రాంతాన్ని ఇచ్చారు. ఇలా 80 ఏళ్ళ నుంచి ఇక్కడ రజకుల కుటుంబాల వారు జీవిస్తున్నారు. ప్రస్తుతం రజకుల చెరువు వీరికి వినియోగించుకునే విధంగా లేదు. చెరువులో చుట్టుపక్కల డ్రెయిన్ నీరు చేరుతోంది. చుట్టు పక్కల ఇళ్ళ వారికి పట్టాలు లేవు. ఎ.వి.ఎస్.రెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో 1978లో ఈ ప్రాంతంలోని బీసీలు నివసించేందుకుగాను లేఔట్ ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి ఈప్రాంతంలోనే ప్రజలు జీవనం గడుపుతున్నారు. ఎక్కువ మంది రెక్కాడితే కాని డొక్కాడని వారే. కాగా ప్రభుత్వం దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర స్థానిక ఆర్అండ్‌బీ అతిధి గృహంలో పట్టాలు ఇచ్చారు. ఇదే తరహాలో తమకు కూడా పట్టాలు ఇవ్వాలని సర్కారుతోట రజకుల వీధి ప్రజలు కోరుతున్నారు.



సర్కారుతోటలో రజకుల వీధిలో రజకుల ఇళ్ళు

మంత్రి రవీంద్రకు చెప్పాం

- తాడికొండ బసవ పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు



ఎన్నికల సమయంలో మంత్రి కొల్లు రవీంద్ర సర్కారు తోట రజకుల వీధి వారికి పట్టాలు ఇప్పిస్తామని వాగ్దానం చేశారు. ఈ సమస్యను పరిష్క రించాలని మంత్రి రవీంద్రను కోరాం. తహసీల్దారుతో నివాసుల పరిస్థితిపై విచారణ జరుపుతున్నారు. విచారణ పూర్తయిన తరువాత మంత్రి పట్టాలు ఇస్తారని ఆశిస్తున్నాం.

పట్టాలు ఇస్తే సమస్యలకు పరిష్కారం

- వానపాముల వెంకటేశ్వరప్రసాద్, స్థానికుడు



రజకుల వీధిలో 80 ఏళ్ళ నుంచి ప్రజలు నివసిస్తున్నారు. వీరికి పట్టాలు ఇస్తే చాలా సమ స్యలకు పరి ష్కారం ఏర్పడుతుంది. అధి కారిక పూర్వకంగా ఇళ్ళ అమ్మ కాలు, ఇతర లావాదేవీలు జరగడం లేదు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళ స్థలాలు, పక్కా ఇళ్ళు ఇవ్వాలని కోరుతున్నాం.



నెట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

- మంత్రి రవీంద్ర

మచిలీపట్నం-టౌన్ : దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరులో బుధవారం వికలాంగుల కోటాలో ప్రభుత్వం మంజూరుచేసిన నెట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. లబ్ధిదారుడు వీరమల్లి నాగరాజు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ వికలాంగుల కోటాలో ఇచ్చిన రుణంతో నెట్ సెంటర్‌ను ప్రారంభించానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు 19న

మచిలీపట్నం-టౌన్ : భావతరంగిణి ఆధ్వర్యంలో ఈనెల 19న స్థానిక మహతి కళావేదికపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు భవిష్య తెలిపారు. వార్షి కోత్సవాల సందర్భంగా 19న చేబ్రోలు రాజసులోచన స్వరలహరి, జి.నాగమణి జానపద కోలాటం, మోకా మాధవరావు గజల్ గానం, గాయిని రాధికా సుబ్రహ్మణ్యం గీతలహరి, కృష్ణ సునందప్రియ అందెల రవళి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.

19న దరఖాస్తుతో పాటు ధ్రువీకరణపత్రాలు సమర్పించాలి

మచిలీపట్నం-టౌన్ : పురపాలక సంఘ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కున్నవారు ఈనెల 19న మెప్మా విభాగంలో తమ దరఖాస్తు కాపీలతో పాటు ఆధార్, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాల కాపీలను సమర్పించాలని మునిసిపల్ కమిషనర్ ఎం జస్వంతరావు తెలిపారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ నారదముని తదితరులు

మీఇంటికి- మీభూమిని సద్వినియోగం చేసుకోండి

మచిలీపట్నం-రూరల్ : మీ ఇంటికి - మీ భూమి ద్వారా రైతు సమస్యలు పరిష్కారానికే గ్రామసభలని తహసీల్దార్ నారదముని అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎస్.ఎన్.గొల్లపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ యంత్రాగాన్ని ఒక చోటకు చేర్చి రైతు సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, అడంగల్ విస్తీర్ణంలో లోపాలు, వారసత్వ హక్కులు తదితర రైతు సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్ గొల్లపాలెం సర్పంచ్ మట్టా మోహననాంచరయ్య, సుల్తానగరం గ్రామ సర్పంచ్ మట్టా వెంకటదాసు, ఎంపీటీసీ సభ్యుడు కొల్లూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రోజా పర్యటనను ఎవరడ్డుకుంటారో చూస్తాం

- వైసీపీ మహిళా నాయకురాలు తాడిబోయిన

మచిలీపట్నం-రూరల్ : రోజాపై టీడీపీ మహిళా కార్యకర్తలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, బందరులో రోజాను అడ్డుకునేందుకు ఎవరొస్తారో చూస్తామని వైసీపీ మహిళా నాయకురాలు తాడి బోయిన విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని కార్యాలయంలో వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే రోజా ముఖ్యమంత్రి చంద్రబాబును ఎండ గడుతుందనే అక్కసుతో రోజాపై మహిళ టీడీపీ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడం సబబు కాదన్నారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో, బయట రోజా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడుతుందని, దీంతో వైసీపీకి మరింత క్రేజ్ వస్తుందనే భయంతో టీడీపీ ఇలా వ్యవహరిస్తుందని వైసీపీ మహిళ విభాగం నాయకురాలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ధనికొండ నాగమల్లేశ్వరీ, మటా తులసీ, పాలపద్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తాడిబోయిన విజయలక్ష్మీ, తదితరులు

వరిలో యాజమాన్యపు పద్ధతులతో లబ్ధి



మాట్లాడుతున్న రైతు శిక్షణ కేంద్రం విజయవాడ, అధికారి కవిత, తదితరులు

మచిలీపట్నం-రూరల్ : వరిలో యాజమాన్యపు పద్ధతుల ద్వారా రైతులు లబ్ధి పొందుతారని రైతు శిక్షణ కేంద్రం, విజయవాడ అధికారి కవిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరిశేపల్లిలో సమగ్ర కలుపు మొక్కల నివారణ, యాజమాన్య పద్ధతులపై రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కలుపు మొక్కలను సేద్యం, యంత్ర పరికరాలు, జీవ రసాయన, రసాయన పద్ధతుల ద్వారా నివారించవచ్చునని రైతులకు తెలిపారు. కలుపు నివారణను రైతులు అరికట్టకల్గితే పూర్తి స్థాయిలో వరి సాగు సిరులను పండిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద నరిశెట్టి రత్తయ్య, మండల వ్యవసాయ శాఖాధి కారి జి.గీతాదేవి, ఏఈవోలు రెడ్డిప్రసాద్, చిత్తరంజన్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

మండల పరిధిలోని చిన్నాపురం గ్రామంలో ముగ్గురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు బుధవారం ఎంపీడీవో జి.వి.సూర్య నారాయణ పంపిణీ చేశారు. చిన్నాపురంలో ఈ నెల 12న పల్లె నిద్రలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు ముగ్గురు దివ్యాం గులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద మురాల వెంకటేశ్వరరావు, బుద్దాల సునీత, కొండపల్లి గోపిరాజులకు సైకిళ్లు పంపిణీ చేశారు.

- మచిలీపట్నం-రూరల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	83, 90, 100
చికెన్ విత్ స్కిన్	160
చికెన్ స్కిన్‌లెస్	170

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్	(రూ.లలో)
ఫారం ధర	78
రిటైల్ ధర	92
చికెన్ విత్ స్కిన్	129
చికెన్ స్కిన్‌లెస్	152

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,98,400
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,700
వెండి (కిలో)	రూ40,000
వెండి (10 గ్రా)	రూ.400

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి సికింద్రాబాద్‌కు చెందిన సి.సుజాత లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. బుధవారం ఉదయం ఆమె ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకం నిర్వహణ నిమిత్తం లక్ష రూపాయల చెక్కును ఆలయ పర్యవేక్షకులు నాగమల్లేశ్వరరావుకు ఆమె అందజేశారు.

న్యాయపరిపాలనలో శిక్షణకు 22 లోగా దరఖాస్తు చేసుకోవాలి

మచిలీపట్నం-టౌన్ : జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్సీ న్యాయశాస్త్ర పట్టభద్రులకు న్యాయపరిపాలనలో మూడేళ్ల శిక్షణ ఉచితంగా ఇస్తారని జేడీ పి.ఎస్.ఎ. ప్రసాద్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 22వ తేదీ లోగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయానికి దరఖాస్తు పంపుకోవాలన్నారు. న్యాయ పరిపాలనలో శిక్షణ కోసం మొత్తం 8 సీట్లు ఉన్నాయని, ఎంపికైన అభ్యర్థులకు 36 నెలలు పాటు శిక్షణ ఇస్తారన్నారు.

అకాడమీల ఏర్పాటు వాయిదా

గుడివాడ (రాజేంద్రనగర్) : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న తైక్వాండో, ఫెన్సింగ్ అకాడమీల ప్రారంభం తాత్కాలికంగా వాయిదా పడినట్టు స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నమనేని సాంభశివరావు బుధవారం తెలిపారు. మచిలీపట్నం, పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ళ నారాయణరావు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ అకాడమీలను బుధవారం ప్రారంభించాల్సి ఉందని, కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రారంభోత్సవం వాయిదా పడిందన్నారు. త్వరలో తైక్వాండో, ఫెన్సింగ్ అకాడమీల ప్రారంభాస్తారని, ఆ సమాచారం తెలియచేస్తామన్నారు.

శ్యామలాంబ మాలాధారణ దీక్ష ప్రారంభం 20న

కైకలూరు: ఈనెల 20వ తేదీ నుంచి కైకలూరు శ్రీ శ్యామలాంబ అమ్మవారి మాలాధారణ మండల దీక్ష ప్రారంభించనున్నట్లు ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. అర్ధమండల దీక్ష వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని, నవదినదీక్ష సెప్టెంబర్ 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తారని తెలిపారు. మాలదీక్ష స్వీకరించే భక్తులు ఈనెల 19వ తేదీ లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. నూతనంగా మాలాధారణ పొందే భక్తులకు దేవస్థానం అమ్మవారి రాగిప్రతిమను అందజేస్తారన్నారు. మరిన్ని వివరాలకు దేవస్థాన కార్యాలయం నుంచి సంప్రదించాలని కోరారు.

పెద్దింటి అమ్మవారి ఆలయంలో కుంకుమపూజలు రేపు



కైకలూరు: ఈనెల 18వ తేదీన కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి ఆలయంలో శ్రావణమాస మహోత్సవాల సందర్భంగా సామూహిక కుంకుమపూజలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఉదయం 6 గంటలకు ఆలయానికి తరలిరావాలని, పూజా సామాగ్రిని ఆలయంలో అందజేస్తారని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

కృష్ణా యూనివర్సిటీ ఫస్ట్ దివ్యశ్రీ

మచిలీపట్నం-టౌన్ : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన డిగ్రీ ఫోర్త్ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో బందరు హిందూ కళాశాల విద్యార్థిని తిరుమలశెట్టి దివ్యశ్రీ ప్రథమ స్థానంలో నిలిచింది. జంతు శాస్త్ర విభాగంలో 75 మార్కులకు దివ్యశ్రీ 74 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ వెలగపూడి ఉషారాణి తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో దివ్యశ్రీని ప్రిన్సిపాల్ తదితరులు అభినందించారు.

చదరంగంలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



చెస్ విజేతలతో పాఠశాల డైరెక్టర్ అవినాష్

గుడివాడ (రాజేంద్రనగర్) : గుడివాడ డాక్టర్ కెకెఆర్స్ గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో జరిగిన చదరంగం పోటీల్లో విజేతలుగా నిలిచి పాఠశాలకు వన్నె తెచ్చారని పాఠశాల డైరెక్టర్ కె.అవినాష్ అన్నారు. ఈ సందర్భంగా విజేతలను పాఠశాలలో బుధవారం అభినందించారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ చదరంగం పోటీల్లో, బందరులో ఈ నెల 10న జరిగిన స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా టోర్నమెంట్‌లో గౌతమ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారన్నారు. జిల్లాస్థాయి అండర్ -9 బాలుర విభాగంలో 4వ తరగతి విద్యార్థి టి.చక్రికిరణ్ ప్రథమస్థానం కైవసం చేసుకోగా నిషాంత్ ద్వితీయస్థానం పొందాడన్నారు. బాలిక విభాగంలో పి.శివాని ద్వితీయ స్థానం సొంతం చేసుకుందన్నారు. ఈ సందర్భంగా విజేతలను, కోచ్ ఎ.జయశ్రీను పాఠశాల ఛైర్మన్ డాక్టర్ కె.కె.ఆర్, డైరెక్టర్ శ్రీతేజ, ప్రిన్సిపాల్స్ సత్యారామ్, విజయశేఖర్, జ్యోతి తదితరులు అభినందించారు.

బేస్‌బాల్ జిల్లా జట్టుకు గోగినేనిపాలెం విద్యార్థులు

గోగినేనిపాలెం (ఘంటసాల): బేస్‌బాల్ జిల్లా జట్టుకు గోగినేనిపాలెం జడ్పీ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామోపాధ్యాయులు మారుతీ తెలిపారు. ఈ నెల 11వ తేదీన విజయవాడలో జరిగిన జిల్లాస్థాయి జట్టు ఎంపికలో పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి వి.దిలీప్‌కుమార్ బాలుర జట్టుకు, 9వ తరగతికి చెందిన కె.భాగ్యశ్రీ, కె.సింధు బాలికల జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 18, 19, 20వ తేదీల్లో కడప జిల్లా జమ్మలమడుగులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు జగ్గయ్యపేట విద్యార్థులు



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైస విద్యార్థులు

జగ్గయ్యపేటరూరల్ : విజయవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేతురామ్మామల్ విద్యామందిర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నారాయణి తెలిపారు. అండర్ 14 బాలికల విభాగంలో హైజంప్‌లో ఎస్.నాగధాత్రి ప్రథమ స్థానం, అండర్ -14 బాలుర విభాగంలో హైజంప్‌లో శ్రీనివాస్ ప్రథమస్థానం, అండర్ 16 బాలికల విభాగంలో మూడు కిలోమీటర్ల నడకతో ప్రథమ స్థానంలో నాగతేజశ్రీ, అండర్ -16 400 మీటర్ల రన్నింగ్‌లో బాలుర విభాగంలో కె.గోపాలకృష్ణ రెండవస్థానం, అండర్ -16 బాలికల విభాగంలో ఎం.మేఘన, బాలుర విభాగంలో ఎస్‌కె.ఎస్మీన్ ప్రథమస్థానం కైవసం చేసుకున్నారని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సంస్థ ప్రెసిడెంట్ పి.బి.గోపాలకృష్ణ, పి. శ్రీధర్‌రెడ్డి, అల్వార్ తదితరులు అభినందించారు.

మహాలక్ష్మికి లక్ష గాజులతో అలంకారం రేపు

జగ్గయ్యపేట: శ్రీమహాలక్ష్మి వెండి దేవాలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు దేవాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం గం.6ల నుంచి విశేష పూజలు, లక్ష గాజులతో విశేషార్చన, అలంకారం, సామూహిక కుంకుమపూజలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అమ్మవారి పూజకు, అలంకరణకు గురువారం సాయంత్రం లోపు గాజులు అందజేయవచ్చని ఆయన తెలిపారు.

కాలువ ఉన్నా కన్నీరే!


నీరులేక ఒట్టిపోయిన చెరువు

● అడుగంటుతున్న భూగర్భజలాలు ● ఒట్టిపోతున్న చెరువులు
● రాష్ట్రానికి సాగునీరు అందించేందుకు భూములిచ్చిన పల్లెర్లమూడి రైతు ఆవేదన

(నూజివీడు రూరల్):

నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో భూగర్భజలాలు అడుగంటి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలవరం కాలువ నిర్మాణం కారణంగా గ్రామంలోని నాలుగు చెరువులకు సంబంధించిన ఫీడర్ చానల్స్ దిశ మారడంతో చెరువులు ఒట్టిపోతున్నాయి. దీంతో గ్రామస్థులు సాగునీరందక, పంటలు సాగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని 60 ఎకరాల్లోని సింగినీటిచెరువు, 40 ఎకరాల విస్తీర్ణంలోని పాచెరువు, 8 ఎకరాల్లో ఎర్రచెరువు, ఊరచెరువులు చుక్కనీరు లేక వెలవెలపోతున్నాయి. గ్రామంనుంచే పట్టిసీమ కుడి కాలువ వెళుతున్నా, నిండుగా నీరు ఉన్నా చెరువులు నింపుకునే అవకాశం లేక, భూగర్భజలాలు అభివృద్ధి కాక గ్రామస్థులు, రైతులు తమ పొలాలను బీడు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.


నిండుగా పట్టిసీమ కాలువ


కోతకు గురవుతున్న పట్టిసీమ కాలువగట్టు

మెట్టప్రాంత డెల్టా ఒట్టిపోతోంది

మెట్టప్రాంతమైన నూజివీడు డివిజన్‌లో పల్లెర్లమూడి, సీతారాంపురం, మర్రిబంధం ప్రాంతాలను డెల్టాగా చెప్పవచ్చు. ఇక్కడ డెల్టాతో పోటీపడి పంటలు సాగవుతాయి. ఇది నాలుగుసంవత్సరాల కాలంనాటి మాట. కాని నేడు చెరువుల్లో చుక్కనీరు లేకపోవడంతో పంట భూములు బీడుభూములు అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వృధాగా వర్షపు నీరు

పట్టిసీమ కాలువ నిర్మాణంతో పల్లెర్లమూడి, సీతారాంపురం గ్రామాల్లో సహజసిద్ధంగా ఏర్పడిన వాగులు, సప్లై చానల్స్, ఫీడర్ చానల్స్ ఆగిపోవడంతో ఆయా గ్రామాల చెరువుల్లోకి నీరుచేరే అవకాశం లేక వర్షపునీరు వృధా అవుతోంది. ఈ ఏడాది వర్షాకాలం మొదలైన నాటినుంచి పల్లెర్లమూడి చుట్టుపక్కల విస్తారంగా వర్షాలు పడినప్పటికీ చెరువుల్లోకి నీరు చేరలేదు. గత రెండురోజులుగా కురిసిన వర్షపు నీరు పల్లెర్లమూడి, మడిచర్ల, బోగాపురం, పెదకడిమి గ్రామాల్లో పోలవరం కాలువలోకి చేరుతోంది. దీనివల్ల కాలువగట్లు కోతకు గురై దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది. పట్టిసీమ కాలువ నుంచి ఆయాగ్రామాల చెరువుల్లోకి నీరువెళ్లేందుకు ఓటీలు ఏర్పాటుచేస్తే తప్ప చెరువు ఆయకట్టు వున్న భూముల్లో పంటపండే పరిస్థితి లేదని గ్రామ రైతులు వాపోతున్నారు. రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తమ గ్రామంలోని నీటిసమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రైతులు పెదర్ల సత్యనారాయణ ప్రసాద్, పొలిమెట్ల శివ, నాదెండ్ల మదన్‌మోహన్‌రావు, యనమదలవాసు, చిలుకూరి బాషాలతో పాటు సన్న,చిన్నకారు రైతులు కోరుతున్నారు.


కోతకు గురవుతున్న పట్టిసీమ కాలువగట్టు

సూపర్ పాసేజ్‌ల ద్వారానే భవిత

పల్లెర్లమూడి, సీతారాంపురం గ్రామాల్లో పంట పొలాలు సాగవ్వాలంటే సూపర్ పాసేజ్‌ల నిర్మాణం ద్వారానే సాధ్యపడుతుందని, రైతులు పేర్కొంటున్నారు. పట్టిసీమ కాలువ నిర్మాణ సమయంలో మూడు సూపర్ పాసేజ్‌లు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వాధినేతలు హామీ ఇచ్చినా అది నేటికీ సాధ్యపడలేదని, ఫలితంగా చెరువుల కింద సాగులోవున్న దాదాపు 800 ఎకరాల వ్యవసాయం ఇబ్బందిలో పడిందని రైతులు పేర్కొంటున్నారు. సూపర్‌పాసేజ్‌లు త్వరగా పూర్తిచేసి మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నింపుకునేందుకు అవకాశం కల్పించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునేందుకు ఆపరేటింగ్ షట్టర్‌ను ఏర్పాటుచేయాలని వారు కోరుతున్నారు.

జయ జానకి నాయక విజయోత్సవ వేడుకలు హంసలదీవిలో రేపు

అవనిగడ్డ, కోడూరు : జయ జానకి నాయక విజయోత్సవ వేడుకలు ఈ నెల 18వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సాగరసంగమం వద్ద నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆ ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయ జానకి నాయక విజయోత్సవ వేడుక గత వారం విశాఖపట్నంలో జరపాలని ప్రకటించినప్పటికీ, దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ కోరిక మేరకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సాగర సంగమం వద్దే నిర్వహిద్దామని తెలియజేయటంతో ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశానన్నారు. పుణ్యక్షేత్రంలో షూటింగ్ తీసి దివిసీమ ఖ్యాతిని ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా తెలపటం ఎంతో గర్వించదగిన విషయమన్నారు. విజయోత్సవ వేడుకలకు దర్శకుడు బోయపాటి శ్రీనివాస్, నిర్మాత మిర్యాల రవీంద్రరెడ్డి, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, కథానాయకుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్, హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో పాటు చిత్రంలో ముఖ్య భూమిక పోషించిన జగపతిబాబు తదితర చిత్ర యూనిట్, ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణరావు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ విజయోత్సవ వేడుకల్లో దివిసీమ ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ మాచర్ల భీమయ్య, మాజీ ఎంపీపీ పెద్ది భాస్కరరావు, సర్పంచ్ కొక్కిలిగడ్డ సముద్రాలు, డీఎస్పీ ఖాదర్‌బాషా, దివి రోటరీక్లబ్ ఛైర్మన్ రావి ప్రభుదాసు, గాజుల మురళీకృష్ణ, బడే వీరబాబు, కోట పద్మావతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సాగర సంగమ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్ తదితరులు

గ్రామీణ ప్రాంతాల్లో నిలిచిన తపాలా సేవలు

డిమాండ్ల సాధనకు సమ్మె బాట పట్టిన ఉద్యోగులు

కంచికచర్ల: తమ డిమాండ్ల సాధనకు ఉద్యోగులు సమ్మెబాట పట్టటంతో బుధవారం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్స్ (జీడీఎస్)లను రెగ్యులర్ చేయాలని, ఎనిమిది గంటల పనివేళలను ప్రవేశపెట్టాలని, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు ఇచ్చే అన్ని రాయితీలను కూడా వర్తింప చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత తపాలా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దేశంలో ఆరు లక్షల మంది తపాలా ఉద్యోగులు ఉండగా, వీరిలో మూడు లక్షల మంది గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు ఉన్నారు. గ్రామీణ డాక్ సేవక్స్‌ను ఏడవ వేతన సంఘం అమలులో పరిగణలోకి తీసుకోలేదు. కొన్ని అలవెన్సులు అమలు కావటం లేదు. యూపీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ డాక్ సేవక్స్ డిమాండ్లపై డిపార్టుమెంటల్ (కమలేష్ చంద్ర) కమిటీని నియమించింది. ఈ కమిటీ గత నవంబర్‌లో నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను అమలు చేయాలని, జీడీఎస్‌లను రెగ్యులర్‌చేయాలని, టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించవద్దని కోరుతూ ఏఐజీడీఎస్‌యు పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో గ్రామాల్లో తపాలా సేవలు నిలిచిపోయాయి. విజయవాడ డివిజన్‌లో ఏడు వందల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారని, 289 గ్రామీణ పోస్టాఫీసులు మూతబడ్డాయని, సమ్మె విజయవంతం అయినట్టు యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు చెప్పారు.

అవనిగడ్డలో జాబ్ మేళా సెప్టెంబరు 2న

అవనిగడ్డ రూరల్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ బుధవారం తెలిపారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్‌వీఎల్.క్రాంతి జూనియర్ కళాశాలల్లో ఈ నెల 17, 18 తేదీల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌పై రెండురోజులపాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాలు వాయిదా వేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీన అవనిగడ్డ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సుమారు 20 కంపెనీల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తారని చెప్పారు. పదవ తరగతి, ఐటీఐ, డిప్లొమో, ఇంటర్, డిగ్రీ, బి.ఫార్మశీ, బీటెక్, ఎం.ఫార్మసీ, పీజీ, ఎంబీఏ కోర్సులు చదివిన యువతీ, యువకులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ పేర్లు హెచ్‌టిటిపి://జాబ్‌స్కిల్స్.ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్/ఎస్‌డీసీ/లో జాబ్ మేళాకు ఈ నెల 25 తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 4252 422 నెంబర్‌కు సంప్రదించాలని బుద్ధప్రసాద్ తెలిపారు.

గౌతులచ్చన్న జీవితం భావితరాలకు ఆదర్శం

జయంతి సభలో నివాళులర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్ : బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న జీవితం భావితరాలకు ఆదర్శమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సర్దార్ గౌతులచ్చన్న జయంతి సందర్భంగా ఆయన బుధవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల లచ్చన్న కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అవిశ్రాంత పోరాటయోధుడు గౌతు లచ్చన్న అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా అండదండలు అందించారని, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, బడుగు బలహీన వర్గాలకు జీవన స్థితిని మార్చడానికి ఆయన కృషి చేశారన్నారు. బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ, అవిశ్రాంత పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని, ఆయన స్ఫూర్తితోనే ఈనాడు నేను రాజకీయాల్లోకి వచ్చానని, ఆయన ఆశయాల మేరకు పని చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సంస్థ డైరెక్టర్ నారగాని ఆంజనేయప్రసాద్, కౌన్సిలర్లు బత్తిన దాసు, పార్టీ నాయకులు కుంచె దుర్గాప్రసాద్, బీజేపీ నాయకులు పంతం గజేంద్ర, వైసీపీ నాయకులు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.



బందరు బస్టాండు సెంటర్‌లో లచ్చన్న విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ళ, ఎమ్మెల్సీ అర్జునుడు, చైర్మన్ బాబాప్రసాద్

జాతీయ స్థాయి పోటీల్లో మోపిదేవి విద్యార్థికి బంగారు పతకం



మోపిదేవి : జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన మోపిదేవి జడ్పీ పాఠశాల విద్యార్థి గొరిపర్తి గోపీకృష్ణ బంగారు పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరిశె వెంకటేశ్వరరావు చెప్పారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో హెచ్‌ఎం మాట్లాడుతూ అండర్-13 విభాగం సాఫ్ట్‌బాల్ పోటీలు ఈ నెల 9,10,11 తేదీల్లో నెల్లూరులో జరిగినట్లు చెప్పారు. పాఠశాలకు చెందిన గోపీకృష్ణ ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొని జాతీయస్థాయి పోటీల్లో ప్రథమస్థానం సాధించాడన్నారు. అత్యంత ప్రతిభ కబనర్చిన విద్యార్థికి బంగారు పతకం, సర్టిఫికెట్‌ను ప్రదానం చేసినట్లు హెచ్‌ఎం తెలిపారు. విద్యార్థిని హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ కె.పూర్ణచంద్రరావు, పీడీ ఎ.వి.రమణ, వ్యాయామోపాధ్యాయులు రాజశేఖర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మోపిదేవి విద్యార్థులు



మోపిదేవి : రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మోపిదేవి జడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పరిశె వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. అండర్-16 విభాగంలో కడప జిల్లా జమ్మలమడుగులో జరిగే బేస్‌బాల్ పోటీలకు పాఠశాల నుంచి 8 మంది బాలికలు, నలుగురు బాలురు ఎంపికయ్యారు. వారిలో డి.గౌతమి, ఎం.నాగలక్ష్మి, టి.పూజిత, టి.నీలిమ, ఎన్.సారిక, ఎన్.సాహితి, నాగలక్ష్మి, వాసంతిలు ఎంపికయ్యారు. బాలురలో మణికంఠ, ఆకాష్, యశ్వంత్‌కుమార్, వసంతరావులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎంతోపాటు పాఠశాల స్టాఫ్ సెక్రటరీ ఎ.నాగచెంచయ్య, పీడీ ఎ.వి.రమణ, వ్యాయామోపాధ్యాయులు రాజశేఖర్‌లు అభినందించారు.

టెన్నికాయిట్ జిల్లా జట్టుకు గంగాధరపురం విద్యార్థులు



జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులతో సెలక్షన్ కమిటీ సభ్యులు

నూజివీడు: అనంతపురం జిల్లా కదిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్ -14)టెన్నికాయిట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్ల ఎంపిక బుధవారం నూజివీడు ఎస్.ఆర్.ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుర జట్టుకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గంగాధరపురానికి చెందిన రవికుమార్, టి.శ్రీనివాస్, ఈదరకు చెందిన బి.ఆనంద్, చీమలపాడుకు చెందిన షేక్ అజయ్‌తుల్లా, నూజివీడుకు చెందిన డి.సతీష్‌లు ఎంపిక కాగా బాలికల జట్టుకు జిల్లాపరిషత్ గంగాధరపురానికి చెందిన బాలికలు పి.కావ్య, ఎం.సునంద, కె.హరిత, వి.రవళిక, పూజితలు ఎంపికయ్యారు. బాలికల జట్టుకు ఎంపికైన వారు మొత్తం గంగాధరపురానికి చెందిన విద్యార్థినిలే అవ్వడం విశేషం. ఈ కార్యక్రమాన్ని ఎస్.ఆర్.ఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదన్‌కుమార్, పీఈటీలు నాగరాజు, రత్నరాజు, భాస్కర్, కృష్ణ తదితరులు పర్యవేక్షించారు. ఎన్నికైన క్రీడాకారులను అసోసియేషన్ సెక్రటరీ డి.సూర్యనారాయణ అభినందించారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో హీల్ విద్యార్థుల ప్రతిభ

ఆగిరిపల్లి: జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో హీల్ ప్యారడైజ్ పాఠశాల విద్యార్థులు పలువిభాగాల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆగస్ట్ 14న విజయవాడ ఆంధ్రాలయోలా కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ -14 బాలురవిభాగంలో ఎ.వెంకటేష్ 600మీటర్ల పరుగుపందెంలో మొదటిస్థానం, షాట్‌పుట్‌లో ద్వితీయస్థానం సాధించాడు. ఎం.రవితేజ లాంగ్‌జంప్‌లో మొదటిస్థానం సాధించాడు. అండర్ -14 బాలికల విభాగంలో ఎం.త్రివేణి లాంగ్‌జంప్‌లో, ఎం.హారిక షాట్‌పుట్‌లో ప్రథమస్థానంలో నిలిచారు. అండర్ -16 బాలుర విభాగంలో ఆర్.వెంకటేష్ 600 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానం, సిహెచ్.దయావర్ధన్ డిస్కస్‌త్రోలో మొదటిస్థానం, ఎం.భార్గవ్‌కుమార్ డిస్కస్‌త్రోలో ద్వితీయస్థానం సాధించాడు. అండర్ -16 బాలికల విభాగంలో కావ్య షాట్‌పుట్‌లో ద్వితీయస్థానం సాధించింది. అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హీల్‌ప్యారడైజ్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, సీఈవో అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ శోభావాణి, పీఈటీ బి.వెంకట్‌లు అభినందించారు.



అథ్లెటిక్స్‌లో ప్రతిభకనబర్చిన విద్యార్థులతో హీల్ సిబ్బంది

చదరంగంలో భాష్యం విద్యార్థి ప్రతిభ

మచిలీపట్నం-టౌన్ : ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ టోర్నీలో బందరుకు చెందిన భాష్యం పాఠశాల 6వ తరగతి విద్యార్థి జంపాన శివరామకృష్ణ 8వ స్థానంలో నిలిచాడు. అండర్-15 సబ్ జూనియర్స్ విభాగంలో ఎంపికైన టాప్-30 మందిలో శివరామకృష్ణ 8వ స్థానంలో నిలవడం విశేషం. ఈ సందర్భంగా విజేత శివరామకృష్ణను బుధవారం భాష్యం ప్రిన్సిపాల్ కె.సత్యప్రియ, చెస్ మాస్టర్ కె.సత్యనారాయణ, కోచ్ నంబూరి శ్రీధర్‌లు అభినందించారు.



బహుమతి అందుకుంటున్న శివరామకృష్ణ

వ్యవసాయ హబ్‌గా రాష్ట్రం

నందిగామ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార సభలో మంత్రి కొల్లు రవీంద్ర

నందిగామ: రానున్న రోజుల్లో రాష్ట్రం వ్యవసాయ హబ్‌గా మారనుందని క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం నందిగామ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన కొల్లు మాట్లా డుతూ, ప్రతిపక్ష నేత .జగన్‌పై విరుచుకుపడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబును కాల్చి చంపాలన్న ప్రతిపక్ష నాయకుడు జగన్‌ను నంద్యాల ఓటర్లు తమ ఓటు బుల్లెట్లతో భూస్థాపితం చేస్తారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం దిక్కుతోచని స్థితిలో ఉన్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న చంద్రబాబుకు, పదవీ కాంక్షతో పిచ్చి ప్రేలాపనలు పేలుతున్న జగన్‌కు ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రైతుల ఆశల సౌధం పోలవరం నిర్మాణంలో కూడా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా వెనుకడుగు వేయకుండా పురుషోత్తపట్నం పూర్తి చేసిన ప్రభుత్వం త్వరలో చింతలపూడి కూడా నిర్మించి తీరుతుందన్నారు. ప్రజలు చంద్రబాబుకు అండగా నిలిచి రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన నందిగామ మార్కెట్ యార్డుకు చైర్మన్‌గా ఎంపికైన చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు కష్టపడి పని చేసి రైతులకు సేవలందించాలని కోరారు. శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు ఎ.ఎస్.రామకృష్ణ, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, కంచికచర్ల ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నందిగామ ఏఎంసీ పాలకవర్గ సభ్యులు



చిరుమామిళ్ల శ్రీనివాసరావును సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు

అంకిత భావంతో పని చేసి యార్డు ద్వారా రైతులకు సేవలందిస్తానని నందిగామ ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. బుదవారం జరిగిన ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రైతులకు అందు బాటులో ఉండి సేవలందిస్తాన న్నారు. సుబాబుల్, మిర్చి, పత్తి తదితర పంటలు యార్డు ద్వారా విక్రయాలు చేపట్టి గిట్టుబాటు ధరలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో డొంకరోడ్ల అభివృద్ధి, పశు వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తానన్నారు. రైతులు కూడా యార్డుకు సహకరించి అభివృద్ధిని సాధించాలన్నారు. యార్డు కార్యదర్శి గోవిందు చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ మహకాంళి కోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులతో సామూహికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. పలువురు టీడీపీ నాయకులు పాలకవర్గ సభ్యులను అభినందించారు.

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

నిరీక్షణ

- 80 ఏళ్ళుగా సర్కారుతోటలో రజకుల నివాసం
- పట్టాలు కోసం ఎదురుచూపులు

మచిలీపట్నం-టౌన్ : బ్రిటీష్ పరిపాలన నుంచి సర్కారుతోటలో రజకుల చెరువు వద్ద నివసిస్తున్న ప్రజలకు ఇప్పటివరకు పట్టాలు లేవు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. పట్టాల కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతూనే ఉన్నారు. అయినా ప్రయోజనం శూన్యం. అయితే ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వుల మేరకు తమకు పట్టాలు వస్తాయని సర్కారుతోట ప్రజలు ఆశిస్తున్నారు. బ్రిటీషు వారి కాలంలో రజకుల చెరువు ఉండే ప్రాంతంలో సర్కారు వారి గుర్రాలు ఉండేవి. గుర్రపు శాలల్లోని గుర్రాలకు ఇక్కటి ప్రజలు సేవలు చేసేవారు. బ్రిటీషువారి దుస్తులకు ఈ ప్రాంతం వారు చలువ చేసి అందించేవారు. ఈ సేవలకు మెచ్చి బ్రిటీషు వారు ఇక్కడి రజకులకు చెరువు, చుట్టుపక్కల ప్రాంతాన్ని ఇచ్చారు. ఇలా 80 ఏళ్ళ నుంచి ఇక్కడ రజకుల కుటుంబాల వారు జీవిస్తున్నారు. ప్రస్తుతం రజకుల చెరువు వీరికి వినియోగించుకునే విధంగా లేదు. చెరువులో చుట్టుపక్కల డ్రెయిన్ నీరు చేరుతోంది. చుట్టు పక్కల ఇళ్ళ వారికి పట్టాలు లేవు. ఎ.వి.ఎస్.రెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో 1978లో ఈ ప్రాంతంలోని బీసీలు నివసించేందుకుగాను లేఔట్ ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి ఈప్రాంతంలోనే ప్రజలు జీవనం గడుపుతున్నారు. ఎక్కువ మంది రెక్కాడితే కాని డొక్కాడని వారే. కాగా ప్రభుత్వం దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర స్థానిక ఆర్అండ్‌బీ అతిధి గృహంలో పట్టాలు ఇచ్చారు. ఇదే తరహాలో తమకు కూడా పట్టాలు ఇవ్వాలని సర్కారుతోట రజకుల వీధి ప్రజలు కోరుతున్నారు.


సర్కారుతోటలో రజకుల వీధిలో రజకుల ఇళ్ళు

మంత్రి రవీంద్రకు చెప్పాం
- తాడికొండ బసవ పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు



ఎన్నికల సమయంలో మంత్రి కొల్లు రవీంద్ర సర్కారు తోట రజకుల వీధి వారికి పట్టాలు ఇప్పిస్తామని వాగ్దానం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి రవీంద్రను కోరాం. తహసీల్దారుతో నివాసుల పరిస్థితిపై విచారణ జరుపుతున్నారు. విచారణ పూర్తయిన తరువాత మంత్రి పట్టాలు ఇస్తారని ఆశిస్తున్నాం.

పట్టాలు ఇస్తే సమస్యలకు పరిష్కారం
- వానపాముల వెంకటేశ్వరప్రసాద్, స్థానికుడు



రజకుల వీధిలో 80 ఏళ్ళ నుంచి ప్రజలు నివసిస్తున్నారు. వీరికి పట్టాలు ఇస్తే చాలా సమ స్యలకు పరి ష్కారం ఏర్పడుతుంది. అధి కారిక పూర్వకంగా ఇళ్ళ అమ్మ కాలు, ఇతర లావాదేవీలు జరగడం లేదు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళ స్థలాలు, పక్కా ఇళ్ళు ఇవ్వాలని కోరుతున్నాం.


నెట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు

దివ్యాంగుల సంక్షేమానికి కృషి
- మంత్రి రవీంద్ర

మచిలీపట్నం-టౌన్ : దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరులో బుధవారం వికలాంగుల కోటాలో ప్రభుత్వం మంజూరుచేసిన నెట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. లబ్ధిదారుడు వీరమల్లి నాగరాజు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ వికలాంగుల కోటాలో ఇచ్చిన రుణంతో నెట్ సెంటర్‌ను ప్రారంభించానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు 19న

మచిలీపట్నం-టౌన్ : భావతరంగిణి ఆధ్వర్యంలో ఈనెల 19న స్థానిక మహతి కళావేదికపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు భవిష్య తెలిపారు. వార్షికోత్సవాల సందర్భంగా 19న చేబ్రోలు రాజసులోచన స్వరలహరి, జి.నాగమణి జానపద కోలాటం, మోకా మాధవరావు గజల్ గానం, గాయిని రాధికా సుబ్రహ్మణ్యం గీతలహరి, కృష్ణ సునందప్రియ అందెల రవళి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.

19న దరఖాస్తుతో పాటు ధ్రువీకరణపత్రాలు సమర్పించాలి

మచిలీపట్నం-టౌన్ : పురపాలక సంఘ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు ఈనెల 19న మెప్మా విభాగంలో తమ దరఖాస్తు కాపీలతో పాటు ఆధార్, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాల కాపీలను సమర్పించాలని మునిసిపల్ కమిషనర్ ఎం జస్వంతరావు తెలిపారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ నారదముని తదితరులు

మీఇంటికి- మీభూమిని సద్వినియోగం చేసుకోండి

మచిలీపట్నం-రూరల్ : మీ ఇంటికి - మీ భూమి ద్వారా రైతు సమస్యలు పరిష్కారానికే గ్రామసభలని తహసీల్దార్ నారదముని అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎస్.ఎన్.గొల్లపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ యంత్రాగాన్ని ఒక చోటకు చేర్చి రైతు సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, అడంగల్ విస్తీర్ణంలో లోపాలు, వారసత్వ హక్కులు తదితర రైతు సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్ గొల్లపాలెం సర్పంచ్ మట్టా మోహననాంచరయ్య, సుల్తానగరం గ్రామ సర్పంచ్ మట్టా వెంకటదాసు, ఎంపీటీసీ సభ్యుడు కొల్లూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రోజా పర్యటనను ఎవరడ్డుకుంటారో చూస్తాం
- వైసీపీ మహిళా నాయకురాలు తాడిబోయిన

మచిలీపట్నం-రూరల్ : రోజాపై టీడీపీ మహిళా కార్యకర్తలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, బందరులో రోజాను అడ్డుకునేందుకు ఎవరొస్తారో చూస్తామని వైసీపీ మహిళా నాయకురాలు తాడిబోయిన విజయలక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని కార్యాలయంలో వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే రోజా ముఖ్యమంత్రి చంద్రబాబును ఎండ గడుతుందనే అక్కసుతో రోజాపై మహిళ టీడీపీ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడం సబబు కాదన్నారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో, బయట రోజా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడుతుందని, దీంతో వైసీపీకి మరింత క్రేజ్ వస్తుందనే భయంతో టీడీపీ ఇలా వ్యవహరిస్తుందని వైసీపీ మహిళ విభాగం నాయకురాలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ధనికొండ నాగమల్లేశ్వరీ, మటా తులసీ, పాలపద్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తాడిబోయిన విజయలక్ష్మీ, తదితరులు

వరిలో యాజమాన్యపు పద్ధతులతో లబ్ధి

మచిలీపట్నం-రూరల్ : వరిలో యాజమాన్యపు పద్ధతుల ద్వారా రైతులు లబ్ధి పొందుతారని రైతు శిక్షణ కేంద్రం, విజయవాడ అధికారి కవిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరిశేపల్లిలో సమగ్ర కలుపు మొక్కల నివారణ, యాజమాన్య పద్ధతులపై రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కలుపు మొక్కలను సేద్యం, యంత్ర పరికరాలు, జీవ రసాయన, రసాయన పద్ధతుల ద్వారా నివారించవచ్చునని రైతులకు తెలిపారు. కలుపు నివారణను రైతులు అరికట్టకల్గితే పూర్తి స్థాయిలో వరి సాగు సిరులను పండిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద నరిశెట్టి రత్తయ్య, మండల వ్యవసాయ శాఖాధికారి జి.గీతాదేవి, ఏఈవోలు రెడ్డిప్రసాద్, చిత్తరంజన్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రైతు శిక్షణ కేంద్రం విజయవాడ, అధికారి కవిత, తదితరులు



దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

మండల పరిధిలోని చిన్నాపురం గ్రామంలో ముగ్గురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు బుధవారం ఎంపీడీవో జి.వి.సూర్య నారాయణ పంపిణీ చేశారు. చిన్నాపురంలో ఈ నెల 12న పల్లె నిద్రలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు ముగ్గురు దివ్యాంగులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద మురాల వెంకటేశ్వరరావు, బుద్దాల సునీత, కొండపల్లి గోపిరాజులకు సైకిళ్ల పంపిణీ చేశారు.

- మచిలీపట్నం-రూరల్

ఆంధ్రజ్యోతి మచిలీపట్నం
5
కృష్ణా ●గురువారం 17 ఆగస్టు 2017
మచిలీపట్నం । మచిలీపట్నం రూరల్

రోడ్లపై తిరిగే పశువులను నియంత్రించండి

మచిలీపట్నం-టౌన్ : రోడ్లపై తిరిగే పశువులను నియంత్రించాలని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పోలీసులను ఆదేశించారు. బుధవారం సెట్ కాన్ఫరెన్సులో ఎస్పీ మాట్లాడుతూ ప్రధాన రహదారులపై పశువుల సంచారం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిని తక్షణం అరికట్టాలన్నారు. దీనిపై పశువుల యజమానులకు తొలుత అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం జరిమానా పద్ధతిలో నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులతో పాటు మునిసిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ఈ సమస్యను అధిగమించాలని ఆయన సూచించారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలి



ధర్నా నిర్వహిస్తున్న దళిత జేఏసీ నాయకులు

● దళిత జేఏసీ ధర్నా

మచిలీపట్నం-టౌన్ : మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు దళితుల మనోభావాలను కించపరిచేవిగా ఉన్నాయంటూ స్థానిక లక్ష్మీటాకీసు సెంటర్‌లో బుధవారం దళిత జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దళిత జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో పలువురు నాయకులు ప్రసంగిస్తూ మంత్రి ఆది నారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో జక్కుల ఆనందబాబు, చంద్రశేఖర్, గుమ్మడి విద్యాసాగర్, ఎం.ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, కొక్కిలిగడ్డ శరత్‌కుమార్, వేణు, బేతపూడి రవి, మనోహర్, భూపతి అంబేద్కర్, బి.రామారావు, ప్రసాద్, శీనయ్య, కె.సునీల్, చుక్కా రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో నాయకులు ఫిర్యాదు చేశారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్, యెండూరి సురేష్ తదితరులు

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

మచిలీపట్నం-టౌన్ : పట్టణంలో వాసవీ క్లబ్ విద్యార్థులకు, వృద్ధులు, దివ్యాంగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. స్థానిక ఒకటవ వార్డులోని దేవుని చెరువులోని మునిసిపల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు వాసవీక్లబ్ అందించిన నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్స్, పెన్సిళ్ళను ఆయన అందజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించిన యూనిఫాంను అందించారు. వాసవీక్లబ్ అధ్యక్షుడు యెండూరి సురేష్ మాట్లాడుతూ తమ క్లబ్ పక్షాన పేద విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు సాతులూరి నాంచారయ్య, కౌన్సిలర్ బత్తిన దాసు, నందనరావు, సన్నిధి నాగసాయిశ్రీనివాస్, వేముల శ్రీను, పద్మనాభుని శేఖర్ పాల్గొన్నారు.

వైభవంగా గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

మచిలీపట్నం-టౌన్ : నవీన్‌మిట్టల్ కాలనీలో నూతనంగా నిర్మించిన విజయ గంగానమ్మ తల్లి దేవాలయంలో బుధవారం వైభవంగా గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. సర్పంచ్ జొన్నల పాండు రంగారావు దంపతులు పీటల మీద కూర్చుని మండపారాధన, ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, కుంచే నాని, మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు మేకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.



పూర్ణాహుతిలో పాల్గొన్న సర్పంచ్ జొన్నల పాండు రంగారావు, టీడీపీ నాయకులు గోపీచంద్

నిర్మల హైస్కూల్ క్రీడాకారుల ప్రతిభ

మచిలీపట్నం-టౌన్ : హైదరాబాద్ జెజె ఇండోర్ స్టేడియంలో ఈనెల 12, 13 తేదీల్లో జరిగిన కరాటే పోటీల్లో స్థానిక నిర్మలా హైస్కూల్ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. కరాటేలో కటా విభాగంలో కె.మణికంఠ, శ్రావణ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా పాఠశాలలో బుధవారం జరిగిన సభలో విజేతలను ప్రిన్సిపాల్ సిస్టర్ బిందు, కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు అభినందించారు.

గ్రామీణ డాక్ సేవకుల సమ్మె

మచిలీపట్నం-టౌన్ : ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు పెంచాలంటూ బుధవారం బందరు డివిజన్ పరిధిలోని గ్రామీణ డాక్ సేవకులు సమ్మె నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి ప్రకాష్, పట్టణ కమిటీ అధ్యక్షుడు వినోద్‌రావు నాయకత్వంలో ఈ సమ్మె నిర్వహించారు.

వైభవంగా విజయగణపతి విగ్రహ ప్రతిష్ఠ

మచిలీపట్నం-టౌన్ : శివగంగ వద్ద నూతనంగా నిర్మించిన గణపతి ఆలయంలో బుధవారం విజయగణపతి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మచిలీపట్నం-టౌన్ : పట్టణంలో గురువారం స్థానిక ఇంగ్లీషుపాలెం, సుకర్లాబాద్, పరాసుపేట, బచ్చుపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాస్‌బాబు తెలిపారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు రేపు

మచిలీపట్నం-టౌన్ : బందరు బచ్చుపేట వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో వేంకటేశ్వర భక్త సమాజం, ఆర్యధర్మ పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి జక్కా ధర్మారాయుడు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మచిలీపట్నం-టౌన్ : సాఫ్ట్‌వేర్ ఇంజనీరు దివంగత శీతాల దినేష్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిలంకుర్తి పృథ్వీప్రసన్న, కౌన్సిలర్ కాగిత జవహర్‌లాల్, ఆర్టీసీ కార్మిక సంఘ నాయకులు ఈశ్వరరావు, మానేపల్లి సందీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 15 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 15 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 15 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్‌ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 15 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

రైతుబజార్ ధరలు



టమాటో 34.00, వంగ 24.00 బెండ 14.00, పచ్చిమిర్చి 28.00, కాకర 14.00, బీర 14.00, క్యాబేజి 17.00, క్యారెట్ 52.00, దొండ 14.00, బంగాళాదుంప 13.00, ఉల్లిపాయలు 29.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 14.00, సొర 5, పొట్ల 13, అరటి 8, చిక్కుడుకాయలు 32, చామ 26.00, మునగ 5, ఆకుకూరలు కట్ట 2.00, కంద 26.00, బీట్‌రూట్ 26.00, కీరదోస 20.00, బీన్స్ 58.00, కాప్సికం 46.00, అలచంద 24.00, విడి గోంగూర కేజి 40.00, చిలకడదుంప 22.00, నిమ్మకాయలు 12.00, బొప్పాయి 15.00, కొత్తిమీర 10, పొదీనా 6, మామిడి 10, కొబ్బరికాయలు 16, అల్లం కేజి 62.00, వెల్లుల్లి కేజి 70.00, ముల్లంగి 7.00

గౌతు లచ్చన్నకు ఘననివాళి

చల్లపల్లి : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ గౌతు లచ్చన్న 109వ జయంతి కార్యక్రమం చల్లపల్లిలో బుధవారం ఘనంగా జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక ఏటీఎం సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, డీసీ ఛైర్మన్ దిలీప్‌కుమార్, ఉపసర్పంచ్ నాని, యార్లగడ్డ శ్రీనివాసరావులు గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మోర్ల ప్రసాద్, కోనేరు బలరాం, గోవాడ చంటి, బెల్లంకొండ అర్జునరావు, పరిశె మౌళి, షేక్ నబీషోరి, వేముల అంకంబొట్లు, బుల్లా కిషోర్, నర్రా సురేంద్ర, బెల్లంకొండ పోతురాజు, శ్రావణం కృష్ణ, గొరిపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

'వనం-మనం'కు ప్రాధాన్యతనివ్వాలి

పాత ఎడ్లంక (అవనిగడ్డ రూరల్): వనం - మనం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని ఎంపీటీసీ సభ్యుడు దోవా పిచ్చియ్య అన్నారు. పాత ఎడ్లంకలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ గ్రామాన్ని ఉద్యానవనంలా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో వనం-మనం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంబడి మామిడి, ఉసిరి, చింత చెట్లను నాటారు. పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్‌వాండ్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టీయు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

ఉమామహేశ్వర దేవస్థానం నూతన పాలకవర్గం

గూడూరు : మండల పరిధిలోని కంకటావ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమామహేశ్వర వేణుగోపాల వెంకటాచల స్వామి దేవస్థానానికి ధర్మకర్తల మండలి ఎన్నికైనట్టు ఆలయ మేనేజరు తిక్కిశెట్టి వీరవెంకట మోహనరావు తెలిపారు. మచిలీపట్నం డివిజన్ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పర్యవేక్షణలో పెన్నేరు సోమేశ్వరరావు ఛైర్మన్‌గా, బూరగడ్డ సాంబశివరావు, వేముల వెంకటాచలం, సుంకర తేజోపతి, పోతార్లంక సత్యనారాయణ, గోపాలరావు, వీరమల్లు రమేష్, వేదాంతం శేషభట్టాచార్యులు పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైనట్టు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు



ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత

గూడూరు : గ్రామీణ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. మండల పరిధిలోని కంకటావ గ్రామంలో ఉమామహేశ్వర వెంకటాచల వేణుగోపాలస్వామి దేవస్థానానికి ఎంపికైన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు అలుపెరగని కృషి చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. ఆలయాల అభివృద్ధి విషయంలో గాని, గ్రామాలలో రహదారుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన పెన్నేరు సోమేశ్వరరావు, పాలకవర్గ సభ్యులను అభినందించారు. అనంతరం గ్రామంలోని శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ స్థానంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు గోపాలకృష్ణగోఖలే, సర్పంచ్ గోళ్ల శేషుకుమారి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బూరగడ్డ శ్రీకుమార్, డీసీ ఛైర్మన్ పోతనస్వామి, ఎంపీటీసీ సభ్యురాలు వాకా అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

గూడూరు : పోతేపల్లి యోగా కేంద్రం నిర్వాహకులు మండల పరిధిలోని కప్పలదొడ్డిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యసేవలు అందించాలనే దృక్పథంతో శిబిరాన్ని నిర్వహించినట్టు నిర్వాహక కమిటీ సభ్యులు మల్లికార్జునుడు తెలిపారు. పెడన పట్టణానికి చెందిన డాక్టర్ నగేష్, వైద్య బృందం 150 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందులు, టానిక్‌లు ఉచితంగా అందజేశారు.

అభినందనలు

పెడన-రూరల్ : విధి నిర్వహణలో బాధ్యతలు గుర్తించి పనిచేయడం వల్లే పలువురి మన్ననలు పొందుతారని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. మండల సర్వేయర్‌గా పనిచేస్తున్న ఫర్వీన్ సుల్తానాకు ఆగస్టు 15న ఉత్తమ సేవా అవార్డు అందుకున్న నేపథ్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సర్వేయర్‌కు దుశ్శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కుమార్, ఆర్ఐ అనీల్‌కుమార్, వీఆర్వోలు ప్రసాద్, హరికృష్ణ, వెంకటేశ్వరరావు, రహీం పాల్గొన్నారు.

'మీ ఇంటికి-మీ భూమి'



చోడవరంలో గ్రామసభ నిర్వహిస్తున్న తహసీల్దార్

పెడన-రూరల్ : ప్రభుత్వ అధికారులు గ్రామాలలోని ప్రజల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించడమే 'మీ ఇంటికి మీ భూమి' అని తహసీల్దార్ ఎంవి సత్యనారాయణ అన్నారు. బుధవారం చోడవరం, నేలకొండపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆర్ఐ అనీల్‌కుమార్, సర్పంచ్‌లు బూసం అంకకుమారి, రాజీవ్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మె

బంటుమిల్లి : గ్రామీణ డాక్‌సేవక్ ఉద్యోగుల న్యాయ పరమైన కోర్కెలు సాధించే వరకు సమ్మె నిరంతరం కొన సాగుతుందని డివిజన్ కార్యదర్శి ప్రకాష్ పేర్కొన్నారు. దేశంలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న తంతితపాలా శాఖలో భాగమైన గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు దాదాపు 2లక్షల 70 వేల మంది సమ్మె బాట పట్టారు. డివిజన్ కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ, 160 సంవత్సరాల చరిత్ర గల భారతదేశంలో గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు దయనీయమైన స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. 2015 పే రివిజన్ కమిషన్‌ను ఇంతవరకు అమలు పర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 3, 4 గంటల డ్యూటీ అంటూ ఏడెనిమిది గంటలు పనిచేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నుంచి దేశ వ్యాప్తంగా ఉద్యోగులు సమ్మె బాట పట్టడంతో పోస్టల్ వ్యవస్థ దాదాపు స్తంభించి పోయింది.

'లాక్డ్ హౌస్ మానిటరింగ్' సిస్టంపై అవగాహన

పెడన : గృహ యజమానులు ఊరు వెళ్ళినప్పుడు వారి గృహాలలో చోరీలు జరగకుండా చూసేందుకు పోలీసుశాఖ ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంపై ఎస్సై గణేష్‌కుమార్ స్థానిక విజయానంద డిగ్రీ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఆండ్రాయిడ్ మొబైల్ గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఇంటి అడ్రస్‌తోపాటు సెల్ నెంబరును పొందు పర్చి రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్టర్ చేయించుకున్న తరువాత ఓటీపీ నెంబర్‌తో యూజర్ ఐడీ వస్తుందన్నారు. ఊళ్లకు, యాత్రలకు వెళ్లినప్పుడు ఈ యూజర్ ఐడీతో యాప్‌లోని రిక్వెస్ట్ పోలీస్ వాచ్ ద్వారా ఫలానా రోజు ఇంట్లో ఉండమని సమాచారం ఇస్తే పోలీసు సిబ్బంది ఇంటికి వచ్చి సీసీ కెమెరా, మోడెం అమర్చి చోరీలు జరగకుండా చూస్తారని ఎస్సై వివరించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ శివాజీ, ఎస్సై-2 కె.వి. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి క్షమాపణ చెప్పాలి: మాల మహానాడు

బంటుమిల్లి : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి మంత్రి పదవి నుంచి తొలగించాలంటూ మాలమహానాడు సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో మాలమహానాడు మండల అధ్యక్షుడు అర్జా రాజు ఆధ్వర్యంలో పలు దళిత సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ, దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబుకాదని, బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మంత్రి ఆదినారాయణ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయబోగా పోలీసులు అడ్డుకుని దిష్టిబొమ్మను తరలిస్తున్న నేపథ్యంలో వివాదం నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోలీసులు ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా కార్యదర్శి సాల్మన్‌రాజు, పోసిన మోహనరావు, బేతపూడి రవి, కిరణ్‌కుమార్, నారాయణ, విజయకుమార్, పలు గ్రామాల దళిత నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా గంగానమ్మ ప్రతిష్ఠోత్సవం

బంటుమిల్లి : మండల పరిధిలోని మణిమేశ్వరంలో గ్రామ దేవత గంగానమ్మ ప్రతిష్ఠామహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. నూతనంగా నిర్మించిన దేవాలయంలో గంగానమ్మ దేవతను గ్రామప్రముఖులు వేదమంత్రాల నడుమ ప్రతిష్ఠించారు. సర్పంచ్ దింటకుర్తి మధుసూదనరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

'మీ-సేవా' ప్రారంభం

బంటుమిల్లి : మండల పరిధిలోని నాగేశ్వరరావు పేట పంచాయతీ పరిధిలో గల జానకిరామపురంలో బుధవారం సర్పంచ్ తాతా మహాలక్ష్మి మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీ సేవాకేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజా, తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం రేపు

కృత్తివెన్ను: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎమ్డీవో రత్నగిరిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 3గంటలకు జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు హాజరవుతారని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

పారిశుధ్య పరిస్థితిని మెరుగుపరుస్తాం



పారిశుధ్య కార్మికులకు డస్ట్‌బిన్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ ఆనందప్రసాద్

పెడన : ఇంటింటి చెత్త సేకరణ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసి పట్టణ పారిశుధ్య పరిస్థితిని మెరుగుపరుస్తామని ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్ అన్నారు. ఈ పథకం అమలుకు అవసరమైన డస్ట్‌బిన్లను బుధవారం ఆయన పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఇళ్ల వెంట వచ్చే పుష్‌కార్ట్‌లోని డస్ట్‌బిన్లలో మాత్రమే చెత్త వేయాలని సూచించారు. కాగా 23 మంది కార్మికులకు ఒక్కొక్కరికి మూడేసి డస్ట్‌బిన్లను ఛైర్మన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ సుబ్బారావు శానిటరీ మేస్త్రీలు నందమూరి వెంకటేశ్వర రావు, కైలా జ్ఞానప్రసాద్, రాజేష్, నాంచారయ్య పాల్గొన్నారు.

గౌతు లచ్చన్నకు ఘన నివాళి

పెడన : బడుగ, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం లచ్చన్న రాజీలేని పోరాటాలు చేశారని గ్రంథాలయాధికారి జి వెంకటేశ్వర రావు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పెడన శాఖ గ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నిస్వార్థంగా ప్రజలకు సేవలందించిన లచ్చన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శివార్జున విద్యాసంస్థల డైరెక్టర్ కాగిత శంకర సాంబశివరావు మాట్లాడుతూ, వ్యవసాయ, కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం లచ్చన్న ఇచ్చాపురం నుంచి తడ వరకు స్ఫూర్తిదాయకమైన పాదయాత్ర చేశారన్నారు. తొలుత లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామయ్య, లక్ష్మణ రావు, పుండరీకాక్షరావు, ఉదయ్ కిరణ్, నవీన్ పాల్గొన్నారు.



గౌతు లచ్చన్నకు నివాళులర్పిస్తున్న దృశ్యం

సులువుగా రెవెన్యూ సేవలు: తహసీల్దార్

నందివాడ: ప్రభుత్వం ప్రజలకు రెవెన్యూ సేవలు సులువుగా అందించేందుకు అనేక కార్యక్రమాలను రూపొందించిందని తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని ఇలపర్రులో మీ ఇంటికి మీ భూమి సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులకు మంజూరైన పాస్‌పుస్తకాలను ఆయన రైతులకు అందజేశారు. డిటి కిషోర్, ఆర్‌ఐ ప్రసాద్, సర్వేయర్ శేషగిరిరావు, సర్పంచ్ నానుపాత్రుని సత్యవతి, ఎంపీటీసీ సభ్యుడు బడాని దామోదరరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికే మీ భూమితో రైతులకు మేలు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్‌మస్తాన

గుడివాడ రూరల్: ప్రభుత్వం మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం చేపట్టడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ అన్నారు. బుధవారం 3వ విడత మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం తట్టివర్రు, రామనపూడి గ్రామాల్లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై గుత్తా మాట్లాడుతూ రైతు సేవలో రెవెన్యూ సిబ్బంది ఎల్లప్పుడు ఉండాలని చెప్పారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్‌మస్తాన మాట్లాడుతూ రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు అందజేశామన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడానికి తమ సిబ్బంది ఎళ్ళవేళలా ముందున్నారని తెలిపారు. కార్యక్రమంలో రామనపూడి సర్పంచ్ మసిముక్కు గోపాలకృష్ణ, తట్టివర్రు సర్పంచ్ కాకొల్లు రాజారెడ్డి పాల్గొన్నారు.



హోటల్‌ను ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ యలవర్తి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి

వినియోగదారుల నమ్మకాన్ని పొందాలి

గుడివాడ టౌన్: వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాభివృద్ధి సాధించాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులో నూతనంగా ఎఆర్ ప్లాజాలో హోటల్ ద్వారకాను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని సమీపంలో ఉన్నందున పట్టణంలో మరిన్ని వ్యాపార సంస్థలు ఏర్పాటుకు వ్యాపారులు ముందుకు రావాలన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా చంటి మాట్లాడుతూ మన్నికైన ఆహార పదార్థాలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, గొర్ల శ్రీను, హోటల్ ద్వారకా నిర్వాహకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత

గుడివాడ టౌన్: అసంఘటిత కార్మికులకు చంద్రన్న భీమా జీవితానికి ధీమానిస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక 11వ వార్డులో ఇటీవల ప్రమాదశాత్తు కాలువలో కాలుజారి పడి మృతిచెందిన కుందేటి మాచయ్య కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా రూ. 5 వేల చెక్కును బుధవారం మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రావి, యలవర్తిలు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తికి పార్టీ సభ్యత్వం ఉంటే కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మరో రూ. 2 లక్షలు సంక్షేమ నిధి సమన్వయకర్త నారా లోకేశ్ ద్వారా అందిస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో చంద్రన్న బీమా ద్వారా 147 మందికి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. కార్యక్రమంలో అంగడాల సతీష్, ముళ్లపూడి రమేష్‌చౌదరి, కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, టీడీపీ నేత వడ్డాది నాగరాజు, మహ్మద్ ఖాశిం, బీమా మిత్ర చల్లా రామతులసి పాల్గొన్నారు.

సాగు నీరందక బీడుగా...

గుడివాడ రూరల్: ప్రభుత్వ అధికారులు, నాయకులు సాగునీరు పుష్కలంగా అందిస్తున్నామని ఒక్క ఎకరం కూడా నీరు లేక ఎండిపోకూడదని చేస్తున్న ప్రకటనలు నీటి మూటలుగానే మారుతున్నాయి. గుడివాడ రూరల్ మండలం సిద్దాంతం, శెరీవేల్పూరు రెండు గ్రామాల పరిధిలో 500 ఎకరాల వరకు సాగునీరు అందక పంట పొలాలు బీడులుగా మారి ఉన్నాయి. ఆగస్టు వెళ్ళిపోతున్నా వరుణుడు పూర్తిగా కరుణించకపోవడం, పంట బోదెలలోకి నీరు రాకపోవడం వల్ల రైతులు ఎన్ని ప్రయత్నాలు చేసినా వారి పంట పొలాల్లో వరి నాట్లు వేయలేని పరిస్థితి నెలకొంది. గత రెండు సంవత్సరాల నుంచి సిద్దాంతం, వేల్పూరు గ్రామాల పరిధిలోని రైతులు ఖరీఫ్‌సాగుకు దూరంగా ఉన్నారు. దీనికి కారణం సాగునీరు రాకపోవడమే. ఈ సంవత్సరమైనా వరినాట్లు వేద్దామని రైతులు ప్రయత్నిస్తున్నారు.

తమ పొలాలకు నీరు అందించండని నీటిపారుదల అధికారులను వేడుకుంటున్నా ఫలితంలేదని వాపోతున్నారు. పంటలు పండాల్సిన పొలాల్లో పశువులు, గొర్రెలు మేత మేస్తున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి పంటలు లేకపోవడం వల్ల చాలామంది రైతు కుటుంబాలు అప్పులపాలయ్యారు. శెరీదింటకుర్రు సహకారం సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి లక్ష్మణరావు, రైతులు కలిసి గత రెండు నెలల నుంచి ఇరిగేషన్ అధికారులను ప్రాధేయపడుతున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. బుధవారం శెరీవేల్పూరు గ్రామానికి వచ్చిన కేంద్ర బృందానికి కూడా తమ సమస్య చెప్పామని వారు పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా తమ పొలాలు బీడు మార్చామన్నారు. నీరందించి ఆదుకోవాలని శెరీవేల్పూరు, సిద్దాంతం గ్రామాల పరిధిలోని రైతులు కోరుతున్నారు.



శెరీవేల్పూరులో నీరు అందక బీడులుగా పంట పొలాలు

నీరు ఇవ్వండి



శెరీవేల్పూరు, సిద్దాంతం పరిధిలోని 500 ఎకరాలకు పైగా భూముల్లో ఆగస్టు 17 వచ్చినా వరినాట్లు వేయలేదు. గత రెండు సంవత్సరాల నుంచి సాగునీరు లేకపోవడం వల్ల పొలాలను బీడు భూములుగా వదిలాం. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కాని, పంట కాలువకు డ్రాప్ వేయడం ద్వారాగాని పొలాలకు నీరు అందించాలని కోరుతున్నాం.

గుత్తా సురేంద్ర, రైతు

ఒక్క ఎకరం కూడా ఎండనివ్వం: రావి

గుడివాడ రూరల్: ముఖ్యమంత్రి వ్యవసాయ పొలాలన్నింటికి సాగునీటిని అందించడానికి కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కనుమలకోడు పంటకాలువ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఏర్పాటు చేయగా రావి గుత్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఎకరం పొలం కూడా ఎండిపోకుండా సీఎం చంద్రబాబు సాగునీరు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు రైతు రుణమాఫీ కాలేదని హాస్యాస్పదంగా మాట్లాడుతున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల మందపాడు, తట్టివర్రు, రామచంద్రాపురం, బిళ్ళపాడు, రామనపూడి గ్రామాలలోని రైతులందరూ తమ పొలాలను వరి సాగు చేసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. మొబైల్ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల వందలాది ఎకరాలలో వరి పంట పండించుకోవడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు కార్యక్రమంలో తట్టివర్రు సర్పంచ్ కాకొల్లు రాజారెడ్డి, మాజీ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

సబ్‌జైల్‌కు కుర్చీలు వితరణ

గుడివాడ (రాజేంద్రనగర్): గుడివాడ సబ్‌జైల్‌కు అవసరమైన 10 కుర్చీలను అర్బన్‌బ్యాంక్ డైరెక్టర్ చెరుకూరి రమేష్ బాబు బుధవారం జైలు సూపరింటెండెంట్ దుర్గారావుకు అందచేశారు. జైలులో సిబ్బంది కోసం కుర్చీలను అందజేసిన రమేష్‌బాబుకు సూపరింటెండెంట్ దుర్గారావు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దినవహి ఉమాకుమార్, జి. రవీంద్రనాథ్, దుర్గాప్రసాద్, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సబ్‌జైల్‌కు కుర్చీలను అందజేస్తున్న రమేష్

మాల మహానాడు మండల అధ్యక్షుడిగా రాంబాబు

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం బిళ్లపాడు గ్రామానికి చెందిన కర్రె వెంకటగిరిని మండల మాలమహానాడు అధ్యక్షుడిగా నియమించినట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మెండెం రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయనకు నియామక ఉత్తర్వులు బుధవారం అందజేశామన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు పొంగులేటి జయరాజు, తాళ్ళూరి డాల్ఫిన్, గొరిముచ్చు సురేష్, మెండె జోజిబాబు, శీలం కనకాంబరం, బాబురావు, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అధ్యక్షుడు రాంబాబు నుంచి నియామకపత్రం అందుకుంటున్న వెంకటగిరి

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	20	క్యారెట్	56	దోస	12	బీన్స్	56
దొండ	15	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	46
కాకర	12	ఉల్లిపాయలు	20	చేమదుంప	25		
మిర్చి	16	గోరుచిక్కుడు	19	క్యాబేజి	18		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	లై
భాస్కర్ 35 ఎంఎం :	జయ జానకి నాయక
శ్రీరామ్ :	శమంతకమణి
శ్రీలక్ష్మి :	బాహుబలి -2
శ్రీ బ్రహ్మ :	గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజీ :	నిన్ను కోరి
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(డి3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు :	జయ జానకి నాయక

బంటుమిల్లి రోడ్డు విస్తరణ
రెండు రోజుల్లో ప్రారంభిస్తాం: యలవర్తి

గుడివాడ టౌన్: బంటుమిల్లి రోడ్డు విస్తరణ పనులను రెండురోజుల్లో ప్రారంభిస్తామని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బంటుమిల్లి రోడ్డును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్. ప్రమోద్‌కుమార్ పలువురు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ నెల రోజుల్లో రెండు వైపులా డ్రైన్లు, ఎలక్ట్రికల్ స్తంభాలు, గ్రీనరీ, రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించామన్నారు. ఒకరిద్దరు మినహా ఇప్పటికే స్వతంత్రంగా 150 మంది రోడ్డు విస్తరణ పనులకు అనుకూలంగా షాపులను తొలగించుకున్నారని, ఆ ఇద్దరు కూడా రెండు రోజుల్లో షాపులను తొలగించుకోవాలని సూచించారు. 40 అడుగుల రోడ్డును అందంగా తయారు చేస్తున్నామన్నారు. రెండువైపులా డ్రైనేజికి ఆరు అడుగులు, రెండు వైపులా రోడ్డు మార్జిన్‌కు నాలుగు అడుగులు పోను 30 అడుగుల మేర రోడ్డు విస్తరణ జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అవసరాలు పెరిగిన రీత్యా ట్రాఫిక్ జఠిలంకాకుండా ఉండేందుకు బంటుమిల్లి రోడ్డు విస్తరణ అనివార్య మైందన్నారు. టీపీవో శేషగిరిరావు, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, విద్యుత్ ఏఈ కిరణ్‌కుమార్, మున్సిపల్ ఎంఈ చౌదరి, డీఈ కుబియా, కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, నెరుసు చింతయ్య, శొంఠి రామకృష్ణ, టీడీపీ నేతలు రమేష్‌చౌదరి, వడ్డాది నాగరాజు పాల్గొన్నారు.


బంటుమిల్లి రోడ్డును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి, మున్సిపల్ చైర్మన్ యలవర్తి, కమిషనర్ ప్రమోద్‌కుమార్

గడువు 19 వరకే

ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన, హౌస్‌ఫర్ ఆల్ పథకం క్రింద ఇళ్ళ స్థలాలకు ఎంపికైన 3,312 మంది లబ్దిదారులు తమ వాటా క్రింద చెల్లించే మొదటి విడత డిడీలు ఈ నెల 19వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు కేటగిరిలలో మొదటి విడతగా 2 వేలమంది డీడీలు బుధవారం అందజేశారన్నారు.

మిగిలిన లబ్ధిదారులు 19వ తేదీలోపు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. లబ్దిదారులు గడువులోపు తమ వాటా క్రింద డిడిలను తీసి సకాలంలో మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

రైతుల సమస్యలు నేరుగా పరిష్కారం

గుడ్లవల్లేరు: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించేందుకు పరిపాలనా యంత్రాంగాన్ని నేరుగా వారి గ్రామాలకే తీసుకువచ్చిందని గుడ్లవల్లేరు మండల టీడీపీ నాయకులు, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త కొసరాజు వెంకటాద్రిచౌదరి అన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 42 అర్జీలు రాగా ఆధార్ మార్పిళ్ళు 8 అక్కడికక్కడే సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌద రి, తహసీల్దార్ స్వర్ణమేరి, వీఆర్వో సుధారాణి, గ్రామ టీడీపీ అధ్యక్షులు వెనిగళ్ల నాగేశ్వరరావు, సూరపనేని వరదారామయ్య తదితరులు పాల్గొన్నారు.


రెవెన్యూ సదస్సులో ప్రసంగిస్తున్న వెంకటాద్రిచౌదరి

చిన్న శివాలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ఠ

గుడివాడ టౌన్: స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసి ఉన్న గౌరీశంకర స్వామి దేవస్థానం (చిన శివాలయం)లో అత్యంత వైభవంగా వినాయకస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రోశ్ఛరణల మధ్య స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతపల్లి విజయప్రసాద్, ఈవో యార్లగడ్డ వాసు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.


విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు, వీక్షిస్తున్న భక్తులు

బడుగు వర్గాల ఆశాజ్యోతి లచ్చన్న

గుడివాడ టౌన్: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహనీయులు సర్దార్ గౌతు లచ్చన్న అని పలువురు గౌడ సంఘీయులు పేర్కొన్నారు. స్థానిక పాత సంత బజారులోని శొంఠి దర్గారావు చౌక్‌లో మాజీ మంత్రి, రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమం గౌడ సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ గోవర్ధనరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ కౌన్సిలర్ మరీదు విజయలక్ష్మి, తెలుగు మహిళా పట్టణ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణిలు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై గౌతు లచ్చన్న అలుపెరుగని పోరాటం చేశారన్నారు. బీసీల అభ్యున్నతికి అవిశ్రాంత కృషి చేసిన గౌతు లచ్చన్న విగ్రహాన్ని గుడివాడలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘీయులు బడుగు వెంకటేశ్వరరావు, శొంఠి దామోదరరావు, మరీదు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నేతలు

కౌతవరంలో...

గుడ్లవల్లేరు: సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కౌతవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప నేత గౌతు లచ్చన్న అని పలువురు నివాళులు అర్పించారు. కౌతవరంలోని గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, ఈడే కృష్ణ, ఈడే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లకు అధిక ప్రాధాన్యం

నందివాడ: గ్రామాల్లో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీపీ పుట్టి శ్రీరావమ్మ అన్నారు. స్థానికంగా పంచాయతీ రక్షిత మంచినీటి పథకం వద్ద మండల పరిషత్ నిధులు రూ. 2 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ పుట్టి శ్రీరావమ్మ కొబ్బరికాయకొట్టి శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో మండల పరిషత్ నిధుల ద్వారా సాధ్యమైనంత వరకు సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దేశిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ పెయ్యల ఆదాం, తమిరిశ ఎంపీటీసీ సభ్యుడు నగుళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ పుట్టి శ్రీరావమ్మ

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు



18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

			19) సి	27) డి	35) సి
			20) బి	28) బి	36) బి
1) సి	7) బి	13) డి	21) ఎ	29) ఎ	37) బి
2) డి	8) సి	14) బి	22) బి	30) సి	38) సి
3) సి	9) సి	15) డి	23) డి	31) డి	39) డి
4) డి	10) డి	16) బి	24) డి	32) ఎ	40) ఎ
5) డి	11) సి	17) ఎ	25) సి	33) డి	
6) సి	12) డి	18) సి	26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్ టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐ ఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : లై
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

కోలాహలంగా అంకమ్మ విగ్రహ ప్రతిష్ఠ





అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు. విరాళం అందజేస్తున్న టీడీపీ నేత కొత్తూరు విఠల్

ముదినేపల్లి: మండలంలోని చేవూరుపాలెంలో నూతనంగా నిర్మించిన పరసా వంశీయుల అంకమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవం బుధవారం కోలాహలంగా జరిగింది. వందలాది మంది భక్తుల జయజయ ధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు. పరసా నాగరాజు, వడ్డికాసులు దంపతులచే ప్రముఖ విగ్రహ ప్రతిష్ఠాచార్యులు కూరాడ వెంకటరామ లింగేశ్వరశర్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాన్ని జరిపించారు. మండపారాధన, గర్తపూజ, పీఠన్యాసము తదితర కార్యక్రమాలతోపాటు అమ్మ విగ్రహం, పోతురాజుల గడల ప్రతిష్ఠ కుంభకుష్మాండ బలిగోదర్శనం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున అన్న సమారాధన జరిగింది.

సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్, పరసా వంశీయుల ప్రతినిధి పరసా విశ్వేశ్వరరావు దంపతులు, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని జగన్‌మోహన్‌రావు, మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహారావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు దావు నాగరాజు, పరసా సత్యనారాయణ తదితరులు ఆలయంలో పూజలు జరిపి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తెనాలి శ్రీ లక్ష్మీ శ్రీనివాస బృందంచే శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కథను ప్రదర్శించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రతిష్ఠోత్సవం ముగిసింది.

గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె



మండవల్లి: మండవల్లిలో గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కారించాలంటూ డిమాండ్‌చేస్తూ, బుధవారం నిరవధిక సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు బ్రాంచి అధ్యక్షుడు నారాయణరావు, కార్యదర్శి పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, నాయకులు లాజర్, మోహనరావు పాల్గొన్నారు.

కోలాహలంగా గంగానమ్మ జాతర

ముదినేపల్లి : మండలంలోని శ్రీహరిపురం గ్రామంలో బుధవారం గంగానమ్మ జాతర మహోత్సవం కోలాహలంగా జరిగింది. వందలాది మంది గ్రామస్థులు ఆలయంలో పూజలు జరిపారు. గ్రామంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించి సాంస్కృతిక ప్రదర్శనలు జరిపారు. అమ్మవారికి ఇంటింటా జలాభిషేకం జరిగింది. శ్రీహరిపురం, చేవూరుపాలెం గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన

మండవల్లి: మండవల్లిలోని శ్రీకృష్ణాలయంలో బుధవారం సాయంత్రం యాదవ్ సంఘంఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. కైకలూరు జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, మండవల్లి మాజీ సర్పంచ్‌లు చేబోయిన వీర్రాజు, బొడావుల కృష్ణారావు, గాంధీ ఆశ్రమం మాజీ చైర్మన్ బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, యాదవ్ యూత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్నకు ఘనంగా నివాళి

మండవల్లి: గౌతులచ్చన్న జయంతి సంద ర్భంగా మండవల్లిలో ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ గౌడసంఘం గౌవర అధ్యక్షుడు పోసిన చెంచురామారావు, మండవల్లి ఎస్సై మణికుమార్, మండవల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యార్లగడ్డ సత్యానారాయణ, మండవల్లి మండల గౌడ్ సంఘాధ్యక్షుడు శొంఠికుమారస్వామి, పడమటి గణేష్, కృష్ణాజిల్లా వైసీసీ ప్రధాన కార్యదర్శి చేబోయిన వీర్రాజు పాల్గొన్నారు.

వైభవంగా సీతారామలక్ష్మణుల..



చేవెంద్రపాలెంలో ప్రతిష్ఠించిన సీతారామ లక్ష్మణ విగ్రహాలు

ముదినేపల్లి: చేవెంద్రపాలెంలో సుమారు రూ. 14 లక్షల వ్యయంతో పునఃనిర్మించిన రామాలయంలో బుధవారం విగ్రహాల ప్రతిష్ఠోత్సవం వైభవంగా జరిగింది. అర్చకులు, ఉభయదాతలు శ్రీ గణపతి, హనుమాన్, సీతారామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గంగానమ్మ ఆలయంలో కూడా విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు జరిపారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన యాగశాలలో ఉభయదాతలుగా వ్యవహరించిన కూనపరెడ్డి కుటుంబీకులు బాబురావు, నాగేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు, నాగవెంకటేశ్వరరావు దంపతులు హోమం, మహా కుంబాభిషేకం, కుంభదర్శనం, ఇతర పూజా కార్యక్రమాలను నిర్వహించి పూర్ణాహుతిని జరిపారు. ప్రముఖ సైవాగమ పండితుడు ఐలూరి జైకిషోర్ ఆధ్వర్యంలో అర్చకులు విగ్రహ ప్రతిష్ఠోత్సవాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు పూజలు జరిపారు. సీతారామస్వామి శాంతి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది.

శాస్త్రీయ పద్ధతులతో అధిక దిగుబడులు



కోరుకొల్లులో శాస్త్రీయ పద్ధతులను వివరిస్తున్న వ్యవసాయ శాఖ ఏడీ సుబ్రహ్మణ్యం

కలిదిండి: వరిసాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలంటే శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం కోరుకొల్లు, ఎస్ఆర్‌పి అగ్రహారం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి మాట్లాడుతూ వెదజల్లిన వరిపొలాల్లో కలుపు నివారణకు యాజమాన్య పద్ధతులు పాటిచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేష్‌నాయుడు, వ్యవసాయ విస్తరణాధికారులు సృజన, హేమలత, ప్రియదర్శిని, ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నడకుదిటి నాగమణి, శ్రీనుబాబు

కలిదిండి: మండలంలోని పెదలంక జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఐనాల విజయభాస్కరరావు, సీతారావమ్మ దంపతుల జ్ఞాపకార్థం దాత పోకల శ్రీనుబాబు ఆర్థిక సాయంతో రూ. 10 వేలు విలువగల నోట్‌పుస్తకాలు, పెన్నులను సర్పంచ్ నడకుదిటి నాగమణి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సహించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐనాల బ్రహ్మాజి, ఉపసర్పంచ్ దున్న రామారావు, విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ పరమేశ్వరరావు, చంద్రసేనుడు, భోగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా మీసాల వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణం

కైకలూరు: కైకలూరులో వేంచేసి యున్న మీసాల వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వికాస్ తరంగణి నిర్వహణకురాలు సిహెచ్. హేమలత ఆధ్వర్యంలో అర్చకులు అగ్నిహోత్రం మారుతీప్రసాదాచార్యులు శాంతి కల్యాణాన్ని శాస్త్రోత్సవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ అడవి వెంకటకృష్ణ, మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వికాస్ తరంగణి ఆధ్వర్యంలో ఇంటింటా కల్యాణ మహోత్సవాలు నిర్వహించబడుతాయని ఆసక్తి కలిగిన భక్తులు 9849622164ను సంప్రదించాలన్నారు. ధర్మకర్తలు బోయిన రామకృష్ణ, ఆరేపల్లి నారాయణదాసు, చిన్నికృష్ణ, బొమ్మి అప్పారావు, శరత్‌బాబు, తులసీ శ్యామలగౌరి, అగ్నిహోత్రం లక్ష్మినారాయణచార్యులు, శ్రీ మన్నారాయణగోష్టి మహిళలు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

కైకలూరు: పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బండి సత్యవతి అన్నారు. బుధవారం ఎండీవో కార్యాలయంలో ముస్లిం మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఇంటర్వ్యూలను వివిధ బ్యాంక్ అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా 402 మంది హాజరయ్యారు. ఈ నెల 18న బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు ఎమ్డీవో ఆర్. దివాకర్ తెలిపారు. వైస్ ఎంపీపీ ఎంఎ రహీం, జన్మభూమి కమిటీ సభ్యులు సయ్యపురాజు గుర్రాజు, పన్నాస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన సీఐకు ప్రశంసలు



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ రవికుమార్

కైకలూరు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కైకలూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి. రవికుమార్‌కు ప్రశంసపత్రాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యనమల రామకృష్ణుడు, కలెక్టర్ లక్ష్మికాంతం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి పలువురు ప్రజాప్రతినిధులు, పోలీస్‌సిబ్బంది సీఐ రవికుమార్‌కు అభినందనలు తెలిపారు.

గౌతులచ్చన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి

కైకలూరు: సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను కైకలూరులో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ బీసీ సంఘ ఆధ్వర్యంలో తాలూకా సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ, గౌతులచ్చన్న ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. గౌతు లచ్చన్న జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలన్నారు. గంగునేని వరప్రసాద్, పూల రామచంద్రరావు, వెంకటనారాయణ, పాపారావుగౌడ్, రామారావు, సహదేవుడు, లక్ష్మయ్య, వీరరాఘవులు, నాగరాజుగౌడ్, వెంకటేశ్వరరావు, బలే చిరంజీవి, వేగిరెడ్డి సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గౌతులచ్చన్న జయంతిని పురస్కరించుకుని వృద్ధులకు, ఖైదీలకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఆటపాక అమ్మానాన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బొల్లా సోమేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్యామలరాజుగౌడ్, ఈశ్వరి దంపతులు బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆశ్రమ నిర్వహణకులు పి. నారిబాబు, ఎండీ షమ్మి, చింతపల్లి వెంకటనారాయణ, మోదుగుమూడి లక్ష్మయ్య, యిర్రింకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి ముగింపు వేడుకలు

మొవ్వ (కూచిపూడి): శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దత్తత దేవాలయమైన మొవ్వలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి ముగింపు వేడుకలను పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు సీతారామహనుమాన్, వంశీమోహన్ నేతృత్వంలో పుణ్యాహవచనం, అలంకార సేవ, తులసీపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏలూరుకు చెందిన వరలక్ష్మీ క్షేత్రయ్య పదాలను ఆలపించారు.


హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

లచ్చన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

రొయ్యూరు(తోట్లవల్లూరు) : స్వాతంత్ర్య సమరయోధుడిగా, అణగారిన వర్గాలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. రొయ్యూరులో బీసీ నాయకుడు లుక్కా వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కల్పన, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రాష్ట్ర ఉపాధిహామి మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కల్పన మాట్లాడుతూ ఆయన పేదల కోసం పాటుపడిన విధానాన్ని తాను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తానన్నారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ మహాత్మగాంధీ పిలుపుతో 21 సంవత్సరాల వయసులోనే ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. 1948లో తొలిసారిగా బీసీ వేదికను ఏర్పాటు చేశారన్నారు. లచ్చన్నతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, ఆయన ఆశయాలు, ఆలోచనలను నేటి తరం తెలుసుకుని ఆయన బాటలో నడవాలని వడ్డే కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లుక్కా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, డాక్టర్ పద్మజ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మోర్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కల్పన తదితరులు

గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న జయంతి వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే కల్పనతో పాటు సర్పంచ్ చిరుమామిళ్ళ ఉమాదేవి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి లుక్కా రేణుకారావు, నెక్కలపూడి మురళీ, చెన్నుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న అహర్నిశలు శ్రమించారని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. టీడీపీ పామర్రు కార్యాలయంలో బుధవారం గౌతు లచ్చన్న జయంతిని నిర్వహించారు. పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

లస్కర్ రామకృష్ణకు అభినందనల వెల్లువ

పెదపారుపూడి : రైతులకు ఖరీఫ్‌లో నీటి సమస్యలు తలెత్తకుండా సేవలు అందించినందుకు జిల్లా ఉత్తమ లస్కర్‌గా కొమరవోలు రామకృష్ణకు మంత్రి కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకోవడం అభినందనీయమని భూషణగుళ్ళ నీటి సంఘం అధ్యక్షుడు కొల్లి రమణకుమార్ అన్నారు. భూషణగుళ్లలో బుధవారం రామకృష్ణను మండల నీటి సంఘం అధ్యక్షుడు ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ జొన్నపాడు సెక్షన్, నార్త్‌సైడ్‌చానల్ లస్కర్‌గా పనిచేస్తూ రైతులకు నీటి సమస్యలు తలెత్తకుండా కష్టపడి పనిచేసేవారన్నారు. డీఈ కొడాలి బాబు, ఏఈఈ సరోజనిర్మల, మండల టీడీపీ అధ్యక్షుడు సూరపనేని రమణబాబు, పెదపారుపూడి, ముదునూరు, వెంట్రప్రగడ, మోపర్రు నీటి సంఘం అధ్యక్షులు శరత్, పునుకొల్లు ప్రసాద్, చలసాని రమేష్‌చౌదరి, ఉజ్జినేని చంద్రశేఖర్ అభినందించారు.

ఉత్తమ కార్యదర్శిగా రాధిక..

పెదపారుపూడిని స్వచ్ఛత దిశగా పయనించేలా చేసినందుకు జిల్లా ఉత్తమ కార్యదర్శిగా సజ్జా వెంకటరాధికను ఎంపిక చేసినందుకుసంతోషంగా ఉందని మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఎలీషారావు అన్నారు. మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం రాధికను కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేయడంలో చురుకైన పాత్ర పోషించినందుకు, నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించినందుకు అవార్డు రావడం జరిగిందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకోవడం అభినందనీయం అన్నారు. కార్యదర్శులు నరసింహారావు, పిచ్చియ్య, పూర్ణచంద్రరావు, ఈశ్వరి, సిబ్బంది అభినందించారు.


మంత్రి రవీంద్ర నుంచి అవార్డు అందుకుంటున్న రాధిక

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై నిరసనలు


తోట్లవల్లూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్ పెట్టుకుని నిరసన

తోట్లవల్లూరు : దళితులను అవమానపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని వైసీపీ జిల్లా కార్యదర్శి చింతలపూడి గవాస్కర్‌రాజు అన్నారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తు బుధవారం తోట్లవల్లూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్ పెట్టుకుని నిరసన తెలిపారు. దళితులు శుభ్రంగా ఉండరు, చదువుకోరు అంటూ ఆదినారయణరెడ్డి వ్యాఖ్యానించటం అంటరానితనాన్ని బయటపెట్టారని గవాస్కర్‌రాజు అన్నారు. మంత్రిపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైస్ ఎంపీపీ పి.ఎస్.కోటేశ్వరరావు, గరికపర్రు సర్పంచ్ నడకుదురు రాజేంద్ర, మోటూరి శ్రీనివాసరావు, సోలే నాగరాజు, ఈడ్పుగంటి వెంకయ్య, వార్డు సభ్యుడు ఇ.నాని, అద్దెపల్లి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దురహంకారి..

పమిడిముక్కల: మంత్రి ఆదినారాయణరెడ్డి అగ్రకుల దురహంకారాన్ని ప్రదర్శించారని, ఆయనపై చర్యలు తీసికోవాలని ఎస్సీ నాయకుడు మారపాక మహేశ్వరరావు డిమాండ్ చేశారు. వీరంకిలాకు ఇరిగేషన్ బంగ్లా ఆవరణలో బుధవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాల మహానాడు, మండల వైసీపీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి నిజంగా దళితులపై ప్రేమ ఉంటే వెంటనే ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బంద్రపల్లి నాగరాజు, మాలమహానాడు మండల అధ్యక్షుడు మదిరి శ్రీనివాసరావు, కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యుడు వీరంకి చిరంజీవి, మండల వైసీపీ కన్వీనర్ దండమూడి బాపూజీ, ఎస్సీ నాయకులు పాతూరి చంద్రపాల్, బొబ్బా సురేష్, మైనారిటీ నేత అజీజ్, కోటేశ్వరరావు, కాగిత శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దళితులను కించపరిస్తే సహించేదిలేదు..

పెదపారుపూడి: దళితులను కించపరిస్తే సహించేది లేదని వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నామా వెంకటేశ్వరరావు అన్నారు. పెదపారుపూడిలో గుమ్మడి రామకృష్ణ నివాసంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణరెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ దళితులను అవమానపరుస్తున్నారన్నారు. ఆయనను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దొండపాటి రాంబాబు, నాలి రఘు, బొల్లవరపు శరాబంది, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూడేరులో పొలం పిలుస్తోంది

పమిడిముక్కల: కూడేరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వరిపొలంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఎంపీఈవో రవితేజ, రైతులు వీరంకి చిరంజీవి, సురేష్, రామారావు, ఏడుకొండలు, మైనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోండి

గ్రామసభల్లో రెవెన్యూ అధికారులు


పెరిశేపల్లిలో పాస్‌బుక్ అందజేస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి


నిడుమోలులో ప్రసంగిస్తున్న తహసీల్దార్ రామానాయక్

పామర్రు : రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మాకుమారి అన్నారు. పెరిశేపల్లిలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చాపరాల నాగవల్లి, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీదాసు, చాపరాల వెంకటరమణ, సూపరింటెండెంట్ నాగభూషణం, ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు కానుకొల్లు రామారావు, సరోజిని, శివ, రాంబాబు, సురేష్ పాల్గొన్నారు.

22 అర్జీలు స్వీకరణ

రొయ్యూరు(తోట్లవల్లూరు) : రెవెన్యూ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉపాధిహామి మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి కోరారు. రొయ్యూరు పంచాయితీ వద్ద బుధవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ జరిగింది. తహసీల్దార్ జి.భద్రు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 22అర్జీలు అందాయని ఆయన తెలిపారు. సర్పంచ్ లుక్కా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన గ్రామసభలు

కూచిపూడి : రైతు సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన రైతు సేవలో రెవెన్యూ గ్రామసభలు బుధవారంతో ముగిశాయి. నిడుమోలు పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో 108 మంది రైతులు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు అందజేశారు. తహసీల్దార్ రామానాయక్ మాట్లాడుతూ ఇప్పటివరకు రైతుల నుంచి వచ్చిన అర్జీలను పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారమార్గాలు చూపించామని, మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం రత్నాబాయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకటకుమారి, సర్వేయర్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్.వి.కృష్ణ పాల్గొన్నారు.

● **పెదపారుపూడి:** రావులపాడు, కొర్నిపాడు గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు బుధవారం జరిగాయి. రావులపాడులో 10, కొర్నిపాడులో 15 అర్జీలు వచ్చాయన్నారు. భూమికి సంబంధించిన అడంగళ్, సర్వేల మార్పుల వంటి సమస్యలను గ్రామసభలో పరిషరించుకోవచ్చన్నారు. ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్వోలు సుబ్బారావు, బాషా, అజయ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు
శివరామ: లై
గగన్‌మహల్: నేనేరాజు.. నేనే మంత్రి

గ్యాస్ సమాచారం
శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు టమాట 39.00, వంగ 24.00, బెండ 18.00, పచ్చిమిర్చి 26.00, కాకర 15.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 57.00, దొండ 16.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 14.00, సొర 6/5.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 22.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

టీడీపీ సమావేశంలో ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

పామర్రు : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. టీడీపీ కార్యాలయంలో పామర్రు మండల పార్టీ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. కల్పన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అవి అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చంద్రన్న బీమా కింద అనేక మంది నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. దీనిని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. సీఎం సహాయనిధి నుంచి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు పేద ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు. పట్టిసీమతోనే కృష్ణాడెల్టాలో సకాలంలో పంటలు సాగు చేయగలిగామని, రైతుల్లో ఆనందం నెలకొందని, దీనిపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. రాజకీయాల్లో హుందాతనాన్ని విడనాడి దుర్భాషలకు దిగడం బాధాకరమన్నారు. జిల్లా అంతటికి మినుము కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ ద్వారా పామర్రు ఏఎంసీలో ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ఆమోదించారు. టౌన్ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, మండల కార్యదర్శి పెదపూడి నాగేశ్వరరావు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, తెలుగుయువత అధ్యక్షుడు మంతెన రామాంజనేయులు, విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్, ఏఎంసీ మాజీ చైర్మన్ మండపాక శంకరబాబు, మాజీ వైస్ చైర్మన్ జోగి శ్రీనివాసరావు, జన్ను శోభన్‌బాబు, వీరంకి వెంకటేశ్వరరావు, పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన తదితరులు


తోట్లవల్లూరు సెంటర్‌లో గొర్రెలతో ధర్నా చేస్తున్న కాపరులు

కాల్వ గట్లపై గడ్డి వేలాన్ని రద్దు చేయాలి

గొర్రెల కాపరుల ధర్నా

తోట్లవల్లూరు : ఇటీవల ఎవరికి తెలియకుండా నిర్వహించిన కాల్వ గట్లపై గడ్డి వేలంపాటలను రద్దు చేయాలంటూ గొర్రెల కాపరులు బుధవారం ధర్నా చేశారు. తోట్లవల్లూరు సెంటర్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు వేలాది గొర్రెలను రోడ్డుపై నిలిపి ఆందోళన చేశారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పదేళ్లుగా గడ్డివేలం పాటలను నిలిపివేశారని, అందరు గొర్రెలను కాల్వ గట్లపై మేపుకుని జీవిస్తున్నారని, ఇరిగేషన్ శాఖలో ఒక ఉద్యోగి ఎవరికి తెలియకుండా గుట్టుగా గడ్డివేలం నిర్వహించి ఒకరికే కట్టబెట్టారని ఆరోపించారు. దీంతో 20మంది కాపరుల గొర్రెలను మేపుకునే అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. కాల్వ గట్లపై గడ్డిని తాను పాడుకున్నానని, ఎవరి గొర్రెలు రావటానికి వీల్లేదని అడ్డుతగులుతున్నాడని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

సమాచారం తెలుసుకున్న ఎస్సై ప్రసాద్ ధర్నా చేస్తున్న గొర్రెల కాపరులతో మాట్లాడారు. సాగునీటి వినియోగదారుల సంఘం డైరెక్టర్ మైనేని తారాచంద్ అక్కడికి చేరుకుని కాల్వ గట్లపై వేలంపాటలను నిర్వహించలేదన్నారు. అధికారులు తమకు తెలియకుండా వేలం నిర్వహించారన్నారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడతానని ఎస్సై హామీ ఇవ్వడంతో పశువులకాపరులు ధర్నా విరమించారు.

ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ

పెదపారుపూడి : విజయవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష అన్నారు. దోసపాడు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్లను బుధవారం అందజేశారు. హరీష మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారంతో అందిస్తున్న ఈ సేవలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. మల్టీపుల్ చైర్మన్ ఉపేంద్ర, ప్రసాద్, కోఆర్డినేటర్ దేవినేని జానీకుమార్, వైస్‌ప్రెసిడెంట్ విజయలక్ష్మి, సర్పంచ్ మాయా సత్యనారాయణ, మూల్పూరి చంద్రశేఖర్, హెచ్‌ఎం ప్రభాకరరావు పాల్గొన్నారు.

రుణ అర్హతకు ఇంటర్వ్యూలు రేపు

పెదపారుపూడి : అన్ని కార్పొరేషన్ రుణాలు పొందేందుకు 18వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ 18 ఉదయం 10.30 గంటలకు దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులందరూ ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. రేషన్‌కార్డు, ఆధార్, కులధ్రువీకరణ పత్రం, విద్యార్హతల సర్టిఫికెట్‌లు, ఆన్‌లైన్ అప్లికేషన్, ఒరిజినల్ తీసుకుని రావా లన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి విరాళం

పామర్రు: మానవతసేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ శ్మశానవాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులకు దాతలు విరాళాలు ఇచ్చారని అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవిరెడ్డి నాగిరెడ్డి బుధవారం తెలిపారు. బొమ్మారెడ్డి వెంకటరెడ్డి, పరశురామిరెడ్డి, వెంకటరెడ్డి(బుజ్జి), సత్యనారాయణరెడ్డి, వీరారెడ్డి, చినపిచ్చిరెడ్డి రూ.50,116, కొల్లి రాజేంద్రప్రసాదరెడ్డి రూ.10,116, కె.అంజిరెడ్డి, విజయలక్ష్మి రూ.10,116 విరాళంగా అందజేశారు.

దివ్యాంగులకు ఫిజియోథెరఫి

పమిడిముక్కల: మానవవనరుల భవనంలో ఫిజియోథెరపిస్టు శివపార్వతి పలువురు దివ్యాంగులకు ఫిజియోథెరపి చేశారు. తాము సూచించిన విధానాన్ని సక్రమంగా ప్రతి రోజూ ఇంటి వద్ద చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

మొవ్వ రెగ్యులర్ పాఠశాలలో..

మొవ్వ (కూచిపూడి): మానసిక, శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న పలువురు చిన్నారులకు మొవ్వ రెగ్యులర్ పాఠశాలలో ఫిజియోథెరఫిస్టు మాధవీలత వైద్యసేవలు అందించారు. పెదపూడి, మొవ్వ, మొవ్వపాలెం తదితర గ్రామాలకు చెందిన చిన్నారులు వైద్యసేవలు పొందారు. హెచ్‌ఎం కోనేరు వినోద్‌బాబు, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు శ్రీదేవి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

శ్రీరంగపురం (పమిడిముక్కల): దాతల సహకారం ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయుడు అశోక్ అన్నారు. శ్రీరంగపురం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత పంచాంగం విజయసారథి, మానసవెన్న దంపతులు నోట్ పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. దాతలకు అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘన, వ్యర్థ నిర్వహణ కేంద్రాలతో ప్రయోజనాలు

రీసోర్స్‌పర్సన్ నవరత్నం

మొవ్వ (కూచిపూడి): ఘన, వ్యర్థ నిర్వహణ కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరటమే కాకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని రీసోర్స్‌పర్సన్ నవరత్నం అన్నారు. మొవ్వలో ఏర్పాటు చేసిన కేంద్రంలో కోడూరు, నాగాయలంక, ఘంటసాల మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఈవోఆర్డీలు, ఎన్ఆర్ఈజీఎస్, ఐసీడీఎస్ అధికారులతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెత్తను సేకరించటం, తడి, పొడిచెత్త, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేరు చేయటం, వానపాములు తయారు చేసే విధానం, మార్కెటింగ్, నిర్వహణ కేంద్రంలో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మొవ్వ సర్పంచ్ తాతినేని పిచ్చేశ్వరరావు, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, రీసోర్స్‌పర్సన్ మార్కండేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


శిక్షణా తరగతిలో ప్రసంగిస్తున్న రీసోర్స్‌పర్సన్ నవరత్నం

ఆదాయ వనరులను పెంచుకోవాలి

చెత్త నుంచి సంపదపై శిక్షణ

పెదపారుపూడి : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంతో పంచాయతీ ఆదాయ వనరులను పెంచుకోవచ్చని ఆర్‌పీ రాఘవులు అన్నారు. పెదపారుపూడిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో గుడ్లవల్లేరు, పామర్రు, నందివాడ మండలా లకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, మండలస్థాయిల అధికారులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. తడి పొడి చెత్తలను ఏ విధంగా వేరుచేయాలో అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి తడిపొడి చెత్తను సేకరించారు. గ్రామాలు స్వచ్ఛత గ్రామాలుగా తయారవ్వాలంటే ప్రతి గ్రామంలో ఈ కేంద్రాలను ఏర్పాటుచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ గంటా కృష్ణవేణి, కార్యదర్శి సజ్జా వెంకటరాధిక, ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటికి తిరిగి చెత్తను సేకరిస్తున్న శిక్షణ సభ్యులు

తెగుళ్ల నివారణకు ముందుజాగ్రత్తలు తీసుకోవాలి

పామర్రు: వరిసాగులో తెగుళ్ల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నాట్లు వేసేసమయంలో కొసలు తుంచి నాటుకోవాలని ఎంపీఈవో ఆమోసు అన్నారు. పెదమద్దాలి, బల్లిపర్రులో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ముదురు నారు నాటేటప్పుడు కుదుళ్ల సంఖ్య పెంచి, కుదుళ్లకు మొక్కల సంఖ్య పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో లక్ష్మి, పావని, రైతులు పాల్గొన్నారు.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?


భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సులువుగా రెవెన్యూ సేవలు: తహసీల్దార్

నందివాడ: ప్రభుత్వం ప్రజలకు రెవెన్యూ సేవలు సులువుగా అందించేందుకు అనేక కార్యక్రమాలను రూపొందించిందని తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని ఇలపర్రులో మీ ఇంటికి మీ భూమి సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులకు మంజూరైన పాస్‌పుస్తకాలను ఆయన రైతులకు అందజేశారు. డిటి కిషోర్, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ శేషగిరిరావు, సర్పంచ్ నానుపాత్రుని సత్యవతి, ఎంపీటీసీ సభ్యుడు బడాని దామోదరరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికే మీ భూమితో రైతులకు మేలు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్‌మస్తాన

గుడివాడ రూరల్: ప్రభుత్వం మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం చేపట్టడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ అన్నారు. బుధవారం 3వ విడత మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం తట్టివర్రు, రామనపూడి గ్రామాల్లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై గుత్తా మాట్లాడుతూ రైతు సేవలో రెవెన్యూ సిబ్బంది ఎల్లప్పుడు ఉండాలని చెప్పారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్‌మస్తాన మాట్లాడుతూ రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు అందజేశామన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడానికి తమ సిబ్బంది ఎళ్ళవేళలా ముందున్నారని తెలిపారు. కార్యక్రమంలో రామనపూడి సర్పంచ్ మసిముక్కు గోపాలకృష్ణ, తట్టివర్రు సర్పంచ్ కాకొల్లు రాజారెడ్డి పాల్గొన్నారు.



హోటల్‌ను ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ యలవర్తి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి

వినియోగదారుల నమ్మకాన్ని పొందాలి

గుడివాడ టౌన్: వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాభివృద్ధి సాధించాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులో నూతనంగా ఎఆర్ ప్లాజాలో హోటల్ ద్వారకాను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని సమీపంలో ఉన్నందున పట్టణంలో మరిన్ని వ్యాపార సంస్థలు ఏర్పాటుకు వ్యాపారులు ముందుకు రావాలన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా చంటి మాట్లాడుతూ మన్నికైన ఆహార పదార్థాలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, గొర్ల శ్రీను, హోటల్ ద్వారకా నిర్వాహకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత

గుడివాడ టౌన్: అసంఘటిత కార్మికులకు చంద్రన్న భీమా జీవితానికి ధీమానిస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక 11వ వార్డులో ఇటీవల ప్రమాదశాత్తు కాలువలో కాలుజారి పడి మృతిచెందిన కుందేటి మాచయ్య కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా రూ. 5 వేల చెక్కును బుధవారం మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రావి, యలవర్తిలు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తికి పార్టీ సభ్యత్వం ఉంటే కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మరో రూ. 2 లక్షలు సంక్షేమ నిధి సమన్వయకర్త నారా లోకేశ్ ద్వారా అందిస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో చంద్రన్న బీమా ద్వారా 147 మందికి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. కార్యక్రమంలో అంగడాల సతీష్, ముళ్లపూడి రమేష్‌చౌదరి, కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, టీడీపీ నేత వడ్డాది నాగరాజు, మహ్మద్ ఖాశిం, బీమా మిత్ర చల్లా రామతులసి పాల్గొన్నారు.

సాగు నీరందక బీడుగా...

గుడివాడ రూరల్: ప్రభుత్వ అధికారులు, నాయకులు సాగునీరు పుష్కలంగా అందిస్తున్నామని ఒక్క ఎకరం కూడా నీరు లేక ఎండిపోకూడదని చేస్తున్న ప్రకటనలు నీటి మూటలుగానే మారుతున్నాయి. గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం, శెరీవేల్పూరు రెండు గ్రామాల పరిధిలో 500 ఎకరాల వరకు సాగునీరు అందక పంట పొలాలు బీడులుగా మారి ఉన్నాయి. ఆగస్టు వెళ్ళిపోతున్నా వరుణుడు పూర్తిగా కరుణించకపోవడం, పంట బోదెలలోకి నీరు రాకపోవడం వల్ల రైతులు ఎన్ని ప్రయత్నాలు చేసినా వారి పంట పొలాల్లో వరి నాట్లు వేయలేని పరిస్థితి నెలకొంది. గత రెండు సంవత్సరాల నుంచి సిద్ధాంతం, వేల్పూరు గ్రామాల పరిధిలోని రైతులు ఖరీఫ్‌సాగుకు దూరంగా ఉన్నారు. దీనికి కారణం సాగునీరు రాకపోవడమే. ఈ సంవత్సరమైనా వరినాట్లు వేద్దామని రైతులు ప్రయత్నిస్తున్నారు.

తమ పొలాలకు నీరు అందించండని నీటిపారుదల అధికారులను వేడుకుంటున్నా ఫలితంలేదని వాపోతున్నారు. పంటలు పండాల్సిన పొలాల్లో పశువులు, గొర్రెలు మేత మేస్తున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి పంటలు లేకపోవడం వల్ల చాలామంది రైతు కుటుంబాలు అప్పులపాలయ్యారు. శెరీదింటకుర్రు



శెరీవేల్పూరులో నీరు అందక బీడులుగా పంట పొలాలు

సహకారం సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి లక్ష్మణరావు, రైతులు కలిసి గత రెండు నెలల నుంచి ఇరిగేషన్ అధికారులను ప్రాధేయపడుతున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. బుధవారం శెరీవేల్పూరు గ్రామానికి వచ్చిన కేంద్ర బృందానికి కూడా తమ సమస్య చెప్పామని వారు పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా తమ పొలాలు బీడు మార్చామన్నారు. నీరందించి ఆదుకోవాలని శెరీవేల్పూరు, సిద్ధాంతం గ్రామాల పరిధిలోని రైతులు కోరుతున్నారు.

నీరు ఇవ్వండి



శెరీవేల్పూరు, సిద్ధాంతం పరిధిలోని 500 ఎకరాలకు పైగా భూముల్లో ఆగస్టు 17 వచ్చినా వరినాట్లు వేయలేదు. గత రెండు సంవత్సరాల నుంచి సాగునీరు లేకపోవడం వల్ల పొలాలను బీడు భూములుగా వదిలాం. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కాని, పంట కాలువకు డ్రాప్ వేయడం ద్వారాగాని పొలాలకు నీరు అందించాలని కోరుతున్నాం.

గుత్తా సురేంద్ర, రైతు

ఒక్క ఎకరం కూడా ఎండనివ్వం: రావి

గుడివాడ రూరల్: ముఖ్యమంత్రి వ్యవసాయ పొలాలన్నింటికి సాగునీటిని అందించడానికి కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కనుమలకోడు పంటకాలువ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఏర్పాటు చేయగా రావి గుత్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఎకరం పొలం కూడా ఎండిపోకుండా సీఎం చంద్రబాబు సాగునీరు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు రైతు రుణమాఫీ కాలేదని హాస్యాస్పదంగా మాట్లాడుతున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల మందపాడు, తట్టివర్రు, రామచంద్రాపురం, బిళ్ళపాడు, రామనపూడి గ్రామాలలోని రైతులందరూ తమ పొలాలను వరి సాగు చేసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. మొబైల్ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల వందలాది ఎకరాలలో వరి పంట పండించుకోవడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు కార్యక్రమంలో తట్టివర్రు సర్పంచ్ కాకొల్లు రాజారెడ్డి, మాజీ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

సబ్‌జైల్‌కు కుర్చీలు వితరణ



సబ్‌జైల్‌కు కుర్చీలను అందజేస్తున్న రమేష్

గుడివాడ (రాజేంద్రనగర్): గుడివాడ సబ్‌జైల్‌కు అవసరమైన 10 కుర్చీలను అర్బన్‌బ్యాంక్ డైరెక్టర్ చెరుకూరి రమేష్ బాబు బుధవారం జైలు సూపరింటెండెంట్ దుర్గారావుకు అందచేశారు. జైలులో సిబ్బంది కోసం కుర్చీలను అందజేసిన రమేష్‌బాబుకు సూపరింటెండెంట్ దుర్గారావు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దినవహి ఉమాకుమార్, జి. రవీంద్రనాథ్, దుర్గాప్రసాద్, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడిగా రాంబాబు

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం బిళ్లపాడు గ్రామానికి చెందిన కర్రె వెంకటగిరిని మండల మాలమహానాడు అధ్యక్షుడిగా నియమించినట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మెండెం రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయనకు నియామక ఉత్తర్వులు బుధవారం అందజేశామన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు పొంగులేటి జయరాజు, తాళ్ళూరి డాల్ఫిన్, గొరిముచ్చు సురేష్, మెండె జోజిబాబు, శీలం కనకాంబరం, బాబురావు, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అధ్యక్షుడు రాంబాబు నుంచి నియామకపత్రం అందుకుంటున్న వెంకటగిరి

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	20	క్యారెట్	56	దోస	12	బీన్స్	56
దొండ	15	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	46
కాకర	12	ఉల్లిపాయలు	20	చేమదుంప	25		
మిర్చి	16	గోరుచిక్కుడు	19	క్యాబేజి	18		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల : లై
నటరాజ్ ఏసీ : జయ జానకీ నాయక
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం : రూ. 29,800 (24 క్యారెట్లు-10గ్రా)
: రూ. 27,416 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి : రూ.39,400 (కేజీ)

గౌతు లచ్చన్నకు బీసీ నేతల నివాళి


గౌతు లచ్చన్నకు నివాళిలర్పిస్తున్న రాంబాబుగౌడ్ తదితరులు

జగ్గయ్యపేట: బీసీల కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు గౌతు లచ్చన్న అని పలువురు బీసీ నేతలు కొనియాడారు. పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముక్త్యాల బస్టాండ్ వద్ద కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతిని నిర్వహించారు. గౌతు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌతు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని బీసీలు సంఘటిత ఉద్యమాలు చేసి డిమాండ్లను సాధించు కోవాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబుగౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాఘవచారి, దేవరకొండ శ్రీనివాసరావు, శివ, వాసు తదితరులు పాల్గొన్నారు

ఇండోర్ సబ్ స్టేషన్‌లో లైన్ల మార్పిడి

30 వరకు కోదాడ రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగ్గయ్యపేట: పట్టణంలో కోదాడ రోడ్డులో నిర్మిస్తున్న ఇండోర్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లైన్ల మార్పిడి పనులు బుధవారం నుంచి ప్రారంభించినట్టు ట్రాన్స్‌కో ఏఈ బాబురావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌కు వచ్చే 33కేవీ, 11 కేవీ లైన్ల ఏర్పాటు పనుల కోసం ఈ నెల 30 వరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు. బస్టాండ్ నుంచి కోదాడ రోడ్డులో రెండు వైపుల ఉన్న శాంతినగర్, విష్ణుప్రియనగర్, పుట్ట బజార్, కాకానినగర్, డాంగేనగర్, డీవీఆర్ నగర్, లిటిల్ ఏంజిల్స్ ఏరియాలో ఉదయం గం.9ల నుంచి మధ్యాహ్నం 1.గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా ఆ ప్రాంత వాసులు ఈ అసౌకర్యాన్ని గమనించాలని ఏఈ తెలిపారు.

ముత్యాలమ్మకు చందనోత్సవం నేడు

జగ్గయ్యపేట: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ముత్యాలమ్మ దేవస్థానంలో చందనోత్సవం నిర్వహిస్తున్నట్టు దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అప్పన మణికుమార్ తెలిపారు. అమ్మవారికి చందనంతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు చందనోత్సవానికి హాజరు కావాలని కోరారు.

జగ్గయ్యపేటలో భారీ వర్షం

తటాకాలుగా మారిన రోడ్లు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ప్రాంతంలో బుధవారం భారీ వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా ఉక్కపోతతో అల్లాడిపోయిన ప్రజలకు వర్షం ఎంతో ఊరట కలిగించింది. బుధవారం కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. స్కూల్ జోన్‌గా ఉన్న ఆర్సీఎం స్కూల్‌నుంచి అయ్యప్పనగర్ వరకు రోడ్లు తటకాలుగా, పిల్ల కాలువలుగా మారిపోయాయి.


కాల్వలను తలపిస్తున్న ఆర్సీఎం స్కూల్ రోడ్డు

పార్కులో ఆహ్లాదం ఎక్కడ!

■ సౌకర్యాల కొరతతో ప్రజల ఇక్కట్లు ■ ఆటపాటలకు ప్రత్యేక వసతులు లేవు ■ ఫలించని తన్నీరు యత్నాలు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు ఏకైక ఆహ్లాదాన్ని పంచే మునిసిపల్ పార్కు సౌకర్యాల లేమి వేధిస్తోంది. జగ్గయ్యపేట పురపాలక సంఘం ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో పార్కును అభివృద్ధి చేసింది. పార్కులో మొక్కల పెంపకాన్ని చేపట్టింది. మధ్యలో ఫౌంటెన్లు, వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసింది. పార్కులో మొక్కలు పెరిగి ఓ రూపం వచ్చింది. విద్యుద్దీకరణ పనులు పూర్తి కాలేదు. లోపల కనీసం టాయిలెట్లు ఏర్పాటు చేయలేదు. పార్కులో సౌకర్యాలు కల్పనకు మధ్యలో ఓ దాత ముందుకు వచ్చినా పేరు విషయంలో ఏర్పడ్డ వివాదంతో దాత వెనక్కిపోయారు. పార్కుకు క్రమక్రమంగా సందర్శకుల సంఖ్య పెరిగినా సౌకర్యాలు లేమి వల్ల ఎక్కువ సేపు ప్రజలు గడపలేకపోతున్నారు. పార్కులో పిల్లల వినోదానికి, ఆటపాటలకు ప్రత్యేక వసతులు లేవు. పిల్లలకు జారుడు బండలు, ఉయ్యాలు మినహా పెద్ద సౌకర్యాలు లేవు. పురపాలకసంఘం చైర్మన్‌గా తన్నీరు నాగేశ్వరరావు హయాంలో పుష్కరాల పేరుతో పలు పనులు చేపట్టినా ప్రజలు సంతృప్తి చెందటం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఊర చెరువును ట్యాంకుబండ్ తరహాలో అభివృద్ధి చేస్తున్నందున అదే ప్రాంతంలో ఉన్న పార్కును అభివృద్ధి పరచాల్సి ఉంది. ఎమ్మెల్యే తాతయ్య పార్కు అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


జగ్గయ్యపేట పార్కు ఓవరాల్ వ్యూ

తీరని ఎర్రకాల్వ సమస్య

దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిన వైనం



ఎర్రకాల్వలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్ (పాత చిత్రం)

జగ్గయ్యపేట: దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎర్రకాల్వ మురుగు సమస్య తీరటం లేదు. సమైక్య రాష్ట్రంలో ఉండగా ఎర్ర కాల్వ కట్ట అభివృద్ధికి చేపట్టిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. కాల్వ కట్టను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను దశలవారీగా తొలగిస్తు అధికారులు ఇంతవరకు పూర్తిచేయలేదు. కట్టను పటిష్టపరచి అలైన్‌మెంట్ చేసేందుకు వచ్చిన నిధులు అలానే ఉండిపోయాయి. పట్టణ ఊరచెరువుకు సప్లై చానల్‌గా ఉన్న ఎర్రకాల్వ మురికి కూపంగా మారింది. కట్ట ఆక్రమణదారుల ఇళ్లకు, కోదాడ రోడ్డు, సీతారాంపురం ప్రాంతం వాడకం నీరు కలిసి డ్రైనేజిగా రూపాంతరం చెందింది. మురుగునీటి తటాకంగా మారి దోమలు ఉత్పత్తి కేంద్రంగా మారింది. ఓ వైపు ప్రభుత్వం ఊరచెరువును ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా ఎర్రకాల్వపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

మండలంలోని రావిరాల గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు ఇబ్రహీంపట్టణం మండలం పెర్రీకి చెందిన ప్రజాహర్షిణీ ఫౌండేషన్ ఐదువేల రూపాయల విలువైన పలకలు, భోజనం ప్లేట్లు, గ్లాసులను పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కోలా పరబ్రహ్మం, నాగినేని శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్, నడుకుదురు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. - జగ్గయ్యపేటరూరల్



విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించాలి


టెన్త్ టాపర్‌కు స్వర్ణ పతకం అందజేస్తున్న వంశీ

జగ్గయ్యపేటరూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ప్రోత్సాహకాలు అందించాలని టీడీపీ జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు కనపర్తి వంశీ అన్నారు. గండ్రాయి జిల్లా పరిషత్ పాఠశాలలో 2016-17 పదో తరగతిలో స్కూల్ ఫస్ట్ గ్రేడ్‌లో ఉత్తీర్ణులైన వడ్డాణపు జ్యోతికి ప్రోత్సాహకంగా స్వర్ణ పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతోపాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. విద్యార్థులలో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఔత్సాహికులు ముందుకు వచ్చి ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చిత్రాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మీ ఇంటికి-మీ భూమి'ని సద్వినియోగం చేసుకోండి

జగ్గయ్యపేటరూరల్: రెవెన్యూ సేవలను ఇంటిముందుకు తెచ్చేందుకే ప్రభుత్వం 'మీ ఇంటికి-మీ భూమి' కార్యక్రమం నిర్వహిస్తుందని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై రైతులు అందజేసిన 50 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కరరావు, ఎలక్షన్ డీటీ మనోహర్, వీఆర్వో కిషోర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	11.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	12.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	13.8.17 వరకు	08654 - 225666	9848824365

మండలంలో వందకోట్ల అభివృద్ధి

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు మండలంలో మూడు సంవత్సరాల కాలంలో సుమారు వంద కోట్ల అభివృద్ధి జరిగిందని ఎంపీపీ వెల్ది జ్యోతి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఎంపీపీగా మూడు సంవత్సరాలు ఇటీవల పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని వెల్ది జ్యోతి బుధవారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో పించన్ రూపంలో రూ.20 కోట్లు, కార్పొరేషన్‌ల రుణాలు, ఎస్సీలకు రూ.1.75 కోట్లు, బీసీలకు రూ.1.89 కోట్లు, కాపులకు రూ.1.26 కోట్లు, ఎస్‌సీలు రూ.15 లక్షలు, ముస్లింలకు రూ.14 లక్షలు, సిమెంట్ రోడ్లకు రూ.10 కోట్లు, ఆర్‌అండ్‌బీ రహదారులకు రూ.22 కోట్లు, డొంకరోడ్ల అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు, భవనాలు, స్కూల్, బిల్డింగ్‌లకు రూ.1.44 కోట్లు, సబ్‌స్టేషన్ ఆధుని కీకరణకు నాలుగుకోట్ల రూపాయలు, నీరు చెట్టు కింద మూడు కోట్ల రూపాయలు, ఎన్ఎస్పీ కాలవల ఆధునికీకరణకు రూ.16 కోట్లు, రైతు రుణమాఫీ కింద రూ.13.75 కోట్లు, డ్వాక్రా రుణమాఫీ కింద రూ.10.50 కోట్లు, మైక్రో ఇరిగేషన్ రూ.28.04 లక్షలు, ఎరువులు, విత్తనాలు, సబ్సిడీ రూ.5.29 కోట్లు, రేషన్ షాపుల ద్వారా చంద్రన్న కానుకల కింద రూ.41.86 లక్షలు, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.50 కోట్లు, చంద్రన్న బీమా రూ.2.07 కోట్లు, ఎన్టీఆర్ వైద్యం కింద రూ.2.98 కోట్లు, ఉపాధిహామీకి రూ.3.82 కోట్లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణం రూ.4.77 కోట్ల రూపాయలు, ఆర్‌డబ్ల్యుఎస్ కింద పైప్‌లైన్‌లు, బోరు రూ.87 లక్షల వంతున రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఖర్చు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాంల ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీపీ వెల్ది జ్యోతి

నిత్యాన్న దానానికి విరాళం



అన్నదానానికి విరాళం అందజేస్తున్న దాతలు

జగ్గయ్యపేటరూరల్: తిరుమలగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణానికి చెందిన గుంటుపల్లి వరుణ్, అమూల్య దంపతులు, రూ.11,116 అందజేశారని, ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు ప్రసాదాలు అందజేశారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 25, వంగ (గుండ్రం)23, బెండ 17, పచ్చిమిర్చి 18, బజ్జిమిర్చి 22, కాకర 15, బీర 12, క్యాబేజి 20, క్యారెట్ 56, దొండ 15, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 20, దోస 11, సొర 6/5, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 24, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 21, బీట్‌రూట్ 22, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 56, కాప్సికం 56, బఠాణి కాయలు--, ఆకాకర --, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

జగ్గయ్యపేటరూరల్ : చిల్లకల్లులోని మండల పరిషత్ కార్యాలయంలో 22, 23 తేదీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు ముస్లిం మైనార్టీ సభ్యులకు రుణాలు మంజూరు కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎండీవో ప్రసాద్ తెలిపారు. పై కేటగిరిలలో అర్హులైన వారు తమ ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజారు కావాలని ఆయన సూచించారు.

అభినందనలు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు వత్సవాయి ఎస్సై జె. వెంకటరమణకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రులు యనమల రామకృష్ణుడు, కొల్లి రవీంద్ర, కలెక్టర్ లక్ష్మీ కాంతం, ఎస్పీ త్రిపాఠిల చేతుల మీదుగా ఉత్తమ ఎస్సైగా అవార్డును అందుకున్నారు. మండలంలోని ఇసుక మాఫీయా, గుట్కా, ఆసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపి, అవినీతికి పాల్పడే వారికి సింహ స్వప్నంగా ఆయన విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఏఎస్సై ప్రభాకరరావు, హెడ్‌కానిస్టేబుల్స్, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. **-వత్సవాయి**



పూర్వవిద్యార్థి వితరణ

చాట్రాయి: చాట్రాయి ఆర్‌సీఎం పాఠశాలలోని 128మంది విద్యార్థులకు పూర్వవిద్యార్థి మొండ్రు వినోద్ రూ.12వేలు విలువైన నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు, పరీక్షప్యాడ్‌లు పంపిణీ చేశారు. వినోద్ ప్రస్తుతం చాట్రాయి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సిస్టర్ మరియ, సునీతా తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు రేపు

పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 18వ తేదీన సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం రఘునాథ్, చైర్మన్ కర్ల వెంకటనారాయణలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన మహిళలు ఉదయం 9 గంటలకు దేవస్థానం నిత్యకల్యాణ మండపం వద్దకు హాజరు కావాలని తెలిపారు. దీనికి సంబంధించిన పూజాసామగ్రిని దేవస్థానం ఏర్పాటు చేసిందని, కావున మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఈవో, చైర్మన్‌లు విజ్ఞప్తి చేశారు.

పోస్టల్ సిబ్బంది నిరవధిక సమ్మె

పెనుగంచిప్రోలు: కమలేష్ చంద్ర కమిటీ సిపార్సులను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైపల్యానికి నిరసనగా దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా పెనుగంచిప్రోలు సబ్‌పోస్టాఫీస్ పరిధిలోని 13 పోస్టాఫీస్‌ల సిబ్బంది బుధవారం నుంచి నిరవధికంగా సమ్మెలో పాల్గొన్నారు. దీంతో సబ్ పోస్టాపీస్ పరిధిలోని 13 పోస్టాఫీస్‌లలో పోస్టల్ కార్యకలాపాలకు సంబంధించి సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి కమలేష్‌చంద్ర కమిటీ సిపార్సులను అమలు చేసే వరకు తమ ఆందోళన ఆపబోమని, సంఘ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ పలువురు తెలిపారు.

22న ఆత్మీయ సమావేశం

వత్సవాయి: తూర్పు గోదావరిజిల్లా పెద్దపూడి మండలం జి మామిడాడ గ్రామంలో ఈ నెల 22వ తేదీన ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చకసంఘం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆదిశైవ అర్చకసంఘం ఉపాధ్యక్షుడు కొల్లిపర యజ్ఞనారాయణశర్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి పలువురు రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అర్చకుల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునేందుకు సంఘ సభ్యులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



పెనుగంచిప్రోలుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ తంబరేణి నరసింహారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుగంచిప్రోలులోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ప్యాడ్‌లు, జామెంటరీ బాక్సులను జడ్‌పీటీసీ గింజుపల్లి శ్రీదేవి చేతుల మీదుగా అందజేశారు. తంబరేణి పౌండేషన్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, హాస్టల్ వెల్ఫేర్ అధికారి పూసపాటి సైదులు, టీడీపీ మండల కార్యదర్శి గింజుపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **- పెనుగంచిప్రోలు**

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పెనుగంచిప్రోలు: మండలంలోని గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన చిద్దెల ఏసోబు కుమార్తె నాగలక్ష్మీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 25వేల రూపాయల చెక్కును సర్పంచ్ పొన్నం రంగారావు, బుధవారం అందజేశారు. తమకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కావడం పట్ల ఏసోబు కుటుంబ సభ్యులు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు సర్పంచ్ పొన్నం రంగారావు తెలిపారు.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు



18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి

కంచికచర్లరూరల్: కంచికచర్లలో రాజస్థానీలు బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల నుంచి శ్రీకృష్ణభగవాడికి ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి మేళతాళాలతో ఊరేగింపు జరిపారు. అనంతరం విగ్రహాన్ని కీసర మునేటిలో నిమజ్జనంచేశారు. కార్యక్రమంలో అన్వర్, రమేష్‌కుమార్, సురేష్‌కుమార్, దినేష్, సల్వారాంజీ, భగవాన్‌సింగ్, వేజీరామ్, ప్రకాశ్ పాల్గొన్నారు.


కంచికచర్లలో శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు

కష్టపడితే సముచిత స్థానం

ఏఎంసీ చైర్మన్‌ను సన్మానించిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు


మంత్రి అభినందన


చిరుమామిళ్లకు ఘన స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు, అభిమానులు

నందిగామ: అంకితభావంతో పని చేసే వారికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానంలభిస్తుందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం ఏఎంసీ చైర్మన్‌గా పదవీ ప్రమాణస్వీకారం చేస్తున్న చిరు మామిళ్ల శ్రీనివాసరావును సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా పార్టీ అభ్యున్నతికి అంకిత భావంతో పని చేసిన చిరుమామిళ్ల రుణం తీర్చుకోలేనిదన్నారు. సేవలకు గుర్తుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏఎంసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు చిత్త శుద్ధితో సేవలందించాలని కోరారు. పార్టీలో కష్ట పడిన వారికి ఎప్పటికీ అన్యాయం జరగదన్నారు.

సుబాబుల్ రైతుల బాధ్యత నాదే
మంత్రి దేవినేని ఉమా

నందిగామ: సుబాబుల్ రైతులను ఆదుకునే బాధ్యత నాదేనని, రైతుల కష్టాలు తనకు తెలుసని, త్వరలోనే పాత బకాయిలతోపాటు అన్ని సమస్యలూ పరిష్కారం చేస్తానని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. నందిగామ ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవ ర్యాలీలో బుధవారం పాల్గొన్న ఆయన చందాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉమా మాట్లాడుతూ సుబాబుల్ కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై తీవ్రంగా స్పందించారు. కంపెనీలు కావాలనే కొనుగోళ్లు తగ్గించి రైతులతో ఆటలాడే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోళ్లు సక్రమంగా జరిగేలా చర్యలు చేపడతానన్నారు. పేపర్ కంపెనీల ఆటలకు అడ్డుకట్ట వేస్తానన్నారు. మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి, సుబాబుల్ సాగవుతున్న జిల్లాల మంత్రులు, కలెక్టర్లు, రైతు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యచరణ చేపడతానన్నారు. ఎస్‌పీఎం బకాయిల విషయం కూడా కొలిక్కి తీసుకువస్తున్నట్లు తెలిపారు. దీనిపై మంత్రి నారా లోకేష్ కూడా సుముఖంగా ఉన్నారన్నారు. నందిగామ నియోజకవర్గంలో పెద్దయెత్తున ఎత్తిపోతల పథకాల నిర్మాణం చేపట్టానన్నారు. రైతు ప్రతినిదులు, రైతులు సదరు స్కీములను సక్రంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఏఎంసీ చైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, రాటకొండ మల్లికార్జున రావు, డీసీ చైర్మన్‌లు నెలకుదిటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి కొనుగోళ్లు పరిశీలన

రైతులు మిర్చిని విధిగా యార్డులో విక్రయించి లబ్ధిపొందాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కోరారు. నందిగామ మార్కెట్ యార్డులో బుధవారం మొత్తం 2950 టిక్కీల మిర్చిని కొనుగోలు చేశారు. అత్యధికంగా 79 వందల రూపాయల ధర లభించగా, అత్యల్పంగా 45 వందల రూపాయల ధర లభించింది. ఈసందర్భంగా చైర్మన్ చిరుమామిళ్ల మాట్లాడుతూ యార్డులో మిర్చి విక్రయించే రైతుల కోసం అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

చందాపురం నుంచి..

ప్రమాణ స్వీకారానికి చిరుమామిళ్ల శ్రీనివాసరావు బుధవారం తన స్వగ్రామం చందాపురం నుంచి భారీ ర్యాలీతో నందిగామ యార్డుకు చేరుకున్నారు. నందిగామ, చందర్లపాడు, పెనుగంచిప్రోలు మండలాల రైతులతోపాటు రెండు నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నాయకులు పెద్దయెత్తున హాజరయ్యారు. తెలుగుయువత కార్యకర్తలు బైక్ ర్యాలీ చేపట్టగా, కార్యకర్తలు బాణసంచా కాల్చారు. నందిగామ గాంధీ సెంటర్‌లో చిరుమామిళ్లపై పూల వర్షం కురిపించారు. ప్రజలకు చిరుమమిళ్ల అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

రైతుకు ప్రభుత్వం అండ

పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ


గోదాం శిలాఫలాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ అనురాధ, ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని, ఎమ్మెల్యే సౌమ్య తదితరులు

వీరులపాడు : ఆరుగాలం కష్టించి పండించిన రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గద్దె అనురాధ అన్నారు. చౌటపల్లిలో 16.50 లక్షల రూపాయలతో నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయం, గోదాంతోపాటు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు బుధవారం ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపనలు చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ మాట్లాడతూ సుబాబుల్ రైతుల సమస్యలపై మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సీఎం సంప్ర దించారన్నారు. త్వరలోనే ఆ సమస్యను పరి ష్కారం అవుతుందన్నారు. అప్కాబ్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 465 సహకార సంఘాలలో ఈ ఏడాది 900 కోట్ల రూపాయల రుణ లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 600 కోట్ల రూపాయల రుణాలు అందించామన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా రుణాలు అందిస్తున్నామన్నారు. రైతులకు రుణం కావాలంటే సహకార సంఘాన్ని సంప్రదిస్తున్నామని. కేవలం వ్యవసాయ రుణానికే కాకుండా ఎల్‌టీ రుణాలు తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతులను అదుకునేందుకు సొసైటీలు ఏర్పాడ్డాయన్నారు. ప్రతిరైతు సబ్సిడీ పై రుణం పొందాలంటే వారికి సకాలంలో రుణాలు అందించేది సహకార సంఘాలే అన్నారు. భవన ప్రారంభోత్సవం అనంతరం మద్దినేని గంగాధర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

సహకార సంఘం అధ్యక్షుడు యడ్లపల్లి కోటేశ్వరరావు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఎంపీపీ జయపాల్, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, లెఫ్టకెనాల్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి, సర్పంచ్ పడిగల నాగేంద్రం, డీసీ మాజీ చైర్మన్ గురజాల అజయ్‌కుమార్, బోజడ్ల డూండి సంగమేశ్వరరావు, వివిధ సొసైటీల అధ్యక్షులు, జిల్లా తెలుగురైతు ఉపాధ్యాక్షుడు దాములూరి మధుసూదనరావు, ఏఎంసీ డైరెక్టర్ కొండ్రగుంట శ్రీనివాసకుమార్, ఉపాధ్యాక్షుడు పసుపులేటి పుల్లారావు పాల్గొన్నారు.

రెండు నెలల వేతనం ఇవ్వలేదు.. : ఉపాధి కూలీలు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనిచేసి రెండు మాసాలు గడుస్తున్నా తమకు వేతనం ఇవ్వలేదంటూ కూలీలు బుధవారం జడ్పీచైర్ పర్సన్ గద్దె అనురాధ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యల ఎదుట వాపోయారు. అధికారులు వేతనాలు రేపు, మాపు అంటూ కాలం వెళ్లదిస్తున్నారే తప్ప ఇవ్వడం లేదన్నారు. ఎవరికీ విన్నవించిన పట్టించుకోవడం లేదని ఉపాధి కూలీలు బాణావత్ సామ్రాజ్యం, కోట సీతమ్మ, సాంబయ్య తదితరులు ఫిర్యాదు చేశారు. స్పందించిన వారి అధికారులతో మాట్లాడి త్వరలోనే వేతనాలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇళ్లు ఖాళీ చేయిస్తే రోడ్డున పడతాం

● మంత్రి రవీంద్రకు ఉమా కాలనీ వాసుల గోడు

నందిగామ: తన నివాసాలు ఖాళీ చేయించి ప్రభుత్వం అపార్ట్‌మెంట్‌లు నిర్మించి పేదలకు పంపిణీ చేయాలని నిర్ణయించిందని, దీని వల్ల తాము రోడ్డున పడతామని పట్టణంలోని ఉమా కాలనీ వాసులు మంత్రి కొల్లు రవీంద్ర వద్ద వాపోయారు. నందిగామ యార్డులో మంత్రిని కొల్లును బుధవారం కలసి కాలనీ వాసులు దీర్ఘకాలంగా తాము కాలనీలో నివాసం ఉంటున్నామన్నారు. తమకు పట్టాలు ఇవ్వాలని కోరారు. తమను ఖాళీ చేయించి ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుందని ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కొల్లు మాట్లాడుతున్న దీనిపై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఉమా కాలనీ వాసులు

గ్రామసభలో అర్జీలు అందజేత

వీరులపాడు: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమిని చేపట్టిందని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. అల్లూరులో బుధవారం గ్రామసభ జరిగింది. రెవెన్యూ సమస్యలకు సంబంధించి రైతులు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు దగ్గుల కేశవరెడ్డి, అల్లూరు పీహెచ్‌సీ చైర్మన్ దగ్గుల లక్ష్మీనారాయణరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వీలాసాగరపు మల్లికార్జునరావు, శివారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నందిగామ
4
కృష్ణా ● గురువారం 17 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి

కంచికచర్లరూరల్: కంచికచర్లలో రాజస్థానీలు బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల నుంచి శ్రీకృష్ణభగవాడికి ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి మేళతాళాలతో ఊరేగింపు జరిపారు. అనంతరం విగ్రహాన్ని కీసర మునేటిలో నిమజ్జనంచేశారు. కార్యక్రమంలో అన్వర్, రమేష్‌కుమార్, సురేష్‌కుమార్, దినేష్, సల్వారాంజీ, భగవాన్‌సింగ్, వేజీరామ్, ప్రకాశ్ పాల్గొన్నారు.



కంచికచర్లలో శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు

కష్టపడితే సముచిత స్థానం

ఏఎంసీ చైర్మన్‌ను సన్మానించిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మంత్రి అభినందన



చిరుమామిళ్లకు ఘన స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు, అభిమానులు

నందిగామ: అంకితభావంతో పని చేసే వారికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానంలభిస్తుందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం ఏఎంసీ చైర్మన్‌గా పదవీ ప్రమాణస్వీకారం చేస్తున్న చిరుమామిళ్ల శ్రీనివాసరావును సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా పార్టీ అభ్యున్నతికి అంకిత భావంతో పని చేసిన చిరుమామిళ్ల రుణం తీర్చుకోలేనిదన్నారు. సేవలకు గుర్తుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏఎంసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు చిత్త శుద్ధితో సేవలందించాలని కోరారు. పార్టీలో కష్ట పడిన వారికి ఎప్పటికీ అన్యాయం జరగదన్నారు.

సుబాబుల్ రైతుల బాధ్యత నాదే

మంత్రి దేవినేని ఉమా

నందిగామ: సుబాబుల్ రైతులను ఆదుకునే బాధ్యత నాదేనని, రైతుల కష్టాలు తనకు తెలుసని, త్వరలోనే పాత బకాయిలతోపాటు అన్ని సమస్యలూ పరిష్కారం చేస్తానని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. నందిగామ ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవ ర్యాలీలో బుధవారం పాల్గొన్న ఆయన చందాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉమా మాట్లాడుతూ సుబాబుల్ కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై తీవ్రంగా స్పందించారు. కంపెనీలు కావాలనే కొనుగోళ్లు తగ్గించి రైతులతో ఆటలాడే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోళ్ల సక్రమంగా జరిగేలా చర్యలు చేపడతానన్నారు. పేపర్ కంపెనీల ఆటలకు అడ్డుకట్ట వేస్తానన్నారు. మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి, సుబాబుల్ సాగవుతున్న జిల్లాల మంత్రులు, కలెక్టర్లు, రైతు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యచరణ చేపడతానన్నారు. ఎస్‌పీఎం బకాయిల విషయం కూడా కొలిక్కి తీసుకువస్తున్నట్లు తెలిపారు. దీనిపై మంత్రి నారా లోకేష్ కూడా సుముఖంగా ఉన్నారన్నారు. నందిగామ నియోజకవర్గంలో పెద్దయెత్తున ఎత్తిపోతల పథకాల నిర్మాణం చేపట్టనున్నారు. రైతు ప్రతినిధులు, రైతులు సదరు స్కీములను సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఏఎంసీ చైర్మన్లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, రాటకొండ మల్లికార్జున రావు, డీసీ చైర్మన్లు నెలకుదిటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి కొనుగోళ్లు పరిశీలన

రైతులు మిర్చిని విధిగా యార్డులో విక్రయించి లబ్ధిపొందాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కోరారు. నందిగామ మార్కెట్ యార్డులో బుధవారం మొత్తం 2950 టిక్కీల మిర్చిని కొనుగోలు చేశారు. అత్యధికంగా 79 వందల రూపాయల ధర లభించగా, అత్యల్పంగా 45 వందల రూపాయల ధర లభించింది. ఈసందర్భంగా చైర్మన్ చిరుమామిళ్ల మాట్లాడుతూ యార్డులో మిర్చి విక్రయించే రైతుల కోసం అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

చందాపురం నుంచి..

ప్రమాణ స్వీకారానికి చిరుమామిళ్ల శ్రీనివాసరావు బుధవారం తన స్వగ్రామం చందాపురం నుంచి భారీ ర్యాలీతో నందిగామ యార్డుకు చేరుకున్నారు. నందిగామ, చందర్లపాడు, పెనుగంచిప్రోలు మండలాల రైతులతోపాటు రెండు నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నాయకులు పెద్దయెత్తున హాజరయ్యారు. తెలుగుయువత కార్యకర్తలు బైక్ ర్యాలీ చేపట్టగా, కార్యకర్తలు బాణసంచా కాల్చారు. నందిగామ గాంధీ సెంటర్లో చిరుమామిళ్లపై పూల వర్షం కురిపించారు. ప్రజలకు చిరుమామిళ్ల అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

రైతుకు ప్రభుత్వం అండ

పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

వీరులపాడు : ఆరుగాలం కష్టించి పండించిన రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గద్దె అనురాధ అన్నారు. చౌటపల్లిలో 16.50 లక్షల రూపాయలతో నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయం, గోదాంతోపాటు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు బుధవారం ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపనలు చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ మాట్లాడుతూ సుబాబుల్ రైతుల సమస్యలపై మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సీఎం సంప్రదించారన్నారు. త్వరలోనే ఆ సమస్యను పరిష్కారం అవుతుందన్నారు. ఆప్కాబ్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 465 సహకార సంఘాలలో ఈ ఏడాది 900 కోట్ల రూపాయల రుణ లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 600 కోట్ల రూపాయల రుణాలు అందించామన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా రుణాలు అందిస్తున్నామన్నారు. రైతులకు రుణం కావాలంటే సహకార సంఘాన్ని సంప్రదిస్తున్నామని. కేవలం వ్యవసాయ రుణానికే కాకుండా ఎల్‌టీ రుణాలు తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు సొసైటీలు ఏర్పాడ్డాయన్నారు. ప్రతిరైతు సబ్సిడీ పై రుణం పొందాలంటే వారికి సకాలంలో రుణాలు అందించేది సహకార సంఘాలే అన్నారు. భవన ప్రారంభోత్సవం అనంతరం మద్దినేని గంగాధర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

సహకార సంఘం అధ్యక్షుడు యడ్లపల్లి కోటేశ్వరరావు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఎంపీపీ జయపాల్, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, లెఫ్టినెంట్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి, సర్పంచ్ పడిగల నాగేంద్రం, డీసీ మాజీ చైర్మన్ గురజాల అజయ్‌కుమార్, బోజడ్ల డూండి సంగమేశ్వరరావు, వివిధ సొసైటీల అధ్యక్షులు, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధుసూదనరావు, ఏఎంసీ డైరెక్టర్ కొండ్రగుంట శ్రీనివాసకుమార్, ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు పాల్గొన్నారు.



గోదాం శిలాఫలాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ అనురాధ, ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని, ఎమ్మెల్యే సౌమ్య తదితరులు

రెండు నెలల వేతనం ఇవ్వలేదు.. : ఉపాధి కూలీలు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనిచేసి రెండు మాసాలు గడుస్తున్నా తమకు వేతనం ఇవ్వలేదంటూ కూలీలు బుధవారం జడ్పీచైర్ పర్సన్ గద్దె అనురాధ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యల ఎదుట వాపోయారు. అధికారులు వేతనాలు రేపు, మాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప ఇవ్వడం లేదన్నారు. ఎవరికీ విన్నవించిన పట్టించుకోవడం లేదని ఉపాధి కూలీలు బాణావత్ సామ్రాజ్యం, కోట సీతమ్మ, సాంబయ్య తదితరులు ఫిర్యాదు చేశారు. స్పందించిన వారి అధికారులతో మాట్లాడి త్వరలోనే వేతనాలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇళ్లు ఖాళీ చేయిస్తే రోడ్డున పడతాం

● మంత్రి రవీంద్రకు ఉమా కాలనీ వాసుల గోడు

నందిగామ: తన నివాసాలు ఖాళీ చేయించి ప్రభుత్వం అపార్ట్‌మెంట్‌లు నిర్మించి పేదలకు పంపిణీ చేయాలని నిర్ణయించిందని, దీని వల్ల తాము రోడ్డున పడతామని పట్టణంలోని ఉమా కాలనీ వాసులు మంత్రి కొల్లు రవీంద్ర వద్ద వాపోయారు. నందిగామ యార్డులో మంత్రిని కొల్లును బుధవారం కలిసి కాలనీ వాసులు దీర్ఘకాలంగా తాము కాలనీలో నివాసం ఉంటున్నామన్నారు. తమకు పట్టాలు ఇవ్వాలని కోరారు. తమను ఖాళీ చేయించి ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్ల నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుందని ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కొల్లు మాట్లాడుతున్న దీనిపై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఉమా కాలనీ వాసులు

గ్రామసభలో అర్జీలు అందజేత

వీరులపాడు: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమిని చేపట్టిందని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. అల్లూరులో బుధవారం గ్రామసభ జరిగింది. రెవెన్యూ సమస్యలకు సంబంధించి రైతులు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు దగ్గుల కేశవరెడ్డి, అల్లూరు పీహెచ్‌సీ చైర్మన్ దగ్గుల లక్ష్మీనారాయణరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వీలాసాగరపు మల్లికార్జునరావు, శివారెడ్డి పాల్గొన్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : నేనేరాజు నేనే మంత్రి స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : లై

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	15 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	15 వరకు	275238	9848824365

ఉపాధి పనుల్లో అవకతవకలు

సామాజిక తనిఖీ బృందం గుర్తింపు

నందిగామరూరల్ : మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరిగినట్లుగా గుర్తించారు. నందిగామలోని శ్రీశక్తిభవన్ ఆవరణలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదికలో బృందం సభ్యులు మాట్లాడుతూ సొమ్ము చెల్లింపులో అవకతవకలు జరగాయన్నారు. 23 గ్రామాల్లో రూ.3.24 కోట్ల విలువైన 2027 పనులు జరగాయన్నారు. గ్రామాల్లో కంపోస్టు, పంట కుంటలు, పంట కాల్వల పనుల్లో అవకవతకలు జరిగాయన్నారు. పింఛన్ సొమ్ము చెల్లింపుపై తనిఖీ చేశారు. బీమా సొమ్ము కొంత మంది అనర్హులకు ఇచ్చారన్నారు. అదనపు డ్వామా పీడీ బి. జ్యోతిబసు, సీఈవో వై. సుభాషిణి, డ్వామా డీఈపీఆర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ అవతవకలకు సంబంధించి కంపోస్టులను పదిరోజుల్లో నిర్మించాలని లేకుంటే వారి వేతనం నుంచి సొమ్మును రికవరీ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ పున్నం నాయుడు, టీవోటీ ఎం.రమేష్, డీఆర్‌డీప సతీష్, డీపీఎం పి.సుబాషిణి, బీఎస్ఎస్‌వీ సుమ, ఎంపీడీవో సుమమాలిని, ఏపీవో వినీల, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంఈవో బాలాజీనాయక్

కంచెల ప్రాథమిక పాఠశాలలో అధికారుల తనిఖీ

నందిగామరూరల్: కంచెల ప్రాథమిక పాఠశాలలో కనపడని స్వచ్ఛ భారత్ గురించి ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై అధికారులు స్పందించారు. తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంఈవో బాలాజీ బుధవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల పనితీరుపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల హెచ్చరికతో పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయుల సమన్వయంతో

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పాఠశాల మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంతోపాటు పాఠశాల మధ్యాహ్న భోజనం, వంటగదులు శుభ్రంగా ఉంచాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా మరుగుదొడ్లను శుభ్రం చేయాలన్నారు. పనితీరు మారకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

ఇంటర్‌నెట్‌కు అంతరాయం..

నిలిచిన ఆన్‌లైన్ సేవలు

కంచికచర్ల: ఇంటర్‌నెట్‌కు అంతరాయం ఏర్పడడంతో బుధవారం ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. కంచికచర్ల ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి బీఎస్ఎన్ఎల్ నెట్ సరఫరా నిలిచిపోయింది. సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు, బ్యాంకుల్లో నగదు లావాదేవీలకు ఇబ్బందులు కలిగాయి. క్రయ విక్రయదారులు, ఖాతాదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. బీఎస్ఎన్ఎల్ అధికారులు పునరుద్ధరించినప్పటికీ పూర్తి స్థాయిలో నెట్ అందుబాటులోకి రాలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నెట్ పనిచేయక నిరీక్షణ

గౌతు లచ్చన్నకు ఘన నివాళి

నందిగామరూరల్: కంచలలో బుధవారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంకి వీరాస్వామి ఆధ్వర్యంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ లచ్చన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నాయకులు నాయుడు నరసింహారావు, యడపల్లి శ్రీనివాసరావు, బి.అమరం, నాయుడు రామ్మోహనరావు, కొండ, వెంకటేశ్వరరావు, బూరా రాధాకృష్ణ, నరసింహారావు, యలమంద పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

భూ సమస్యలపై 22 అర్జీలు

నందిగామరూరల్: రుద్రవరంలో మీ ఇంటికి మీ భూమి గ్రామసభ బుధవారం గ్రామసభ జరిగింది. భూ సమస్యలపై 22 అర్జీలు రైతులు అందజేశారని తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జిల్లేపల్లి మరియమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెపోగు రజనీ, ఆర్ఐ జె.వెంకటేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు దరఖాస్తు అందజేస్తున్న రైతులు

సేవలకు గుర్తింపు

కంచికచర్ల: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డీజీఎం నన్నపనేని రంగబాబు సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి యనమల రామృష్ణుడు, కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రశంసాపత్రం అందజేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర బలహీనవర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రుణాలు అందచేయటంలో కేడీసీసీ బ్యాంకు ప్రథమ స్థానంలో ఉండటంతో ఈ గుర్తింపు లభించింది. గతంలో కూడా రంగబాబు పలు పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అభినందించారు.



మంత్రి యనమల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న రంగబాబు

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	41	41
వంగ	24	24
బెండ	16	18
పచ్చిమిర్చి	26	26
బజ్జీ మిర్చి	22	23
కాకర	14	13
బీర	12	12
కాలిఫ్లవర్	18	17
క్యాబేజి	18	18
క్యారెట్	54	57
దొండ	14	16
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	22	22
గోరు చిక్కుళ్లు	20	22
దోస	12	12
సొరకాయ	6	7
అరటికాయ	7	8
చామ దుంప	26	26
మునగకాయ	5	5
కంద	24	26
బీట్‌రూట్	22	22
కీరదోస	18	18
బీన్స్	60	60
కాప్సికం	48	44
చిలకడ దుంప	22	25

వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన

చంద్రబాబు రాష్ట్ర యువసేన జాతీయ అధ్యక్షుడు రఘుబాబు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చంద్రబాబు యువసేన మెరుగైన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని చంద్రబాబు రాష్ట్ర యువసేన జాతీయ అధ్యక్షుడు చెన్నోజు రఘుబాబు తెలిపారు. కొండపల్లి బీసీ బాలికల వసతి గృహాన్ని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్యాన్లు, చాపలు, పెన్నులు, పుస్తక సామాగ్రిని విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు అనుబంధ సంస్థ పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో హెచ్ఎఫ్‌సీఎస్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యప్రసాద్, బ్రాంచి మేనేజర్ నల్లూరి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బొర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హాం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సినిమాలు

కమల	: లై
నటరాజ్ ఏసీ	:జయ జానకీ నాయక
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,800 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,416 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,400 (కేజీ)

పార్కులో ఆహ్లాదం ఎక్కడ!

■ సౌకర్యాల కొరతతో ప్రజల ఇక్కట్లు ■ ఆటపాటలకు ప్రత్యేక వసతులు లేవు ■ ఫలించని తన్నీరు యత్నాలు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు ఏకైక ఆహ్లాదాన్ని పంచే మునిసిపల్ పార్కు సౌకర్యాల లేమి వేధిస్తోంది. జగ్గయ్యపేట పురపాలక సంఘం ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో పార్కును అభివృద్ధి చేసింది. పార్కులో మొక్కల పెంపకాన్ని చేపట్టింది. మధ్యలో ఫౌంటెన్లు, వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసింది. పార్కులో మొక్కలు పెరిగి ఓ రూపం వచ్చింది. విద్యుద్దీకరణ పనులు పూర్తి కాలేదు. లోపల కనీసం టాయిలెట్లు ఏర్పాటు చేయలేదు. పార్కులో సౌకర్యాలు కల్పనకు మధ్యలో ఓ దాత ముందుకు వచ్చినా పేరు విషయంలో ఏర్పడ్డ వివాదంతో దాత వెనక్కిపోయారు. పార్కుకు క్రమక్రమంగా సందర్శకుల సంఖ్య పెరిగినా సౌకర్యాలు లేమి వల్ల ఎక్కువ సేపు ప్రజలు గడపలేకపోతున్నారు. పార్కులో పిల్లల వినోదానికి, ఆటపాటలకు ప్రత్యేక వసతులు లేవు. పిల్లలకు జారుడు బండలు, ఉయ్యాలు మినహా పెద్ద సౌకర్యాలు లేవు. పురపాలకసంఘం చైర్మన్‌గా తన్నీరు నాగేశ్వరరావు హాయాంలో పుష్కరాల పేరుతో పలు పనులు చేపట్టినా ప్రజలు సంతృప్తి చెందటం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఊర చెరువును ట్యాంకుబండ్ తరహాలో అభివృద్ధి చేస్తున్నందున అదే ప్రాంతంలో ఉన్న పార్కును అభివృద్ధి పరచాల్చి ఉంది. ఎమ్మెల్యే తాతయ్య పార్కు అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


జగ్గయ్యపేట పార్కు ఓవరాల్ వ్యూ

గౌతు లచ్చన్నకు బీసీ నేతల నివాళి


గౌతు లచ్చన్నకు నివాళిలర్పిస్తున్న రాంబాబుగౌడ్ తదితరులు

జగ్గయ్యపేట: బీసీల కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు గౌతు లచ్చన్న అని పలువురు బీసీ నేతలు కొని యాడారు. పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముక్త్యాల బస్టాండ్ వద్ద కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతిని నిర్వ హించారు. గౌతు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గౌతు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని బీసీలు సంఘ టిత ఉద్యమాలు చేసి డిమాండ్లను సాధించు కోవాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబుగౌడ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాఘవచారి, దేవరకొండ శ్రీనివాసరావు, శివ, వాసు తదితరులు పాల్గొన్నారు

ఇండోర్ సబ్ స్టేషన్‌లో లైన్ల మార్పిడి

30 వరకు కోదాడ రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగ్గయ్యపేట: పట్టణంలో కోదాడ రోడ్డులో నిర్మిస్తున్న ఇండోర్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లైన్ల మార్పిడి పనులు బుధవారం నుంచి ప్రారంభించినట్టు ట్రాన్స్‌కో ఏఈ బాబురావు చెప్పారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌కు వచ్చే 33కేవీ, 11 కేవీ లైన్ల ఏర్పాటు పనుల కోసం ఈ నెల 30 వరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు. బస్టాండ్ నుంచి కోదాడ రోడ్డులో రెండు వైపుల ఉన్న శాంతినగర్, విష్ణుప్రియనగర్, పుట్ట బజార్, కాకానినగర్, డాంగేనగర్, డీవీఆర్ నగర్, లిటిల్ ఏంజిల్స్ ఏరియాలో ఉదయం గం.9ల నుంచి మధ్యాహ్నం 1.గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలి పారు. ప్రజలు, ముఖ్యంగా ఆ ప్రాంత వాసులు ఈ అసౌకర్యాన్ని గమనించాలని ఏఈ తెలిపారు.

ముత్యాలమ్మకు చందనోత్సవం నేడు

జగ్గయ్యపేట: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ముత్యాలమ్మ దేవస్థానంలో చందనోత్సవం నిర్వహిస్తున్నట్టు దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అప్పన మణికుమార్ తెలిపారు. అమ్మవారికి చందనంతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు చందనోత్సవానికి హాజరు కావాలని కోరారు.

జగ్గయ్యపేటలో భారీ వర్షం

తటాకాలుగా మారిన రోడ్లు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ప్రాంతంలో బుధవారం భారీ వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా ఉక్కపోతతో అల్లాడిపోయిన ప్రజలకు వర్షం ఎంతో ఊరట కలిగించింది. బుధవారం కురిసిన వర్షానికి రోడ్లన్ని జలమయమయ్యాయి. స్కూల్ జోన్‌గా ఉన్న ఆర్సీఎం స్కూల్‌నుంచి అయ్యప్పనగర్ వరకు రోడ్లు తటకాలుగా, పిల్ల కాలువలుగా మారిపోయాయి.


కాల్వలను తలపిస్తున్న ఆర్సీఎం స్కూల్ రోడ్డు

తీరని ఎర్రకాల్వ సమస్య

దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిన వైనం



ఎర్రకాల్వలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్ (పాత చిత్రం)

జగ్గయ్యపేట: దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎర్రకాల్వ మురుగు సమస్య తీరటం లేదు. సమైక్య రాష్ట్రంలో ఉండగా ఎర్ర కాల్వ కట్ట అభివృద్ధికి చేపట్టిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. కాల్వ కట్టను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను దశలవారీగా తొలగిస్తు అధికారులు ఇంతవరకు పూర్తిచేయలేదు. కట్టను పటిష్టపరచి ఆలైన్‌మెంట్ చేసేందుకు వచ్చిన నిధులు అలానే ఉండిపోయాయి. పట్టణ ఊరచెరువుకు సప్లై చానల్‌గా ఉన్న ఎర్రకాల్వ మురికి కూపంగా మారింది. కట్ట ఆక్రమణదారుల ఇళ్లకు, కోదాడ రోడ్డు, సీతారాంపురం ప్రాంతం వాడకం నీరు కలిసి డ్రైనేజీగా రూపాంతరం చెందింది. మురుగునీటి తటాకంగా మారి దోమలు ఉత్పత్తి కేంద్రంగా మారింది. ఓ వైపు ప్రభుత్వం ఊరచెరువును ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా ఎర్రకాల్వపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

మండలంలోని రావిరాల గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు ఇబ్రహీంపట్టణం మండలం పెర్రీకి చెందిన ప్రజాహర్షినీ ఫౌండేషన్ ఐదువేల రూపాయల విలువైన పలకలు, భోజనం ప్లేట్లు, గ్లాసులను పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కోలా పరబ్రహ్మం, నాగినేని శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్, నడుకుదురు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. - జగ్గయ్యపేటరూరల్



విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించాలి


టెన్త్ టాపర్‌కు స్వర్ణ పతకం అందజేస్తున్న వంశీ

జగ్గయ్యపేటరూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందిం చేందుకు ప్రోత్సాహకాలు అందించాలని టీడీపీ జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు కనపర్తి వంశీ అన్నారు. గండ్రాయి జిల్లా పరిషత్ పాఠశాలలో 2016-17 పదో తరగతిలో స్కూల్ ఫస్ట్ గ్రేడ్‌లో ఉత్తీర్ణులైన వడ్డాణపు జ్యోతికి ప్రోత్సాహకంగా స్వర్ణ పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతోపాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. విద్యార్థులలో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఔత్సాహికులు ముందుకు వచ్చి ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చిత్రాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మీ ఇంటికి-మీ భూమి'ని సద్వినియోగం చేసుకోండి

జగ్గయ్యపేటరూరల్: రెవెన్యూ సేవలను ఇంటిముందుకు తెచ్చేందుకే ప్రభుత్వం 'మీ ఇంటికి-మీ భూమి' కార్యక్రమం నిర్వహిస్తుందని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై రైతులు అందజేసిన 50 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కరరావు, ఎలక్షన్ డీటీ మనోహర్, వీఆర్వో కిషోర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 16వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 16వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల -లై
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - ఫిదా

ఎట్టకేలకు జడ్పీ రోడ్లకు మోక్షం

- ముసునూరు మండలానికి రూ. 61లక్షలు మంజూరు
- అంతర్గత రహదారుల పనులు త్వరలో ప్రారంభం

(ముసునూరు)

జడ్పీరహదారులకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. గ్రామాల్లోఅంతర్గత రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రయాణం ప్రజలకు నరకప్రాయంగా మారింది. ఈ పరిస్థితుల్లో మండలంలోని రహదారుల అభివృద్ధికి పంచాయతీరాజ్‌శాఖామంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో, జడ్పీ చైర్‌పర్సన్ గద్దెఅనురాధ సహాయంతో రూ.61లక్షల నిధులు మంజూరు అయ్యాయి. గ్రామాల్లో పంటపొలాల్లోకి వెళ్ళటానికి దాదాపు అన్నిజడ్పీరహదారులే ఉన్నాయి. రైతులు, కూలీలు, ప్రయాణికులు ఈ రహదారుల నుంచి వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారులు గోతులు, మార్జిన్‌లు కోతకు గురికావడం, ఇరువైపులా ముళ్ళపొదలు పెరిగిఉండటం వల్ల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటి మరమ్మతులకు కావాల్సిన నిధుల ప్రతిపాదనలు జడ్పీచైర్‌పర్సన్ గద్దెఅనురాధ పంపి, నిధుల మంజూరుకు కృషిచేశారు. త్వరలో ఈ రహదారుల అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి. మండలంలోని 16గ్రామాల్లో 29కిలోమీటర్ల మేర 25అంతర్గత రహదారులు, బి.టి రోడ్ల మరమ్మతులకు రూ.61లక్షల నిధులతో పనులు ప్రారంభం కానున్నాయి. సూరేపల్లి - బాసవరప్పాడు, రమణక్కపేట - చిత్తపూరు, గోగులంపాడు - ముక్కొల్లుపాడు, చెక్కపల్లి -యల్లాపురం, గుడిపాడు, వేల్పుచర్ల - అన్నపనేనివారిగూడెం, పెద్దపాటివారిగూడెం, కొర్లకుంట - తుక్కులూరు, అక్కిరెడ్డిగూడెం - గోగులంపాడు, రమణక్కపేట - సోమవరం గ్రామాల్లోవున్న పలు బి.టి, గ్రావెల్‌రహదారులు అభివృద్ధి చేయనున్నారు.


అభివృద్ధి కానున్న ముసునూరు జడ్పీ రహదారి


రమణక్కపేటలోని అంతర్గత రహదారి

రహదారుల అభివృద్ధికి పెద్దపీట

జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు

గ్రామీణప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాదినిధులను మంజూరు చేస్తోంది. గ్రామాల్లో సీసీరోడ్లునిర్మాణానికి ఇటీవల మ్యాచింగ్ నిధులు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పలుగ్రామాల్లో అంతర్గత రహదారులు రూపురేఖలు మారనున్నాయి. ప్రస్తుతం గ్రామంలో అంతర్గత రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరుచేయడంతో ప్రజల రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయి. వీటి పనులను త్వరలోనే ప్రారంభమయ్యేవిధంగా చర్యలు తీసుకుంటాం.



తహసీల్దార్, ఎస్సైలకు ఘన సన్మానం



ముసునూరు:ముసునూరు తహసీల్దార్ కె.బిసీతారామ్ ఎస్సై కె.శివనారాయణ కుమంగళవారం జిల్లాఇన్‌ఛార్జ్‌మంత్రి యనమలరామకృష్ణుడు, కలెక్టర్ లక్ష్మికాంతంలు ఉత్తమసేవ పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం తహసీల్దార్, ఎస్సైలను ఎంపీపీ మల్లిపెద్దివిజయ మధుసూ దన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటనర్సమ్మగంగారామ్, సర్పంచ్ పేరంమద్దిరామయ్య, మండలటీడీపీ అధ్యక్షుడు దేవినేని ఢలరామ్, సొసైటీ అధ్యక్షుడు రాజానాయన, ఎంపీటీసీ సభ్య డు పంజుగుల వెంకయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు బొల్లినేని బుజ్జి, కాటేపల్లి ప్రసాద్, లక్కపాము కాంతారావు తదితరులు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో మరిన్ని ఉత్తమఅవార్డులను అందుకోవాలని వారు ఆకాంక్షించారు. తహసీల్దార్, ఎస్సైలు మాట్లాడుతూ మండలంలో ఉత్తమసేవలు అందించటంలో ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారాలు మరువలేనివన్నారు.



పూర్వవిద్యార్థి వితరణ

చాట్రాయి: చాట్రాయి ఆర్‌సీఎం పాఠశాలలోని 128మంది విద్యార్థులకు పూర్వవిద్యార్థి మొంద్రువినోద్ రూ.12వేలు విలువైన నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు, పరీక్షప్యాడ్‌లు పంపిణీ చేశారు. వినోద్ ప్రస్తుతం చాట్రాయి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సిస్టర్‌మరియ, సునీతా తదితరులు పాల్గొన్నారు. చాట్రాయి జడ్పీహైస్కూల్లోని విద్యార్థులకు మండలకాపుసంఘం నాయకులు తుమ్మలజగన్ నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

టీడీపీ నేత దేవరపల్లి వెంకటేశ్వరరావు మృతి

చాట్రాయి: చాట్రాయిమండల టీడీపీ ఎస్టీసెల్ మండల మాజీ అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వరరావు (కలెక్టర్) (40) బుధవారం మృతిచెందాడు. వెంకటేశ్వరరావు గతకొన్నినెలలుగా క్యాన్సర్‌వ్యాధితో బాధపడుతున్నాడు. వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని నూజివీడు నియోజకవర్గ టీడీపీ నాయకుడు నూతక్కివేణు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, తెలుగుయువత నాయకుడు తల్లాడ శ్రీనివాసరావు, వివిధపార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.


వెంకటేశ్వరరావు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

గ్రామీణ డాక్ సేవక్‌ల ధర్నా

నూజివీడు టౌన్: జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే అమలుపరచాలని కోరుతూ గ్రామీణడాక్‌సేవక్‌లు ఆలిండియా గ్రామీణడాక్ సేవక్ యూనిట్ ఆధ్వర్యంలో నూజివీడు మెయిన్ పోస్టాఫీస్‌వద్ద ధర్నా నిర్వహించారు. నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న డాక్‌సేవక్‌లు తమసమస్యల పరిష్కారం కోరుతూ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా 8గంటల పనిని అమలుపరచాలని, జి.డి.ఎస్‌లకు పింఛన్ సౌకర్యాన్ని అమలుపరచాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణడాక్‌సేవక్ యూనియన్ సబ్‌డివిజన్ ప్రసిడెంట్ జగన్నాధంవాకిలయ్య, సెక్రటరీ ప్రత్తిపాటి చిన్నప్ప, ఏఎస్‌డి వేల్పుల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



చాట్రాయిలో: చాట్రాయి మండలంలోని పోస్టల్ ఉద్యోగులు బుధవారం సమ్మెలో పాల్గొన్నారు. పోస్టల్ ఉద్యోగులు మాట్లాడుతూ 16వ తేదీనుంచి దేశవ్యాప్తంగా నిరవధికసమ్మె చేపట్టామని, కేంద్రప్రభుత్వం తమసమస్యలను సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని కోరారు.

‘అన్నఅమృతహస్తం’ ను సమర్థవంతంగా అమలు చేయాలి

విస్సన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నఅమృత హస్తం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని, స్త్రీశిశుసంక్షేమశాఖ సీడీపీవో ఇందిరాకుమారి తెలిపారు. బుధవారం విస్సన్నపేటలో ప్రాజెక్టుపరిధిలోని చాట్రాయి, విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇందిరాకుమారి మాట్లాడుతూ ప్రభుత్వంప్రతిష్ఠాత్మకంగా అన్నఅమృతహస్తం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గర్భిణిలకు, బాలింతలకు, అంగన్‌వాడీకేంద్రాల్లోనే ఆహారాన్ని వండి పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని, ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. మహిళల్లో రక్తహీనత ఏర్పడకుండా పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని, వారి బరువు, ఆరోగ్యపరిస్థితులను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పరీక్షించి వారికి తగినవిధంగా చేయూతను ఇవ్వాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రాజెక్టుపరిధిలోని 205 అంగన్‌వాడీకేంద్రాలకు చెందిన కార్యకర్తలు, ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కూడా హాజరై కార్యకర్తలకు, ఆయాలకు పలుసూచనలు ఇచ్చారు.


ప్రాజెక్టు సమావేశంలో మాట్లాడుతున్న ఇందిరాకుమారి

ఇంటర్వ్యూ

పశువైద్య భవనాలకు నిధులు మంజూరు

పశువైద్య అధికారి మహేంద్ర

(చాట్రాయి)



ప్రశ్న: మండలంలో ఎన్నిపశువైద్యశాల భవనాలు శిథిలావస్థకు చేరాయి?కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారా?

జ: చనుబండ, చాట్రాయి, పోలవరం పశువైద్యశాలల భవనాలు శిథిలావస్థకు చేరాయి. వీటిస్థానంలో కొత్తభవనాలు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

ప్రశ్న: గోపాలమిత్రాలు ఏఏ గ్రామాల్లో పనిచేస్తున్నారు? మండలంలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి?

జ: నరసింహారావుపాలెం, తుమ్మగూడెం, జనార్ధనవరం, సోమవరం, కోటపాడు గ్రామాల్లో గోపాలమిత్రలు పశువైద్యసేవలు అందిస్తున్నారు. మండలంలో ఒకవైద్యఅధికారి, వెటర్నరీ అసిస్టెంట్‌లు రెండు, అటెండర్ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ప్రశ్న: పశువులమందు సరఫరా ఎలా ఉంది? కొన్నిమందులు బయటకు రాస్తున్నట్లు పశుపోషకులు చెప్తున్నారు? ఏమిటి?

జ: ప్రభుత్వం నుంచి పశువుల మందుల సరఫరా బాగానే ఉంది. కొన్నిహైయాంటీబైటిక్స్, ఖరీదైన మందులు సరఫరాలేదు. వాటిని మాత్రమే బయటకు రాస్తున్నాం.

ఆంధ్రజ్యోతి
నూజివీడు
5
కృష్ణా, గురువారం 17 ఆగస్టు 2017
నూజివీడు । ముసునూరు । ఆగిరిపల్లి । చాట్రాయి ।

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 19	పచ్చిమిర్చి - రూ.20	కంద - రూ.28	
బెండ - రూ.15	బంగాళదుంప - రూ.16	క్యారెట్ - రూ.28	
బీర - రూ.13	చామదుంప - రూ.29	దొండ - రూ.17	
కాకర - రూ.13	ఉల్లిపాయలు - రూ.32	ఆకుకూర కట్టలు - రూ.2	
టమాట - రూ.40	దోస - రూ.15	చిక్కుడు - రూ.24	
		బీట్‌రూట్ -25	

విద్యార్థులకు సహాయం

చాట్రాయి:కోటపాడుకు చెందిన పేదవిద్యార్థులు సుగ్గల ప్రవల్లిక, నంబూరి నాగబాబు, సుగ్గల నాగసత్యనారాయణలకు జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు రతికంటి రామచంద్రరావు రూ.2 వేలు చొప్పున సహాయం అందజేశారు.

మీఇంటికి మీభూమిని సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు పట్టాదార్‌పాస్ పుస్తకాలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ముసునూరు: రైతులభూసమస్యలను సత్వరమే పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చేపట్టిన మీఇంటికి మీభూమి గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మల్లిపెద్దివిజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావులు అన్నారు. బుధవారం లోపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పేరంమద్దిరామయ్య అధ్యక్షతన మీఇంటికి మీభూమిగ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుసమస్యల పై 133 అర్జీలు రైతులనుండి వచ్చాయని, తహసీల్దార్ కె.బిసీతారామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పంజుగుల వెంకయ్య, టీడీపీ నాయకులు దేవినేనిడలరామ్, బొల్లినేని బుజ్జి, కాటేపల్లి ప్రసాద్, పాల్గొన్నారు.

చిన్నంపేటలో

చాట్రాయి: చిన్నంపేట గ్రామంలో బుధవారం మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం మాట్లాడుతూ భూమిరికార్డుల్లోని తప్పులుసరిదిద్దటానికి ప్రభుత్వం మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని రైతులు అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాటీడీపీ లీగల్‌సెల్ కార్యదర్శి అత్తులూరి శ్రీనివాసరావు, సర్పంచ్ పరసాదనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కుమ్మరిబేబీమ్మ పాల్గొన్నారు.

చిన్నాగిరిపల్లి, అమ్మవారిగూడెం గ్రామాల్లో

ఆగిరిపల్లి: చిన్నాగిరిపల్లి, అమ్మవారిగూడెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన మీఇంటికి మీభూమి గ్రామసభల్లో మూడు దరఖాస్తులు అందాయి. తహసీల్దార్ సి.హెచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి, రెవెన్యూసమస్యల పై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఒక రైతుకు పట్టాదార్‌పాస్‌పుస్తకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారిగూడెం గ్రామసర్పంచ్ జలసూత్రం కృష్ణనారాయణపాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అట్లూరి రమేష్ తదితరులు

మరుగుదొడ్ల పనులు పరిశీలన

ముసునూరు:చిల్లబోయినపల్లి గ్రామంలో అట్లూరి రమేష్ ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను ట్రస్ట్‌ఛైర్మన్ అట్లూరి రమేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగు దొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో ఇప్పటికే మూడుగ్రామాల్లో నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశామని మిగిలిన గ్రామాల్లో 60శాతం మరుగుదొడ్ల పూర్తి అయ్యాయన్నారు. త్వరలోనే అన్నిగ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసి మండలాన్ని వోడీఎఫ్ మండలంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అట్లూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కండేపు బుజ్జి, కండేపు రామగిరి, మందలపు భాను, మోరంపూడి జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై వి.సతీష్

విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం

నూజివీడు రూరల్: స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి రావిచర్ల గ్రామంలో హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్‌లో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పదోతరగతిలో 9.8 పాయింట్లు సాధించిన సి.హెచ్ రుద్రతేజ, 9.5 పాయింట్లు సాధించిన ఎం.ప్రసాద్‌బాబు, 9.3 పాయింట్లు సాధించిన సిహెచ్ చిరంజీవి, ఇంటర్‌లో 974 మార్కులు సాధించిన బి.అనూష, 945 మార్కులు బి.కృష్ణచైతన్య, 925 మార్కులు సాధించిన వి.శ్రావణిలకు నూజివీడు రూరల్ ఎస్సై వి.సతీష్ బహుమతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తులిమెల్లిసంజీవరావు, కె.రమేష్, సీతారామయ్య, హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షుడు ఎం.శివరామకృష్ణ పాల్గొన్నారు.

వెలుగు సీసీలు, మండలసమాఖ్య అధ్యక్షులతో సమీక్ష

నూజివీడు రూరల్: గ్రామాల్లోప్రతి శుక్రవారం విధిగా సమాఖ్యసమావేశాలను నిర్వహించాలని, నూజివీడుమండల వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక మండలవెలుగు కార్యాలయంలో వెలుగుసీసీలు, మండలసమాఖ్య అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకులింకేజీరుణాలు, స్త్రీనిధిపథకం మంజూరు, గ్రామాల్లో మొక్కలునాటే కార్యక్రమం, ఉద్యానవనశాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, ఊరూరాపశుగ్రాసక్షేత్రాల పై రైతులకు అవగాహన కల్పించేకార్యక్రమాలను సమాఖ్యసంఘాల సభ్యులు చేపట్టాలన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

విస్సన్నపేట:అగ్నిప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అగ్నిమాపకఅధికారి పి.కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం విస్సన్నపేట ఆయిల్‌మిల్లువద్ద అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది, మిల్లు యాజమాన్యానికి అందులోపనిచేసే పనివారికి పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రమాదాలు సంభవిస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాల పైడెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిల్లుయాజమాన్యం గంధం సత్యశ్రీహనుమంతురావు, రాజా తదితరులు పాల్గొన్నారు.



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి

డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం

ముసునూరు:చెక్కపల్లిగ్రామంలోవున్న చైతన్యపాఠ శాలలోఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్‌రూమ్, కంప్యూటర్ ల్యాబ్‌లను జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వర రావులతో కలిసి ఎంపీపీ మల్లిపెద్ది విజయమధు సూదన్‌రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొం దించేందుకు డిజిటల్‌క్లాస్‌లు ఉపయోగపడతా యన్నారు. అలాగే కాలానికి అనుగుణంగా విద్యార్థులు అన్నిరంగాల్లో నైపుణ్యత సాధించి ఉన్నతస్థాయిలో నిలవాలని ఎంపీపీ, జడ్పీ టీసీ సభ్యుడు ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ నాగరాజు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్నకు ఘన నివాళి

చాట్రాయి: సర్దార్‌గౌతులచ్చన్న జయంతిని చాట్రాయిలో బుధవారం మండలగౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ గౌడసంఘం అధ్యక్షుడు కందుల కృష్ణ, మండల అధ్యక్షుడు చింతగుంట్ల వెంకటేశ్వ రరావు, జనార్ధనవరం సర్పంచ్ పలగాని దుర్గారావు, గౌడసం ఘం నాయకులు పానుగళ్ళ కోటేశ్వరరావు, పరసారమేష్, మో దుగుమూడి మాధవరావు తదితరులు కేక్‌కట్‌చేసి పంపిణీ చేశారు.

మొక్కల పంపిణీ

విస్సన్నపేట: వెలుగుశాఖ ఆధ్వర్యంలో విస్సన్నపేట మండలంలో పండ్లమొక్కలు, నీడనిచ్చేమొక్కలను పంపిణీ చేశారు. వెలుగుశాఖ ఏరియాకోఆర్డినేటర్ త్రిపురసుందర్‌రావు, ఏపీఎం ఎం.రాజారావు ఆధ్వర్యంలోమొక్కలు పంపిణీ చేశారు.



ప్రాంతీయరవాణాశాఖ కార్యాలయం వద్ద పడిగాపులు

సర్వర్లు పనిచేయక వాహనదారుల అవస్థలు

నూజివీడు టౌన్: నూజివీడుప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో సర్వర్లు పనిచేయకపోవడంతో డ్రైవింగ్‌లైసెన్స్, వాహనదారులు ఫ్యాన్సీనంబర్ల కోసం ఆన్‌లైన్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈనెల 16,17,18,19 తేదీల్లో ఫ్యాన్సీనంబర్లను వేలంవేస్తున్నట్లు ప్రాంతీయరవాణాశాఖ అధికారులు ప్రకటించటంతో ఫ్యాన్సీనంబర్లు తీసుకునేందుకు వాహనదారులు కార్యాలయానికి తరలివచ్చారు. మరోవైపు వాహనచోదక లైసెన్సులు పొందేందుకు సైతం డ్రైవర్లు నాలుగురోజుల సెలవులనంతరం ప్రాంతీయరవాణాశాఖ కార్యాలయానికి పెద్దసంఖ్యలో హాజరు అయ్యారు. అయితే నెట్‌సమస్యతో ప్రధానసర్వర్లు చాలా నిదానంగా పనిచేయడంతో వాహనచోదకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.



గంగానమ్మకు జలాభిషేకం చేస్తున్న భక్తులు

వైభవంగా గంగానమ్మ ప్రతిష్ఠ

ఆగిరిపల్లి: నరసింగపాలెం గ్రామంలో బుధవారం గంగానమ్మ తల్లి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి సమీపంలోని పొలాల్లో గంగానమ్మఅమ్మవారు, పోతురాజుల ప్రతిష్ఠ, బొడ్డురాయిప్రతిష్ఠ కార్యక్రమాలను సందడిగా నిర్వహించారు. ఉదయం రామాలయం నుంచి ఊరేగింపుగా గంగానమ్మతల్లిని ప్రతిష్ఠఆలయానికి తరలించారు. వందలాది మంది మహిళలు జలబిందెలతో గ్రామోత్సవం వెంట తరలివెళ్ళి అమ్మవారి ప్రతిష్ఠ అనంతరం జలాభిషేకాలు నిర్వహించి, పాలపొంగళ్ళు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రతిష్ఠాకార్యక్రమాలను వేదపండితులురత్నాకరం రామకృష్ణదీక్షితులు నిర్వహించగా, మాజీ సర్పంచ్ పొన్నం వెంకటరామచంద్రరావు, గ్రామప్రముఖులు పొన్నంఅబిలాష్, పొన్నం అప్పారావు, లావు కోదండరామయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



రమణక్కపేటలో చెక్‌డ్యామ్ పనులను పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ సత్యనారాయణ తదితరులు

చెక్‌డ్యామ్ పనులు నాణ్యతాప్రమాణాలతో పూర్తి చేయాలి

ముసునూరు: భూగర్భజలాల పెరుగుదలకు ప్రభుత్వంచేపట్టిన చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలను నాణ్యతాప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని మండలప్రత్యేక అధికారి వి.ఎస్ సత్యనారాయణ అన్నారు. రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం, సూరేపల్లి తదితర గ్రామాల్లో పలుప్రదేశాల్లో నిర్మాణాల్లోవున్న చెక్‌డ్యామ్‌లను ఎంపీడీవో కె.పార్థసారథి, ఏపీవో కె.సురేష్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 16గ్రామాల్లో 41 చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలకు ఒక్కొక్క చెక్‌డ్యామ్‌కు రూ.3లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. వీటినిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నాణ్యతాప్రమాణాలతో జరిగేలా చూడాలన్నారు.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు


సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణ - లై
వెంకట్రామా - జయ జానకి నాయక

ప్రమాదం అంచులో వంతెన



బయటపడ్డ బ్రిడ్జి, ఐరన్ చువ్వలు

- చీమలపాడు గ్రామ శివారు పెద్దతండా వద్ద భయం గుప్పెట్లో ప్రయాణం
- వంతెన శిథిలావస్థకు చేరి బయటపడిన చువ్వలు
- స్పందించని అధికారులు

(ఎ.కొండూరు)

సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ప్రమాదభరితంగా మారింది. ఐరన్ చువ్వలు కూడా బయటపడటంతో వాహనచోదకులు భయం గుప్పెట్లో ప్రయాణిస్తున్నారు.మండలంలోని చీమలపాడు గ్రామశివారు పెద్దతండా సమీపంలో సుమారు 30 సంవత్సరాల క్రితం నాగార్జున సాగర్ మైలవరంబ్రాంచి కెనాల్ ఆగ్రామంనుంచి వెళ్ళగా అక్కడ వంతెన నిర్మించారు. ఈవంతెనపై నుంచే నూజివీడు, గంపలగూడెం ప్రధాన రహదారి కూడా ఉంది. ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడు ప్రమాదం అంచున ఉంది. బ్రిడ్జి చివరి భాగాన పెద్దగుంటగా ఏర్పడి నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ఐరన్‌చువ్వలు బయటపడి ప్రమాదభరితంగా తయారైంది. నిత్యం ఈరోడ్డుపై అనేక ద్విచక్ర వాహనదారులు, కార్లుతోపాటు భారీ వాహనాలు కూడా వెళుతున్నాయి. వినగడప సమీపంలోని క్వారీ నుంచి 60 టన్నుల సామర్థ్యం గల లారీలుఈ రోడ్డుమీదుగా వెళుతున్నాయి. ఈబ్రిడ్జి ఎప్పుడు కూలుతుందో అర్థంకాక వాహనచోదకులు భయం గుప్పెట్లో ప్రయాణిస్తున్నారు. గంపలగూడెం నుంచి చీమలపాడు వైపు వచ్చే వాహనదారులు గుంటల్లో పడి దెబ్బలు తింటున్నారు. ఇంత ప్రమాద భరితంగా ఉన్న గుంటను ఎవరూ పట్టించుకోకపోవడంతో వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రుల సమయంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఈగుంటల్లో పడి ఐరన్‌సువ్వల ద్వారా పంచర్లకు గురవుతున్నారు. ఈ బ్రిడ్జికి తక్షణం మరమ్మతులు చేపట్టాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

ఆట వస్తువులు పంపిణీ

ఎ.కొండూరు: మండలంలోని 54 ప్రభుత్వ పాఠశాలలకు ఎ.కొండూరు మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ వాసం మునియ్యా ఆటవస్తువు లను పంపిణీ చేశారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా రూ.2.25 లక్షలు విలువ గల 10 రకాల ఆటవస్తువులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఎంఈఓ రాజశేఖర్, తదిత రులు పాల్గొన్నారు.

ముగిసిన వేణుగోపాలస్వామి పవిత్రోత్సవాలు

గంపలగూడెం: నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేణుగోపాలస్వామి పవిత్రోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈసందర్భంగా ఆలయ పూజారి తిరునగరి గోపాలచార్యులు ఆధ్వర్యంలో పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వడ్లమూడి రాజశేఖర్, ఆలయ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. కాగా వేణుగోపాలస్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 17 ఉదయం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ యుద్దనపూడి శివరామయ్య బుధవారం తెలిపారు.



కోకిలంపాడు గ్రామంలో పర్యటిస్తున్న సీపీఎం నాయకుడు నాగేశ్వరరెడ్డి

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

తిరువూరు: మండలంలోని కోకిలంపాడు గ్రామంలో పారిశుధ్యం కార్యక్రమాలు కొనసాగిస్తు న్నారు. బుధవారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి గ్రామంలోని పలు కాలనీలు పర్యటించారు. కాలనీ వాసులకు సరైన వైద్య సహాయం అందక పోవడంపట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామానికి సుమారు 13 మంది డెంగ్యూ జ్వరంతో చిన్నఅవుటుపల్లిలో చికిత్స పొందుతున్నారని, కోకిలంపాడు శివారు సంజీవపురంలో ప్రతి ఇంటిలో ఒకరు జ్వరంతో బాధపడుతున్నారని అన్నారు. అధికారులు వైద్యసదుపాయం కల్పించక పోవడం వల్ల వ్యవసా యకార్మిక కుటుంబాలకు చెందిన వారు ప్రాణాపాయ స్దితిలో కొట్టుమిట్టాడుతున్నారని, అయినా అధికారుల్లో చలనం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కాలనీలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చెయ్యాలని, బాధిత కుటుంబాలకు నెలరోజులు భృతి కల్పించేలా ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఆయన వెంట రైతుసంఘం నాయకులు సాంబారు వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ సభల్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరువూరు: రైతులు తమ సాగుభూములకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించుకునేందుకు మీఇంటికి మీభూమి గ్రామ సభలు ఒక వేదిక వంటివని, ఈ సభల్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గానుగపాడులో మీఇంటికి మీభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి సమస్యల పరిష్కరం కోరుతూ 30 దరఖాస్తులు అందాయి.

మేడూరు గ్రామంలో

గంపలగూడెం: మేడూరు గ్రామంలో బుధవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభను నిర్వహించారు. ఈసంద ర్భంగా 27 అర్జీలను రైతులు అందజేశారు. ఈకార్యక్రమం లో తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మి, సర్పంచ్ ఏసోబు, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ పాల్గొన్నారు.

హక్కు పత్రాలు ఉంటే వెంటనే పాస్‌పుస్తకం

ఎ.కొండూరు: రైతులు సరైన హక్కుపత్రాలు కలిగి ఉంటే అడంగల్‌లో చేర్పులు, మార్పులు, పట్టాదార్ పాస్‌పుస్తకాలను అందజేస్తామని ఎ.కొండూరు తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. చీమలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మీ ఇంటికి మీ భూమి కార్యక్ర మం నిర్వహిం చారు. ఈసందర్భంగా 76 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మునియ్య, గడ్డి కృష్ణారె డ్డి, రవికుమార్, తిరుపతిరావు పాల్గొన్నారు.

గౌతులచ్చన్నకు ఘన నివాళి

తిరువూరు: బడుగు బలహీన వర్గల సంక్షేమం కోసం పోరాటం సాగించడంతో పాటు గీత సహకార సంఘాల ఏర్పాటుకు గౌతులచ్చన్న సాగించిన కృషి ఎనలేనిదని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కందిమళ్ళ శేషగి రిరావు అన్నారు. బుధవారం స్థానిక శ్రీవేంకటాచలస్వామి ఆలయం ఆవరణలో గౌతులచ్చన్న జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరీదు కృష్ణ,ఆంజనేయులు, ఏడుకొండలు పాల్గొన్నారు.

అపరిశుభ్ర వాతావరణం కల్పిస్తే చర్యలు

తిరువూరు: పట్టణ పరిధిలో రోడ్లమీద వ్యాపారం చేసు కునే చిరువ్యాపారులు తమ వ్యాపారానికి సంబంధించిన వ్యర్థాలను డంపింగ్‌యార్డుకు తరలించాలని పరిసరాలు అపరిశుభ్రంచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ జి.రఘుకుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చిరువ్యాపారులతో సమావేశం నిర్వహించి వారికి పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తపాలా ఉద్యోగుల ఆందోళన

తిరువూరు: తమ డిమాండ్లసాధనకు తపాలాశాఖ తిరువూరు సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామీణ ప్రాంత తపాల ఉద్యోగులు నిరవ ధిక ఆందోళనను బుధవారం నుంచి చేపట్టారు. ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తిరువూరు పోస్టాఫీసు వద్ద ఉద్యోగులు నిరసన చేపట్టారు. గ్రామీణ తపా లా ఉద్యోగుల 7వ వేతన కమిటీ అమలు చెయ్యాలని, కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టు అమలు చెయ్యాలని తదితర డిమాండ్లు సాధించే వరకు ఆందోళన విరమించమని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకులు బి.లక్ష్మణరావు, రహీమ్, కుమారి, కరీముల్లాఖాన్, సకూర్, వాసు తిరువూరు తాలుక పోస్టాఫీసు పరి ధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో: గంపలగూడెం పోస్టల్ కార్యాలయం ఎదురుగా గ్రామీణ తపాలా ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఐజీడీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ. పెంటారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి వ్యాఖ్యలపై దళిత సంఘాల నిరసన

తిరువూరు: దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని కించపరుస్తు మాట్లాడిన మార్కెటింగ్ శాఖామంత్రి ఆదినారాయణరె డ్డిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చెయ్యాలని, ఆయన దళిత జాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్ర హం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీఎస్టీలు శుభ్రత పాటించరని, చదువుకోరని బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యానించడం ఆయా వర్గాల మనోభావా లను దెబ్బతియ్యటమే అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి తన పదవికి రాజీనామచేసి క్షమాపణలు చెప్పాలని వారు డిమాం డ్‌చేశారు. ఈ ఆందోళనలో మున్సిపల్ కౌన్సిలర్ చిట్టిపోతుల లక్ష్మీనా రాయణ, దైదా మల్లేష్, బాలమర్తి సుధాకరరావు, మంచాల మల్లేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

తిరువూరు: అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర వ్యాపిత చైతన్య యాత్ర ఈనెల 27న తిరువూరు చేరుతుందని, బోసుబొమ్మ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో బాధితులు, ఏజెంట్లు పాల్గొనాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. బుధ వారం స్థానిక సీపీఐ కార్యాలయంలో చైతన్యయాత్రకు సంబంధిం చిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ అగ్రిగోల్డ్ సంస్థలో నగదు దాచుకున్న ఖాతాదారులు, ఏజెంట్ల సమస్య తీవ్రతను ప్రభుత్వానికి, ధర్మాసనానికి తెలియజేసేందుకే ఈ చైతన్యయాత్ర చేపట్టినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు, గంధ్ర వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.